గుహాని చేవసిష్ఠుతో సమానుఁడే కాని చైతన్యమాత్రంబుచే నతనికంటె న్యూనుఁడు. వసిష్ఠు నేవాముఁ గలవాఁడు. అతనికి ఇంద్రునితో సమానమైన సౌందర్యము గల్గినట్టియు నరుంధతియనే పేరుగల్గినట్టియు, విద్యావేషవయోరూపాదులచే నరుంధతితో సమానమైనట్టియు, చైతన్యముచే న్యూనయైనదియు కాంతారత్న మాబ్రాహ్మణునకు భార్యయైయుండెను. అరుంధతీవసిష్ఠుల వెడియా దంపతులు సకలధర్మంబులచేతను నరుంధతీవసిష్ఠులతో సమానులే కాని వారికంటె వేరైనవారు. ఆబ్రాహ్మణుండొకనాఁడా పర్వతశిఖరమందు సరళవృక్షంబు క్రిందఁ గూర్చుండియుండఁగా దగ్గఱసమీపమందున్న వనంబునకుఁ జతురంగబలంబుతో నొకరాజు వేఁటకుఁ రాఁగా నాబ్రాహ్మణుఁడు చూచి విస్మితమనస్కుఁడై సకలసంపదలచేతను బ్రకాశించుచున్న యీమహారాజు వైభవము మిక్కిలి రమ్యముగాను ఆశ్చర్యంబుగాను యున్నది. ఇట్లుగజాశ్వరథబలంబులతోటియు, ఛత్రచామరాదిచిహ్నలతోటియు సకలభూమండలమునకు నేనెప్పుడు రాజునగుదును. కుందమరందబిందుసందోహములతోఁ గూడిన మందవాయువులు వీచుచుండఁగా నవరత్నఖచితనిర్మితమందిరంబున సుందరులగు మందయానలఁతో గూడ నమందగతి నెప్పుడు సమ్మదంబు నొందుచుండును. మద్యపానాదులచే నెన్నఁడుఁ దృప్తి నొందుదునని యిట్లు తలంచుచు స్వధర్మమందు సంచరించుచుండఁగా మంచు పద్మంబును శిథిలంబుగాఁ జేసినట్లు లమ్మునిమియా దంపతులను శిథిలగాత్రులం జేయఁగా నతని భార్య తన పెనిమిటిని నాసన్నకాలునిగా దలిసికొని మిగుల దుఃఖాక్రాంతయగుచు నీలాగునే నన్నుతిభక్తిసారాధించి పెద్దలవలన నమరత్వము దుర్లభంబని విని దానియందాశమాని యిట్లుకవరమును గోరెను. ఎట్లనిన తన భర్త తనకన్న ముందుగా మృతినొందెనేని యతనిజీవమీ యంతఃపురమంటపమున నే నివసింపఁ జేయుమని వేఁడఁగా నట్లువర మొసంగితి.

వసిష్ఠుఁడబ్రాహ్మణుండు పద్మభూపాలుఁడైపుట్టుట.

అంతట నాబ్రాహ్మణుండు కాలవశంబునొందియా గృహాకాశమందే జీవరూపమైన చిదాకాశస్వరూపుఁడైయుండి పూర్వజన్మమందైన దృఢసంకల్పవశంబున నఖిలశక్తియుక్తుఁడై సకలజనులును తనను పొగడునట్టి రవిస్ఫారుఁడైన మహారాజై జన్మించెను. అంత నావిప్రుఁడు మృతిఁబొందఁగా నతనిభార్యయైన యాబ్రాహ్మణస్త్రీ యతిదుఃఖవశంబున మృతినొంది యాదేహమును విడిచి యాతివాహికాదేహముచేఁ దనభర్తయగు బ్రాహ్మణుండు మహారాజై యున్న స్థానంబునొంది తపబలంగాంచి యతిప్రీతిచే నతనిఁబొందియుండెను. ఓ సతీమణీ! మనస్సును, బుద్ధియు నహంకారంబును, ప్రాణాదిపంచవాయువులును దత్త్వవేత్తయాకుండమందునంతవఱకు నాజీవునితోఁ గూడియుండును. తత్త్వజ్ఞుఁడైన బ్రాహ్మణునకు నేసంకల్పమునుండనందున నతఁడు తిరుగ నేదేహంబు నొందక యేలోకంబునకు నేగక యచ్చట దేహమును విడుచుచున్నాఁడో యచ్చటనే పరమాత్మయందైక్యంబు నొందుచున్నాఁడు. వసిష్ఠ నేయాబ్రాహ్మణుండు తత్త్వజ్ఞుఁడైనప్పటికిని దానుమహారాజుగావలయునన్న సంకల్పము మిక్కిలి దృఢముగా నున్నందున నృపసంసారభ్రమాత్మకంబైన సర్గంబు నొందెను. మఱియు నాబ్రాహ్మణుని పుత్త్రులు, పౌత్రులు, భూమి, గృహంబులు, నాతనసర్వంబును, వదలక నేయున్నవి. అతఁడు మృతిఁబొంది యాదివమునకు నెనిమిది దినములైనవి ఆశ్రమమచ్చట నేయున్నది. ఓ సతీమణీ! యాబ్రాహ్మణుండే నీభర్తయైన పద్మభూపాలుఁడు అరుంధతియనే యాబ్రాహ్మణుని భార్యయే నీవైతివి. మీయుభయులు గలసిన యచక్రవాకంబులవలెను, సామిక్కివచ్చి భాసిల్లుచున్న పారస్వతీపరమేశ్వరులవలెను

దాంపత్యమునొంది సుఖభారమును వహించియుంటిరి. పూర్వపు బ్రాహ్మణజన్మంబునందట్టిరాజైనై యున్న (యుండుదన్న) నృపతిసంసారవిభ్రాంతిరూపమైన సంకల్పమే యిట్లుమిథ్యాకల్పితస్వరూపమై యీపద్మభూపాలసర్గముగాఁ బ్రకాశించుచున్నది. అనఁగా ప్రాప్తమైన నృపతిసంసారరూపమైన సంకల్పమే యీపద్మభూపాలసర్గమై ప్రకాశించుచున్నదని తాత్పర్యము. ఓలీలాదేవీ! యీజన్మవృత్తాంతంబంతయుఁ జెప్పఁబడినదని సరస్వతీదేవి పలుకఁగా నత్యాశ్చర్యంబునొంది యత్యంతభక్తివినయయుక్తచిత్తయై సాష్టాంగంబుగావించి లీలాదేవియిట్లనియె. ఓదేవీ! నీవాక్యంబులు సత్యమైనవైనప్పటికి నాపట్ల నసత్యముగాఁ దోఁచుచున్నవి. ఎందువల్లననిన నాబ్రాహ్మణుని జీవమాగృహమందె యున్నదంటివి. అట్టిస్వగృహమందున్న యాబ్రాహ్మణజీవమెక్కడ? ఇక్కడనున్న యీమేమెక్కడ? ఇదియునుంగాక యీనాలోకాంతరంబు నాభూమియు, నాపర్వతంబులు, నాదశదిశలు, నీ మేమున్న గృహములో నెట్లున్నవి? కావున నీవాక్యమెట్లున్నదనిన మదించినట్టి యైరావతమావగింజలో నిట్టట్టుతిరిగేటట్లుగాఁ గట్టబడినదన్నట్లును మిక్కిలిసూక్ష్మమైనయణువనే బీజంబునందు సింహసమూహంబులతోఁ దోమ యుద్ధమును జేయుచున్నదన్నట్లును పద్మబీజమునందుంచబడిన మేరుపర్వతమును దుమ్మెదపిల్ల మ్రింగివేసినదన్నట్లును మిక్కిలియసందర్భముగానున్నది. కావున నోతల్లీ! యుల్లమురంజిల్లునట్టు తేటతెల్లముగా నానతీయవలయునని లీలాదేవి వేఁడఁగా నప్పలుకులవెలఁది తిరుగఁ బల్కుచున్నది. ఓలీలాదేవీ! నేనసత్యమును బల్కలేదు. యథాస్థితిగాఁ జెప్పుచున్నాను వినుము: ఆమహాప్రవాహమునుగల పరమేశ్వరుని నియామకశక్తులయొక్క నిర్ణయమును మతియొకలాగు చేయుటకు నాకుశక్యముగాదు. ఆబ్రాహ్మణుని జీవాత్మయాకాశాత్మకంబై యతనిగృహమునందే యుండి యాకాశాత్మకంబైన యీమహారాష్ట్రమును ననుదినంబును జూచుచుండెను. ఓలీలాదేవీ! యాబ్రాహ్మణదంపతులే మేమైతే యాస్మృతి మాకెందువలన లేదంటివేని వినుము. ఓసుందరీ! మీపూర్వజన్మస్మృతి మరణసంబంధమైన దుఃఖమహాప్రవాహముచే లోపించి పూర్వజన్మముయొక్క సంస్కారవశంబున మతియొకరీతిగా నుత్పన్నమైనది. ఎట్లనిన జాగ్రదవస్థయందైన సంస్కారవశంబున గల్గినవిషయజ్ఞానమే స్వప్నము కావున నట్టిస్వప్నమందు జాగ్రదవస్థలోఁగలస్మృతి మతియొకవిధంబుగాఁ దోఁచినట్టు పూర్వజన్మపుస్మృతియు మతియొకవిధంబుగాఁ దోఁచుచున్నదని యెఱుంగుము. అనఁగాఁ బూర్వానుసంధానరహితమైన మతియొకదృశ్యస్మరణమే స్మృతియని తాత్పర్యము. అట్లయినచో నీవస్తువు మనంబునందెట్లు తోఁచుచున్నదనిన వినుము. ఓలలనామణీ! పరిదృశ్యమానమైన యీప్రపంచమంతయు నెట్లుసంకల్పములోనున్నదో, యద్దంబులో నెట్లు ప్రతిఫలించుచున్నదో యారీతిగానే సత్యసంకల్పముగల చిదాకాశముయొక్క యొకమూలనున్నది. ఎందువలననిన నిట్టియాత్మయందు జగంబులున్నవో అందువలన మనోరూపంబుగానైనను, కీటాద్యాకారంబుగానైనను, పరిణమించినట్టియు, అనఁగా సూక్ష్మమైనదనుట పరిచ్ఛిన్నమైనట్టియు, పరమాణుమాత్రపరిమాణముగల చిదాత్మయందు ప్రతిభాసమాత్రస్వరూపముగల విస్తారమైనజగత్సమూహంబులున్నవి. అని సరస్వతీదేవి పలుకఁగా లీలాదేవియిట్లనియె. ఓపరమేశ్వరీ! యాబ్రాహ్మణుండిపుడెనిమిది దినములక్రిందట మృతినొందినట్లు పల్కితివి. ఆదంపతులే మేమైనచో మాకిన్ని సంవత్సరములెట్లయినవో యానతీయవలయునని వేఁడఁగా సరస్వతీదేవియిట్లనియె. ఓవత్సా! చిద్వివర్తమనఁగాఁ జిదాకాశమే యీప్రపంచస్వరూపమైనదనుట. అట్టిచిదాకాశమాత్రస్వరూపమైన, దృశ్యమంతయు భ్రాంతిమాత్రమైనందున నిట్టి

ప్రతిభామాత్రముకన్న నన్యమైనదేశదైర్ఘ్యమనఁగా దేశవిస్తారమెట్టుగాలేదో అట్టుగానే కాలవిస్తారముకల్పింపఁబడినదియే కాని వాస్తవముకాదు. అనఁగా చిదాకాశమందే సర్వప్రపంచము నంతర్భూతమైనందున గృహాంగణమాత్రమందే విస్తారమైనమహారాజ్యప్రతీతికలుగుటవలన దేశదైర్ఘ్యమెట్టుగాలేదో అట్టుగానే కాలదైర్ఘ్యముకూడ కల్పితమైనందున వాస్తవముగాదు. కావున నేనిమిద దినములలోనే యనేకసంవత్సరములైనట్టు ప్రతీతికలిగినదని తాత్పర్యము. ఓవత్సా! యీప్రతిభాసముయొక్క క్రమమును యథాస్థితిగాఁజెప్పెద నాకర్ణింపుము. జీవుఁడు క్షణమాత్రము మిథ్యాభూతమైనట్టియు, మరణకాలమందైనమూర్ఛను క్షణమాత్రమనుభవించి పూర్వఁపుస్థితినిమఱచి మఱియొకభావమునుదలంచుచున్నాఁడు. ఎట్లనిన నోసుందరీ! యాధారమైన గర్భాదులయందాధేయుఁడనైన నేనుగర్భస్థశిశువు మొదలైనరూపమున నున్నాననియు సాధారణమైన శయ్యాదులయందాధేయుఁడనైన నేను బాలాదిరూపముననున్నాననియు నిట్లవభాసాంతరంబులఁ బొందుచున్నాఁడు. మఱియు నిట్లనేకప్రకారంబుగాఁ గరచరణాదులుగల యీదేహము నాదియనియు, నితఁడే నాతండ్రియనియు, నేనితనిపుత్రుండనియు, నాకిన్ని సంవత్సరంబులున్నవనియు, వీరు నాబంధువులనియు, వీరు నాపుత్రులనియు, మనోహరమైనయిది నాగృహంబనియు, మరణమూర్ఛయనంతరంబున జగంబునందట్లు చూచుచున్నాఁడనియీపలుకులవెలఁదిపలుకఁగా లీలాదేవియాలించి యోజగజ్జననీ! యీపరమదృష్టి నీవలనకరుణచేనుపదేశింపఁబడినది. దీనియభ్యాసములేనందున నెంతపర్యంతము నేనీదృష్టియందు సంచారమునుబొందకుండనున్నానో అంతలోపలనెఁగా నాకీపరమదృష్టియందు దృఢాభ్యాసముగలిగెలోగానని తాత్పర్యము. ఇంతలో నాబ్రాహ్మణదంపతులసర్గమునకు నన్నుఁ జేసికొనివెళ్లి యీకౌతుకమునివారించుమని లీలాదేవి వేఁడఁగా సరస్వతీదేవియిట్లనియె. ఓసుందరి! దృశ్యసంబంధరహితమైన యేచిద్రూపముగలదో యట్టిచిన్మయంబైనట్టియు, పవిత్రమైనట్టియు, నుత్కృష్టమైనయీదృష్టినవలంబించి భూతమయంబైన యీదేహంబును విడిచి నిర్మలమైనదానవై యుంటివట్లాయెనా యాబ్రాహ్మణదంపతులసర్గమున వగ్గశముగాఁ జూడవచ్చునుకాని యీశరీరముతోఁ జూడశక్యముగాదు. అనఁగా నీస్థూలదేహమాసర్గమును జూచుట కర్కశముగావున దీనినవశ్యము విడువవలయునని తాత్పర్యము. అట్లయితే నీవీశరీరముతో నీవెట్లు చూచెదవంటేవినుము. మనకు స్వజ్ఞానతారతమ్యము చేనిట్టిభేదముగల్గినది. ఎట్లనిననీభువనంబులు చిదాకాశస్వరూపంబులగుటచే నమూర్తంబులనఁగా నాకారశూన్యంబులుకాని మూర్తిమంతంబులుగావు. అట్లయినప్పటికిని వీనిచే సువర్ణము కటకకుండలోర్మికాదులన్నబుద్ధిచే గ్రహింపఁబడినట్టుగా నీభువనంబులు మూర్తిమంతంబులనఁగా నాకారవంతంబులైనట్టుగా భ్రాంతివలన దురాగ్రహంబుచేఁ గ్రహింపఁబడుచున్నవి. మఱియు నిరంతరాభ్యాసములేనందున నీజగత్స్వరూపము బ్రహ్మాకారమైనదిగా నీచేఁ దెలియఁబడక కల్పింపఁబడినయాకాశాదిభూతవికారమైన స్వరూపముకలదిగాఁ దెలియఁబడుచున్నందున నీకాబ్రహ్మస్వరూపంబు నెఱుంగవు. మేమీప్రపంచంబంతయు నాబ్రహ్మంబేగాని యన్యంబుగాదన్న జ్ఞానము నెల్లప్పుడునభ్యసింపుటవలన నాబ్రహ్మాభ్యాసంబునందు రూఢిగలవారము. కావున నాయాబ్రహ్మపదంబు నెల్లప్పుడును జూచుచున్నాము.

ఆతివాహిక దేహస్వరూపము.

ఓయబలా! యేచిత్తమను దేహము స్వేచ్ఛగా లోకాంతరగమమునకు యోగ్యమైన నాతివా

హికదేహమగుచున్నదో అట్టిచిత్తమయదేహమే మావంటివారలచేఁజిరకాలము భావించుటవలన నాధిభౌతికమన్న బుద్ధిచే గ్రహింపబడుచున్నది. అట్లయితే ఆయాతివాహికదేహసిద్ధికుపాయ మేదనిన వినుము. సంతతంబును వాసనలయొక్క తనుత్వమనఁగా సూక్ష్మత్వమెప్పుడు నీకు నిశ్చయంబుగా స్థితినిబొందుచున్నదో అప్పుడాచిత్తదేహమే ఆతివాహికభావంబునొందుచున్నది. శుద్ధమైనసత్త్వమనఁగా నేజ్ఞానముగలదో దానిననుసరించినట్టియు, మిక్కిలిసూక్ష్మమైనవాసనలుగలమనస్సు మంచుకరఁడుఎండవలనఁగరిగినీరైనట్లుగా నాతివాహికదేహమగుచున్నది. కావున నోసుందరీ ! వాసనలు క్షీణించుటవిషయమై ప్రయత్నమును జేయుము. ఈవాసనాక్షయము రూఢిని బొందినట్టయెనా జీవన్ముక్తురాలవుఁ గాఁగలవు. ఎంతవరకును శీతలమైననీబోధయనే చంద్రుఁడు పూర్ణుఁడుగాకుండనున్నాఁడో అంతవరకు నీస్థూలదేహంబునొకచో నునిచివేసి స్వర్గాంతరమపేక్షింప దగినది. అనియిట్లుసరస్వతీదేవిపలుకఁగా లీలాదేవియిట్లనియె. ఓ దేవి ! యిట్టిపూర్ణబోధను బొందుటకట్టియభ్యాసముపచరించుచున్నదో ఆయభ్యాసమెట్లువృద్ధిబొందుచున్నదో వృద్ధిఁబొందినపిమ్మట నేమగుచున్నదో యానతీయుమోతల్లీయని యాపల్లవాధర వేఁడఁగా నాసరస్వతీదేవియిట్లనియె.

సరస్వతీదేవి తత్త్వముపదేశించుట.

ఓ లీలాదేవి ! ఆయాత్మవస్తువు నెల్లప్పుడునుస్మరించుచుండుటయును, దత్స్వరూపంబితరులకు తెలియఁజేయుచుండుటయు, నొకరికొకరుబోధించుకొనుటయు, నాత్మయందెల్లప్పుడునాసక్తిగల్గి యుండుటయు, నభ్యాసంబని పెద్దలందురు. మఱియు నెవనిమనంబుత్కృష్టమైనమహత్వంబును, సౌమ్యతయు, నుపశమంబును, గర్భమందుగలదై యెల్లప్పుడు నానందమును స్రవింపఁజేయుచున్నదో వారలే బ్రహ్మాభ్యాసపరులు. మఱియు జ్ఞేయవస్తువనఁగాఁ జక్షురాదీంద్రియములచేఁ దెలుసుకొనదగిన యీదృశ్యమంతయు నెంతమాత్రమును లేదన్న భావంబును దెలిసికొనుటకై తగినయుక్తులచేతను, శాస్త్రములచేతను, వలసటలేకుండ యత్నించువారలే, బ్రహ్మాభ్యాసపరులు. మఱియు నీజగంబును సేన నెడియీదృశ్యమంతయు నాత్మకన్ననితరమైనవస్తువులేనందున సర్గాదియందాత్మకన్న నన్యముగాకుండ నాత్మయందేయున్నది. కానియాత్మకంటె వేరుగానుదయించనేలేదనియు, నాత్మయు నేవికారములేనిదగుటచే దేనికేనికారణముగానందునఁ గారణమువినాగా కార్యముండదుగావున నీజగంబెల్లకల్లయనియు, నిట్టినిశ్చయమే యభ్యాసమనఁబడును. మఱియు దృశ్యముసంభవించనేలేదన్న నిశ్చయముగల్గుటచే దృశ్యసంబంధరహితమైన కేవలబోధయొక్క సాక్షాత్కారంబుచేఁ రాగద్వేషాదులు క్షీణించగా పౌరుషయత్నబలంబుచే నుద్భవించిన యేరసాతిశయంబుకలదో అది యే బ్రహ్మాభ్యాసమనఁబడును. మఱియు బొత్తిగా దృశ్యస్ఫురణలేకుండ బ్రకాశించుచున్న కేవలబోధయే జ్ఞానమనియు, జ్ఞేయమనియుఁ జెప్పబడుచున్నందున నట్టియభ్యాసంబుచేత నేమోక్షముసిద్ధించుచున్నది. కావున నట్టిదృశ్యాసంభవబోధయొక్క నిరంతరాభ్యాసమే మోక్షహేతువైన మహోదయమని సరస్వతీదేవి యానతిచ్చెనని వసిష్ఠమహాముని శ్రీరామచంద్రునితోఁ బల్కి యిరుగనిట్లనియె. ఓ శ్రీరామచంద్రా ! యాలీలాసరస్వతులిట్లు సంభాషించి యారాత్రియచ్చట నుండి నిశ్చలసమాధికిఁ దగిన రహస్యస్థలంబును బ్రవేశించి యచ్చటనిశ్చలాంగులై సమాధియందుండి దృఢమైననిర్వికల్పసమాధివశంబునఁ బూర్వప్రవాసనలను క్షపియించఁగా వారిలో సరస్వతీదేవియుపదేశంబున జ్ఞా

నష్టమయశరీరమే కలదగుటచేఁ సూక్ష్మమైనయాజ్ఞానశరీరముచేతనే సంచరించుచుండెను. మానుషియగు నాలీలాదేవియు నతిసుందరమైన యామానుషశరీరంబును విడిచి జ్ఞానశరీరంబుచే నాసరస్వతీదేవితోఁ గూడ సంచరించుచుండఁగాఁ బిమ్మట వారలా సమాధిగృహంబున నే ప్రాదేశమాత్రపరిమాణముగల యాతివాహికదేహముగలవారై జ్ఞానమహిమచే నిర్మలమైనచిదాకాశస్వరూపము కలవారలగుటచే నాకాశమునందు సంచరించుచున్న యాకారములు గలవారలై క్రమంబుగా నీప్రకృతప్రపంచమునతిక్రమించి యాకాశమునందు బహుదూరంబుగా వెళ్లిరి. ఓశ్రీరామచంద్రా! యిట్లు దూరమునుండి బహుదూరము వెళ్లఁగా నచ్చట వింతగా నున్న యాకాశమును జూచిరి. ఎట్లున్నదనిన మీఁదుగా వ్యాపించియున్న యేకార్ణవంబువలెనున్నట్టియు, గంభీరమైనట్టియు, నిర్మలమైనట్టియు, గోమలమైన యాకారముగల్గినట్టియు, మృదువైనవాయుసంపర్కమువలనసుఖభోగసంపదనొసంగుచున్నట్టియు, మనోవేగముగల సిద్ధులచే జయింపఁబడిన వాయుసంచారవేగముగల్గినట్టియు, కూశ్మాండరక్షః పిశాచాదులగు క్రూరులైన దేవయోనిగణంబులచే వ్యాప్తమైనట్టియు, నృత్యము సేయుచున్న ఢాకినీసంఘంబులచేఁ దరంగంబులుగల్గినట్టియు, భాసిల్లుచున్నయొక ప్రదేశము గల్గినట్టియు, నిరర్థకంబుగా నూఱుయోజనంబులవరకును బోయివచ్చుచున్నట్టియు, శునకకాకఖరోష్ట్రాదుల ముఖములవంటిముఖంబులు గలయోగినీసంఘంబులచే దట్టంబుగా వ్యాప్తమైనయొక ప్రదేశముగల్గినట్టియు, వాయుమండలంబులచే లోపలను వెలుపలనుగట్టఁబడినవిద్యుద్గంగాప్రవాహముచే భాసురంబైన యొక ప్రదేశముగల్గినట్టియు, గోడలులేనిగృహంబులుగల్గినట్టియు, గానము సేయుచున్న తుంబురునారదులుగల్గినట్టియు, చిత్రమునందులిఖింపఁబడినట్టుగా నున్నట్టియు, నిశ్శబ్దంబులైన పుష్కలావర్తాదికల్పాంతమేఘంబులుగలయొకప్రదేశముగల్గినట్టియు, నిరంతరమునృత్యము సేయుచున్న మాతృమండలంబులచే పొందఁబడిన యొక ప్రదేశముగల్గినట్టియు, లక్షయోజనములపర్యంతము సకలభూతంబులకును బొందశక్యముగానందునఁ బ్రాణిశూన్యంబైన యొకప్రదేశముగల్గినట్టియు, సూర్యకిరణపరిసారణములేనందునఁ బాషాణరంధ్రంబువలె నతిసాంద్రంబైనట్టియు, వెన్నటికిని నశించని తమఃపుంజంబుచే దట్టమైనయొక ప్రదేశముగల్గినట్టియు, నిరంతరంబును దేజస్సుగల్గుటచే సూర్యచంద్రాగ్నులతో సమంబుగాఁ బ్రకాశించుచున్న యొకప్రదేశముగల్గినట్టియు, నుదుంబరఫలములయుదరంబున దిరుగుచున్న దోమలరీతిగాఁ దిరుగుచున్న జగత్త్రయాంతర్గతభూతబృందంబులు గలయామహాకాశంబును దాటి బ్రహ్మాండమండలమంతయుఁ జూచి మరలి మహీతలంబునకుదిగనుద్దేశించునపుడు మునుపటిబ్రాహ్మణదంపతులే బ్రహ్మాండంబున నుండిరో యాబ్రహ్మాండంబునకతిజవంబునఁ జనియదృశ్యులైచింతచే వివశులైయున్న దాసీదాసాదిజనంబులు గల్గినట్టియు, గన్నిటితోఁ గూడినముఖంబులుగల స్త్రీలుగల్గినట్టియు, పిడుగుచే దహింపఁబడిన వృక్షంబువలె పూర్వఁపు శోభతో శూన్యమైనట్టియు, నాబ్రాహ్మణునకు నివాసమైన యతనియంతఃపురమును బ్రవేశించిరి. పిమ్మట నాలీలాదేవి చిరకాలము నిర్మలమైనజ్ఞానస్వరూపమే తానన్న యభ్యాసంబువలన సరస్వతీదేవివలె సత్యసంకల్పము సత్యకామంబును గలదగుటదే నాసంబంధమైనయాజనులందఱు నీసరస్వతీదేవిని నన్నును సాధారణస్త్రీలనువలెఁ జూతురుగాక యని సంకల్పించఁగా నచ్చటి జనులందఱును లక్ష్మిగారులువలె దమకాంతులచే నాగృహమును బ్రకాశింపజేయుచున్న యాలీలాసరస్వతులం గాంచిరి. అంతట జ్యేష్ఠశర్మయనిపేరుగల యాబ్రాహ్మణకుమారుఁడు వారలఁగాంచి వనదేవతలగాఁ ద

లంచిబంధువులతోఁగూడ దోసిళ్లనిండఁబుష్పంబులందాల్చి యీవనదేవతలకు నమస్కారమనిపల్కి-యాపుష్పాంజలులసమర్పించి యోతల్లులారా ! యిచటతపశ్శీలిదంపతులగు బ్రాహ్మణ దంపతులుండిరి. వారలఖిలాతిథులం బూజించువారును, సకలజగత్స్థితికిని స్తంభము వంటివారును నగువారలిపుడుపశుపుత్త్రబంధుసహితమైన యీగృహంబును విడిచిస్వర్గస్థులైరి. కావున నాదుఃఖశోకంబున భువనత్రయంబును శూన్యంబుగాఁదోఁచుచున్నది. కాబట్టి మీకృపాదృష్టిచేనన్ను గాంచి దరిలేనిదుఃఖసాగరంబును దరింపంజేయవలయును. మహాత్ములదర్శనమెప్పుడును నిష్ఫలముగాదని పలుకఁగా నాలీలాదేవితనకుమారునిశిరంబున తనకరంబునుంచఁగానంతమాత్రంబున వర్షాకాలమేఘంబుచేఁ జల్లార్పఁబడినగ్రీష్మతాపముగలపర్వతమువలె నాజ్యేష్ఠశర్మయునట్టిపరితాపము వోయిసుఖంబుగా నుండెను. ఇతరులందఱు నాలీలాదేవి కృపాకటాక్షవీక్షణమువలన దుఃఖమునుబాసిరి. పిమ్మట సిద్ధులగు నాలీలాసరస్వతులిద్దఱు నాపర్వతప్రాంతమందున్న గ్రామమంటపంబున నంతర్ధానంబునొందిరి. అంతట నాసరస్వతీదేవి దయాసమేతయై యాలీలనుగనుంగొని యోసుధీమణీ ! తెలియవలసినదంతయుఁ దెలియఁబడినదిగదా దృష్టాంతంబులన్నియుఁజూడఁబడినవిగదా. ఈజగంబులస్థితియు నిట్టిదియేసుమా మఱియు నడుగఁదగినదియేమేనియుండినచో నడుగుమని మోహనివృత్తికై యిట్లుపలుకఁగా నాలీలాదేవి సరస్వతీదేవికి సాష్టాంగనమస్కారముఁగావించి యోతల్లీ ! మృతిఁబొందినట్టి భర్తయగుపద్మభూపాలుని జీవమెచ్చట రాజ్యము చేయుచున్నదో యచ్చటనున్నవారిచే నేనుచూడఁబడక యీకుమారుచే నెట్లుజూడఁబడితినని యడుగఁగా సరస్వతీదేవియిట్లనియె. ఓలలనామణీ! పూర్వముబహుభేదముతోఁగూడిన యీప్రపంచమంతయు నొక్క-పరమాత్మయేగాని యన్యముగాదన్న దృఢాభ్యాసములేనందున ద్వైతనిశ్చయంబును నేనీలీలాదేవినన్న యహంభావంబును నిశ్శేషంబుగా నశించనందున నీకుసత్యసంకల్పత్వము సిద్ధించనందుచే నీవుతలఁచినప్రకారము గాదాయెను ఇప్పుడునీవువాస్తవమైన పరమాత్మస్వరూపురాలనన్న దృఢాభ్యాసముకలిగినందున సత్యసంకల్పత్వముసిద్ధించినది. కావున నాసుతుడునన్ను జూఁచుఁగాక యనెడి సంకల్పముసఫలమైనది. ఓతరుణీమణీ ! నీవిప్పుడునీభర్త సన్నిధికేగితివేని నీవతనితోఁగూడపూర్వమువలె వ్యవహారము సేయఁదగదని సరస్వతీదేవి పలుకఁగా లీలయిట్లనియె.

లీలాదేవి గతజన్మములను స్మరించుట.

ఓజగదేకజననీ ! యిప్పుడునాకు జ్ఞాపకమువచ్చినది. ఇప్పటినాజన్మము రాజసమేగాని తామసము, సాత్త్వికంబును గాదు. మునుపటిబ్రాహ్మణీజన్మంబును బాసినదిమొదలుకొని యెనిమిదివందల జన్మంబులైనవి. నానాయోనులయందును గల్గినయాజన్మంబులన్నియు నిప్పుడునాచేత నెదుటచూడఁబడుచున్నట్లుగానున్నవి. లోకాంతరంబులనెడి పద్మములయందాడుచున్న తుమ్మెదవలె స్వేచ్ఛాసంచారముగలదాననై మొట్టమొదట విద్యాధరస్త్రీనైపుట్టియందున్న దుష్టవాసనావశంబున మానుషస్త్రీనైతిని. అంతట నన్యమైనసంసారమంటపమున నింద్రపత్నియగు నింద్రాణినైతిని. పిమ్మటజంబీరకరంజాదివృక్షమండితంబగు వనంబునపత్త్రంబులే వస్త్రంబులుగా ధరించెడిశబరాంగననైతిని. పిమ్మట స్త్రీపక్షినై పుట్టియరణ్యంబున వేఁటగాని వలలోఁదగులుకొని యిప్పుడువాసనలనన్నిటిని ఛేదించినట్లు బహుకష్టముచే నావలత్రాళ్లను ఛేదించితిని. అనంతరంబున నాఁడుతుమ్మెదనై పుట్టి తామరమొగ్గలయందు కింజల్కంబులాహారంబుగాఁగల్గి మొగతుమ్మెదతోఁగూడియాపుష్పము

లక్షణికలనెడి పాన్పులయందుశయనించితిని. అంతట స్త్రీజన్మవిమోచకంబులగు కర్మంబులపరిపాకవశంబున సౌరాష్ట్రదేశపురాజునై పుట్టి నూఱుసంవత్సరంబులు రాజ్యభారమువహించితిని. ఆటుపైని లేఁతతృణమను నుయ్యెలయందునూగుచున్న దోమయొక్క దారిద్ర్యంబునుజూచియావాసనచే నొకదినంబున దోమనైపుట్టి యాడదోమతోఁగూడియుంటిని. ఇట్లువాయువేగముగలలేడివాలుచు నూర్ధ్వాధోగతులనొందినట్టుగా నుత్తమాధమయోనులం జెందుచున్న నాచేబహుముఖశతంబులతోఁగూడినట్టియు, మిక్కిలిసమృద్ధంబుగల సంసారమనెడి దీర్ఘసరస్సుయొక్క బహుచంచలమైన ప్రవాహంబుచేఁజిరకాలమునభ్రమింపఁబడితినని లీలాదేవి సరస్వతీదేవితోఁ బల్కెనని శ్రీరామచంద్రునితో వసిష్ఠమహాముని పల్కి తిరుగనిట్లనియె. ఓశ్రీరామచంద్ర! ఈలీలగా నాలీలాసరస్వతులిద్దఱు నన్యోన్యమునుసంభాషించి యోగసిద్ధమగుగతివిశేషంబుచే నాసర్గమునువిడిచిమునుపటితమసర్గంబును బొందియంతఃపురమును బ్రవేశించి పుష్పంబులచేఁ గప్పబడియున్న పద్మనృపాలుని కళేబరంబును జూచిశీఘ్రముగా నాపట్టణంబునువదలి యోగమార్గంబవలంబించి సరస్వతీదేవితోఁ గూడనాలీలాదేవి తనభర్తయొక్క రెండవసంసారమంటపమును బ్రవేశింపఁగానంతలో నాప్రదేశమందుబహుబలుండగు నొక్కసామంతమహారాజు వచ్చితనపతియగు నృపతివసనదిక్కట్టియుండెగాఁ గాంచె. ఎట్లనిన రమ్యంబగునొక్క మహారణ్యంబున రెండవయాకాశంబువలె బహుభయంకరమైనట్టియు, యుద్ధారంభములేనందుచే నిశ్చలమైనందున నిస్తరంగసముద్రంబువలె నున్నట్టియు ఘోరమైనయుద్ధారంభముగల్గినట్టియును, బరస్పరజయమును గుఱించి చింతిలుచున్న యిద్దఱుమహారాజులతోఁగూడినట్టియు, యుద్ధసన్నద్ధములైనట్టియు, ముందుచున్నయగ్నులవలెనద్భుతంబుగాఁబ్రకాశించుచున్న యుభయసేనలను నిర్మలజ్ఞానయుతాత్మలగు నాలీలాసరస్వతులాకాశంబున నుండి చూచిరి. అనంతరంబునఁ బ్రళయకాలంబున ఘూర్ణిల్లుచున్నమహార్ణవంబులవలె నొప్పుచున్న యుభయసేనలును నలుదిక్కులయందును నిప్పులకుప్పలన్నట్టుగా వెదచల్లుచున్న శస్త్రసంపాతంబులు గల్గుటచే బెదరిబెదరిపరుగులిడుచున్న గిరినిభంబులగుమత్తకరినికరంబులయడుగులుతడబడి పుడమిపైఁబడినందునఁబుట్టినభూకంపంబుచే దిరుగఁబడుచున్న సకలజనసంఘంబులుగల్గినట్టియు, నాడిసలమొనలైన సాధనంబులచేఁ జిమ్మఁబడుచున్న పాషాణచక్రములవలన భయపడిదూరంబుగాఁబారిపోవుచున్న ఖేచరగణంబులుగల్గినట్టియు, బహువిధంబుగా నెగయుచున్న ఖడ్గఖండంబులచే నక్షత్రంబులు కల్గునట్టుగాఁ బ్రకాశించుచున్న యంతరిక్షముగల్గినట్టియు, వజ్రముష్టులనెడి గదలయొక్క సంఘట్టనంబులచేఁజూర్ణితంబులైన వీరభటులకవచంబులుగల్గినట్టియు, వీరులనెడిమేఘంబులచే వర్షింపబడినశరవర్షంబనెడి వారిపూరంబుచే మదించిసంభ్రమంబుచేనంబరంబునన్నృత్యముసేయుచున్న కబంధంబులనఁగా శిరోహీనకాయంబులనెడి మయూరంబులుగల్గినట్టియు, బహువేగంబుగాఁదిరుగుచున్నమదగజంబులనెడి పర్వతంబులుగల్గినట్టియును, గల్పాంతసమయంబుతో సమంబగునట్టిరణసంభ్రమంబు ప్రవర్తించుచుండఁగా దినాష్టమభాగంబవశిష్టంబైయుండినపుడు సుప్రతాపంబుచే మనోహరుండైనట్టియు, భటశస్త్రపాతంబుచే నిహతుండైనవీరుండువలె స్ఫురత్తేజోవంతుండైనభాస్వంతుండు మిగులతనుత్వంబునొందఁగా నుభయసేనానాయకులును దమతమమంత్రులతో నాలోచించి యుద్ధమునిలుపుటకై దూతలనంపఁగా దిక్కులయందు బ్రతిధ్వనులుసేయునట్లుగాఁ దుందుభులువాయించుచు నుభయసేనాబలంబులును మరలిసమయంబునరక్తసిక్తశరీరుండ

గు వీరుండువలె సంధ్యారాగభాస్వరుండగు భాస్కరుండస్తమించె. అంతటనత్యంతధ్వాంతఘనా
ధంబగు నిశీథంబునబహుగాంభీర్యవంతుండును, ధైర్యవంతుండునైన లీలాభర్తయగు నామహీభర్త
కించిత్ఖిన్నమానసుండై మంత్రులతోఁ గూడి సాయంకాలకృత్యంబంతయు నాలోచించి చంద్రికి
రణజాలనిర్మలంబగు విశాలచంద్రశాలయందు నిదురింపుచున్న సమయంబునమహామతులగు నాలీ
లాసరస్వతులు కుందమందారకుసుమపరిమళమిళిత మందమారుతసంచారమనోహరంబగు నారాజ
మందిరంబుఁబ్రవేశింపఁగాఁ జంద్రకాంతివలె బహుశీతలంబులగు నాలీలాసరస్వతులకాంతిపూరం
బులచే సంతుష్టమానసుండై యమృతవర్షంబుచేఁ దడుపఁబడినవాఁడువలె నంతలో మేల్కాంచి సింహా
సనంబులయందుఁ గూరుచున్నయాసుందరీమణులం గాంచి క్షణమాత్రమాశ్చర్యయుక్తమానసుండై
యాలోచించి యాలీలాపతి శేషశయ్యనుండి శ్రీమహాలక్ష్మీపతివలెఁ దనశయ్యనుండి లేచి పరిమళమి
ళితంబులగు వికసితకుసుమంబులంజలిపుటంబున గ్రహించితన సింహాసనంబున బద్ధపద్మాసనుండై గూ
రుచుండి జన్మంబనెడి దుస్థితిచేఁ గల్గినపరితాపంబునకుఁ జంద్రప్రభలారా, బాహ్యాభ్యంతరముల
యందు వ్యాపించియున్న తమఃపటలంబునకు సూర్యప్రభలారా, మీకువిజయంబగుగాక యనిప
ల్కి వారిపదవారిజంబులపై నాపుష్పాంజలిఁ జల్లఁగా నాభూకాంతునిజన్మాదివృత్తాంతంబంతయు
నాలీలాదేవికిఁ దెల్పుటకై పార్శ్వభాగంబుననిదురింపుచున్న మంత్రినానిసరస్వతీదేవితనసంకల్పం
బువలన మేల్కొల్పఁగా నతండు మెల్కాంచి యాయోగినులంజూచి వారిపాదంబులపైఁ బుష్పాంజ
లులు చల్లి సాష్టాంగనమస్కారంబులుగావించి వినమ్రుఁడై సుఖాసనంబున గూరుచుండఁగా నాసర
స్వతీదేవి యామంత్రినిబిలిచి నీరాజవర్యుఁ డెవ్వఁడెవనికి పుత్త్రుఁడో యెప్పుడిక్కడఁ బుట్టెనో యావృ
త్తాంతంబంతయుఁ దెల్పుమని జగన్మాతపల్కఁగా నామంత్రియిట్లనియె. ఓతల్లులారా ! మీయె
దుట నేనుపల్కుటకు శక్తుఁడనాటయేదిగలదో యటిమీప్రసాదమే కావున మాప్రభువృత్తాం
తంబు విన్నవించెదనాకర్ణింపవలయు. ఇక్ష్వాకువంశోత్పన్నుఁడును, నిజభుజచ్ఛాయాచ్ఛాదితస
కలభూమండలుండును, రాజీవపత్త్రనేత్రుండును, జగన్మిత్త్రుండును, నగుకులధరుండను మహారాజ
వరుండుగలఁడు. అతనికి, బూర్ణేందువదనుండగు భద్రరథుండను పుత్త్రుండుగలఁడు. అతనికి
విశ్వరథుండును, అతనికిబృహద్రథుండును, అతనికి సింహరథుండును, అతనికి శైలరథుండును, అత
నికి కామరథుండును, అతనికిమహారథుండును, అతనికి విష్ణురథుండును, అతనికి మనోరథుండును
బుట్టిరి. నిర్మలమైనపరిపూర్ణాకారముగల మాప్రభువైన యీవిదూరథమహారాజు ఆమనోరథ
మహారాజుయొక్క మహాపుణ్యపుంజంబులచే నతనిభార్యయైన సుమిత్రాదేవియందు పార్వతీదేవి
యందుఁగుమారస్వామివలెనుదయించె. ఈయనపదిసంవత్సరంబులవయస్సుగల్గియుండఁగా నామ
నోరథమహారాజీయనకు రాజ్యభారమొసంగి వనంబునకేగె. అదిమొదలీయనధర్మంబుగా నఖిల
భూమండలంబునుఁ బాలించుచుండెనని పల్కి మంత్రియూరకుండె. అంతనావిదూరథమహారాజు
దోసిలికేని నమ్రుఁడైయుండఁగా నాసరస్వతీదేవిచూచి యోరాజవర్యా ! జ్ఞానముచేనీపూర్వజన్మ
వృత్తాంతంబంతయు స్మరించుకొమ్మని పల్కియతనిశిరంబున తనకరంబుంచినంతమాత్రంబున నే మా
యాపద్మునియనఁగా విదూరథరూపమాయావంతుఁడైన పద్మభూపాలునియొక్క హృదయంబునను
న్న యజ్ఞానమంతయు క్షీణింపఁగా నాపద్మభూపాలజన్మంబునందే కచ్ఛత్రాధిపత్యలీలావిలాసంబు
లచే రమ్యంబైనతనపూర్వవృత్తాంతంబంతయు హృదయంబున స్థిరంబుగాస్ఫురించునట్లుజ్ఞాపకము

చేసికొని తనయాత్మయందువ్యాపించిన విస్తారమైన యీసంసారరూపమాయ యీదేవులపరిపాదంబువలననిప్పుడే తెలియఁబడినదని! తనలోఁదాను సంతోషించి యిట్లనియె. ఓ దేవులారా ! అచ్చట పద్మభూపాలజన్మమందు ప్రాణములుపాసియొకదినంబైనదిగదా. ఇచట నీవిదూరథజన్మంబునఁబదియాఱువత్సరంబులవయస్సెట్టుగానైనదో బంధుమిత్రాదిగృహంబులను ననేకకార్యంబులనునిచట స్మరించుచుంటినిది యెందువలననైనదో యీనతీయువలయునని విదూరథుండుపల్కఁగా వాణిలోసరస్వతీదేవియిట్లనియె.

—*సరస్వతీదేవి విదూరథునకుఁ బోధించుట*—

ఓరాజేంద్రా ! పూర్వజన్మంబునందు మరణసంబంధమైన మోహమూర్ఛ లయనంతరంబునవాపద్మభూపాలసర్గమతిక్రమింపఁగానాముహూర్తంబుననే యీవిదూరథసంబంధమగు భ్రమాత్మకంబైన సర్గంబుద్భవించెను. మునుపటిరాజ్యవాసనతోఁగూడిన ప్రతిభానమనఁగా స్ఫురణమేదిగలదో యదియాకాశంబువలె నిర్మలమైననీచిత్తబిలంబున నీవిదూరథవ్యవహారరూపభ్రమాత్మకంబై యిట్లుదయించెను. అనఁగాఁ బద్మభూపాలజన్మంబునువదలగానే యాజన్మమందున్న రాజ్యవాసన యీవిదూరథజన్మంబుతోఁ గలిసిపరివర్తించుచున్నదని తాత్పర్యము. మఱియు నొకదినంబులో నెచ్చటపదియాఱువత్సరంబులు గలవయస్సు నతిక్రమించినట్టుపరిభానమగుచున్నది. ఎట్లనిన స్వప్నమునందొకముహూర్తమాత్రములోనే నూఱుసంవత్సరంబులు రాజ్యభారసుఖాదులననుభవించినట్టు మాయావిలాసమువలననైన భ్రాంతియెట్లుకల్గినదో యట్లుగానే జాగ్రదవస్థయందును కాలాధిక్యభ్రమకల్గుచున్నది. సకలసంసారము మాయాకల్పితంబగుటచే నిట్లుజగద్భ్రమతోఁచుచున్నది కానివాస్తవంబుగానాత్మ నిర్వికారంబగుటచే నట్టినీవెప్పుడునుద్భవించనేలేదు. మరణంబునుబొందలేదు. నిర్మలమైనవిజ్ఞానస్వరూపుఁడవనఁగా నపరిత్యక్తంబుగా నేనుపరమాత్మస్వరూపుఁడనన్న యనుభవంబుగలవాఁడవు కావున శాంతుడవై నీయందేయున్నావు. మఱియు వ్యాపకుండవైన నీకుసర్వాత్మకత్వమే స్వరూపముకావున సకలస్వరూపుఁడవైన నీయందునీవే ప్రకాశించుచున్నావు. సర్వంబునునీయందే చూచుచున్నావు. నిజముగానాలోచింపఁగా నేమియునుజాడలేదు. ఎవ్వఁడు శుద్ధమనస్సుగలవాఁడుగాఁడో ఎవఁడుమూఢుఁడో యెవఁడువిస్తారమైన బ్రహ్మపదమందురూఢుఁడో వానికీజగంబు భ్రాంతిగాలేనిదైనప్పటికిని వజ్రమువలె దృఢసారంబుగలదియై ప్రకాశించుచున్నది. ఎట్లనిన భేతాళుఁడుభ్రాంతిగాలేనప్పటికి నిజముగానున్నట్టుగానే బాలురకుభయంబు నెట్లొసంగుచున్నాఁడో అట్టుగానే యీజగంబును భ్రాంతిగాలేకపోయినను మూఢునకు నిజముగానున్నట్టుగాఁ దోఁచుచున్నందున నఖిలదుఃఖంబులనొసంగుచున్నది. ఓజననాథా ! యెండమావులుమృగంబులకుజలమువలె భ్రాంతిచే నెట్లుతోఁచుచున్నవో యీజగంబునట్టుగానే లేనిదైనను మూఢునకునిజముగానున్నట్టుతోఁచుచున్నది. మఱియును గనకవికారమైనకంకణమందు కనకమన్నజ్ఞానముగలుఁగకుండఁ గంకణమన్న జ్ఞానమెట్లుకల్గుచున్నదో మఱియెదుటఁగనుపించుచున్న మోడుపురుషుండుగాను, త్రాడునాగేంద్రుంబుగా నెట్లుతోఁచుచున్నవో యట్టుగానే కారణంబైన పరమాత్మస్వరూపమెఱుంగనివారికి కార్యమైనజగంబును నిజంబుగాఁదోఁచుచున్నది. కానఁగానఁబడుచున్న యీదృశ్యమంతయుఁ గాంచెడిదృక్స్వరూపంబైనపరమాత్మస్వరూపమైయేయున్నది. కానియన్యముగాదన్న నిశ్చయమే పరమార్థదృష్టిగాని యింతకన్న వేఱేమియునులేదు. ఓజన

నాయక ! అహంకారాదులతోఁ గూడిన యీవిశ్వమంతయు దీర్ఘస్వప్నమని చెప్పంగుము. మ
ఱియు స్వప్నంబునందుస్వప్నకల్పితపురుషులుతనకంటె వేఱుగానున్నట్లుగా దోఁచుచున్నారో
అట్లుగానే యీజాగ్రదవస్థయందున్న పురుషులును తనకంటె వేఱుగానున్నట్లుతోఁచుచున్నారు.
వాస్తవంబుగా చేతనాచేతనస్వరూపమైన యీభేదమంతయు నసత్యమే కానినిజముగాదు. ఓరా
జేంద్ర ! సావధానంబుగా నాకర్ణింపుము. దృశ్యసంబంధరహితమై దృగ్రూపంబై చిదాకాశాత్మ
కంబై సర్వగతంబై శాంతంబై శుచియై నిరవకాశంబుగా ఘనీభూతంబై పరమార్థమొక్కటియే
యున్నది. కానఁబడుచున్నసకలబాహ్యవస్తుస్వరూపమయియున్న సర్వాంతర్యామిస్వరూపమ
యియుం విలసిల్లుచుట్టి యాపరమార్థవస్తువు సత్యసంకల్పము గలదగుటచే సహకారిలేనిదైయెప్పుడును
కార్యాపేక్షలేనిదై యెప్పుట నెచ్చట నేయేప్రకారంబుగా నుదయించుచున్నదో అచ్చటచ్చట నా
యాప్రకారముగానే వర్తించుచున్నది. ఓరాజవర్య ! ఇదియంతయు నీలీలాగని నీకో అనుప్ర
ర్తింపబడినది. సిద్ధాంతజ్ఞానంబు చూడఁబడినదిగదా. నీకుశుభంబగుగాక ఇంక మేమఱిగెదమని స
రస్వతీదేవిపలుకఁగా విదూరథుండిట్లనియె. ఓ దేవీ ! ఇమ్మహినున్న యాచకులకు నాదర్శనమే వ్య
ర్థంబుగాదుగదా, మహాఫలప్రదాయినివైన నీదర్శనంబెట్లు వ్యర్థంబగుచున్నది. కావున నోవర
దాయిని! నేనీదేహంబును విడిచియాపద్మభూపాల దేహంబు నెప్పుడు పొందెదనో ఆ సవంబుగా నా
నతిశీఘ్రమునివిదూరథుండు వేఁడఁగా వాగ్దేవియిట్లనియె. ఓరాజవర్య ! నీవియుద్ధంబునందీదేహంబును
విడిచియునుపద్మభూపాల దేహంబునొంది యీరాజ్యంబునిప్పుడే పాలింపఁగలవు. ఇదినీకుఁబ్ర
త్యక్షమేయగుచున్నదని సరస్వతీదేవిపల్కెనని వసిష్ఠమహామునిపల్కి మరలనిట్లనియె. ఓశ్రీరామ
చంద్ర ! ఇట్లన్యోన్యంబును మధురాలాపంబులు పల్కుచుండఁగానంతలో నొకనరుండుచ్చస్వరం
బుతో భయంకరంబుగాఁబల్కనారంభించె. ఓమహారాజ ! పట్టిసప్రాసగదాసిచక్రపరిఘాద్యా
యుధంబులను వర్షింపుచు నేకార్ణవంబువలె విస్తీర్ణమైనశత్రుసేనవచ్చి మహాపర్వతసమానమైనప
ట్టణంబుజొచ్చి విచ్చలవిడిగానచ్చటచ్చటి బలములనుదున్నుముచుఁజిచ్చువెట్టఁగా నాయగ్ని పట్టణమం
తటను దిక్తటంబులువ్యాపించి చటచ్చటాశబ్దంబులతో నుత్తమగృహంబులంగాల్చుచు బురంబుఁగా
ల్చుచుండె. మఱియు కల్పాంతమేఘపటలంబుచందంబున ధూమజాలంబెగసి కరడులవలెనంబరం
బునఁ బ్రాపట్టుచుండెనని బహుకతివంబుగాను, తొందరగాను, పల్కుచుండఁగా శరంబులనువర్షిం
చుచున్న ధనుస్సులయు, మదగజబృందంబులబృంహితంబులయు, పురముదహించుచున్న యగ్ని
జ్వాలలయు, దహింపఁబడుచున్న పురజనులయు, నతిభయంకరములైన కోలాహలధ్వనులంతటను
వ్యాపించియుండఁగా నర్ధరాత్రంబున లీలాసరస్వతులు నారాజమంత్రులును గవాక్షరంధ్రంబులలో
నుండిచూచుచుండఁగా పూర్ణయౌవనవంతురాలైన యావిదూరథుని పట్టంపురాణిభయముచే విన
తురాలై చెలికత్తెలతో నేతెంచి యావిదూరథుని గృహంబుఁబ్రవేశింపఁగా నంతటనొకచెలికత్తె
యారాజునుజూచి, ఓమహారాజ ! నీవైరులుపురముఁజొచ్చియంతఃపురపరిపాలకులఁద్రుంచిరాజ
భార్యలనపహరించుచుండఁగా నీపట్టణపురాణిభయపీడితురాలై యంతఃపురమువెడలివచ్చి యిచ్చ
టున్నదనిపలుకఁగా నాదీనవాక్కులనాలించిలీలాసరస్వతులనారాజుచూచి ఓమహాత్మలారా !
నేనిప్పుడు యుద్ధంబునకేగుచున్నాను. మహాత్ములను సేవించుచున్నపుడు వారినివిడచిపోఁగూడదు.
అయినను క్షమింపవలయు. ఈబాలిక మీపాదపద్మంబులనాశ్రయించి జీవించుగాక. అనిపలు

ర్పించిగజబృందంబులపైనున్న కోపంబుచే గుహాలోనున్న సింహమువలె విదూరథమహారాజు బయలుదేరవెళ్లఁగా పద్మభూపాలునిభార్యయగులీల దర్పణమందుప్రతిఫలించిన తనరూపముతో సమానముగానున్న యావిదూరథుని భార్యయగు లీలంజూచిసరస్వతీ దేవితోనిట్లనియె. ఓ దేవీ ! యీతరుణీమణి నాపూర్వపుస్థూలదేహంబువంటి సుందరాకారంబునుధరించి ఇచ్చటనుండుటకేమికారణంబనియడుగఁగా సరస్వతీదేవియిట్లనియె. ఓసుందరీ ! నీభర్తయగుపద్మభూపాలుఁడు తానులీలాభర్తనన్న యేభావంబుగలవాఁడైమృతిఁబొందెనో యాభావంబుచే నాయర్థమునఁగా నాలీలాభర్తృత్వంబునే పొందెను. వికల్పరహితంబునుసర్వార్థరూపంబునగు భావనారూపమైనయేజ్ఞానముగలదో యాజ్ఞానమే భావింపఁబడినవస్తురూపంబుగాఁ జిత్తంబునందుస్ఫురించుచున్నది. అట్లయిననిదిభ్రాంతిమాత్రమాయని యడిగెదవేనివినుము. ఇదిభ్రాంతిమాత్రముగాదు. సత్యము. ఎట్లంటే స్వప్నకాలంబునస్వప్నము సత్యము. జాగ్రత్తుయందసత్యము. జాగ్రద్దశయందుజాగ్రత్తియందుసత్యము. స్వప్నమందసత్యము. మృతిజన్మసమయంబునందసత్యము. జన్మము మృతిసమయంబునందసత్యము. ఇట్లుసద్రూపంబుగాక యసద్రూపంబునుగాక భ్రాంతిమాత్రంబై విశ్వంబువిజృంభించుచున్నది. సర్వావస్థలయందునుసువృత్తంబులగు నీయనుభవములయందుకొన్నిపూర్వానుభవంబునఁబుట్టినవియుఁగొన్ని పూర్వానుభవసంస్కారంబునపేక్షింపకయే పుట్టినవియు నందుపూర్వానుభవంబువలనఁ బుట్టినవి సమంబులనియు, పూర్వానుభవసంస్కారంబు నపేక్షింపకస్వతంత్రంబుగాఁబుట్టినవియసమంబులనియు, నెఱుంగుమని పల్కి ప్రకృతమును దెలిపించియిట్లనియె. ఓలీలాదేవి ! నీకుల రూప శీలాదులుఁగలదగుచు నీలీలపూర్వోక్త ప్రకారంబుగా నీభర్తతోఁగూడనీవుండలేనన్న భావనచే నీభర్తప్రతిభలోప్రతిఫలించినిన్నుఁ బోలియప్రకాశించుచున్నది. నీభర్తయగు విదూరథుండిప్పుడీయుద్ధంబునఁదనతనువువిడిచియున్న నివసించియున్నయాగృహంబునందే యాపద్మభూపాలరూపంబు నొందుచున్నాఁడని సరస్వతీదేవిపల్కఁగా నావిదూరథలీలదోసిలియొగ్గిసరస్వతీదేవి కెదుటనిలిచిభక్తిచేనమ్రురాలై యిట్లనియె. జననీ ! నాచేనిత్యము మన్నభక్తితోఁ బూజింపఁబడుచున్న సరస్వతీదేవి యెట్టిరూపముగలదో నీవునట్టిరూపముగలదానవయితివే కానంబడుచున్నావు. కావునదీనురాలనైననాయందనుగ్రహించి నాకభీష్టప్రదానమునొసఁగవలయును. ఎట్లనిన నాభర్తయగు నీవిదూరథమహారాజిప్పుడీయుద్ధంబులో దేహంబువిడిచియెచ్చటకేగుచున్నాఁడో నాభర్తతోఁగూడ నేనీశరీరంబుతోడనచ్చటికి వెళ్లునట్లుగా ననుగ్రహింపుమని ప్రార్థింపఁగా నాసరస్వతీదేవి యట్లగుఁగాక యనిపల్కె. అంతట నాపూర్వపులీలమిక్కిలియాశ్చర్యంబునొంది. ఓతల్లీ ! నీవీలీలకిట్లువరమొసంగితివిగదా నన్ను నాపూర్వపుశరీరముతోఁగూడనన్నిచ్చోటకిని పర్వతప్రాంతమందున్నయాగ్రామంబునకు దేఁగుటేఁడిసికొనివెళ్ల వైతివనిపల్కఁగా సరస్వతీదేవియిట్లనియె. ఓవరవర్ణినీ ! నేనెవరికి నేమియు నెంతమాత్రంబును జేయలేను. జీవులస్వసంకల్పమే అన్నిటినొసఁగుచున్నది. కావున నీవునన్నారాధించుసమయంబునముక్తురాలనయ్యెదనని కోరినందున నీవాప్రకారంబుగా నాచేబోధింపఁబడితివి. ఈవిదూరథలీలతనభర్తతోఁగూడ వెళ్లులాగునననుగ్రహింపుమని యతిభక్తితో వేఁడినందున నేనుభక్తపరాధీనురాలను కావుననాప్రకారంబుగా వరమొసంగితిని. ఇట్లు సకలజీవులసంకల్పంబులనువారువారియనుగ్రహంబులనుసఫలంబులఁజేయుచున్నానని సరస్వతీదేవిపల్కెనని వసిష్ఠమహాముని పల్కి రాముని కిట్లనియె. ఓశ్రీరామచం

ద్రా! యీవిదూరథుండు గృహంబు వెడలి మహాపరివారపరివృతుండై మేరుపర్వతమువలె నున్నతనవరత్నఖచితంబగు రథంబునధిరోహించి మణిమయభూషణంబులు దాల్చి భేరీదుందుభిధ్వానంబులు నుభయసేనల మహాయుద్ధసంఘట్టనధ్వనులును, ధనుష్టంకారధ్వనులును, శరసీత్కారధ్వనులును, పరస్పరభటాహ్వానధ్వనులును, మొదలగు మహాభయంకరధ్వనులు భూనభోంతరాళంబులు పూరించి బ్రహ్మాండంబు నిండియుండఁగా రథకరితురగభటనికరంబుల పదఘట్టనంబుచే నెగసిన పెంధూళివలన నభంబు యౌవనంబువలన మూర్ఖత్వంబువలె దట్టమైయుండఁగా మందరగిరి క్షీరసముద్రంబునువలె నావిదూరథుండరిబలంబుఁ జొచ్చినపిమ్మట పరస్పరశస్త్రసంఘట్టనంబున బుట్టిన జ్వలనంబులుల్కాకంబులంబోలి ప్రజ్వలించుచుండఁగా శరవర్షంబును వర్షించుచున్న నీకలనెడివారిదంబులు గర్జించుచుండఁగా కబంధనటపంక్తులు యమయాత్రికై పైకెగయనుద్యోగించుచుండఁగా నట్టిసమయంబున రక్తవర్షంబుచే పరాగంబును, నాయుధవహ్నులచే నంధకారంబును, మృతియందు నిశ్చయంబుగల వీరులయు ధైర్యధ్యానంబుచే శబ్దంబును, శమనం నొందెను. ఇట్లు యుద్ధంబు ప్రవర్తించుచుండఁగా నాయిద్దఱు ముద్దియలును సరస్వతీదేవితో నిట్లనిరి. ఓతల్లీ ! నీవిస్ఫుటసంతుష్టురాలవైయుండఁగా ఇప్పుడెందుచే మా భర్త శత్రువుల జయించలేక మృతిఁబొందుచున్నాఁడో యీసతీయువలయుసని వేఁడఁగా నాసరస్వతీదేవి యిట్లనియె. ఓరమణులారా ! ఈవిదూరథునిశత్రుభూపాలునిచే యుద్ధమందు జయమొందుటకై నేను చిరకాలమారాధింపఁబడితిని. ఈవిదూరథునిచే ముక్తికొఱకారాధింపఁబడితిని. కావున నితఁడు ముక్తినిబొందుచున్నాఁడు గాని యీశత్రువును జయింపఁజాలఁడు. ఇతనిశత్రువే జయమునొంది యీరాజ్యమేలఁగలఁడని సరస్వతీదేవి పలుకుచుండఁగా నుభయసేనలును యుద్ధముచేయుచుండఁగా సూర్యుండీ విచిత్రముఁ జూచుటకే తెంచెనన్నట్లుగా నుదయాద్రినధిష్ఠించె. ఆమహాత్మునిచే చీకటియనెడి కాటుకసముద్రంబులో మునిఁగియున్న భువనంబుద్ధరింపఁబడెనన్నట్లు ప్రకాశించునట్లుగా స్వర్ణనిష్యందసుందరంబులగు సూర్యకిరణంబులు వ్యాపించె. అంతట నుభయసేనలును క్షీణించఁగా నాసమయంబున విదూరథుండు తనయెదుటనున్న సింధురాజును శత్రువుంగాంచి ధనుష్టంకారంబుచే దిక్కులఁబూరించుచు సూర్యుండు కిరణజాలంబులవలె శరజాలంబులఁ బఱపుచుండఁగా శత్రువైనయాసింధురాజును, చలము, బలము, వృద్ధిబొందఁగా శరవర్షంబుచే విదూరథుని నవలీలఁ బీడించి యతని ధ్వజంబును, రథంబును, గుఱ్ఱంబులను, సారథిని, ధనుస్సును, కవచంబును, ఖడ్గంబును, ఛేదించి ఛిన్నాంగునిఁ గావించి వజ్రసమానబాణంబుచే హృదయంబు భేదించి నేలంగూల్పఁగా విదూరథమహారాజు హతుఁడయ్యెనని యుభయసేనలయందును కోలాహలధ్వని విజృంభించుసమయంబున; కించిచ్ఛ్వాసావశిష్టుండై పడియున్న తనపెనిమిటిని జూచి విదూరథలీల సరస్వతీదేవితో నిట్లనియె. ఓతల్లీ ! ఈవిదూరథమహారాజిప్పుడు తనువువిడువనుద్యుక్తుఁడైయున్నాఁడు గావున నతని వెంటనే చనుటకనుగ్రహింపుమమ్మాయని వేఁడి యాసరస్వతీదేవియనుజ్ఞనొంది యందువలన నట్లుచనుటకు సామర్థ్యంబుగలదై సూక్ష్మాకారంబునఁ బక్షివలె గగనంబునకెగసి యచ్చటి మేఘమార్గంబునతిక్రమించి వాయుమండలము నతిక్రమించి సూర్యమార్గంబున వెడలి నక్షత్రమార్గంబు దాఁటి బ్రహ్మాదిస్థానములనతిక్రమించి బ్రహ్మాండకటాహంబనఁగా పైకప్పునొంది దానిని భేదించి దానిపైనున్న జలము, వాయువు, అగ్ని, యాకాశము, మహత్తత్త్వము, అహంకారత

శ్వము ప్రకృతియనెడి యీసప్తావరణముల నుల్లంఘించి సర్వోత్కృష్టంబైనచిదాకాశమధ్యంబునొంది
యచ్చటనతివేగంబుననలుదశలంబునవిడి నూఱుకోట్లబ్రహ్మకల్పంబులపరిమాణముగల కాలంబుచే నై
నను, గరుత్మంతునిచేనైనను దెలియశక్యముగాకుండ ప్రకాశించుచున్న యాచిదాకాశమధ్యంబున
వనంబులందుఫలంబుల రీతినలెక్కకుమిక్కిలిగానున్న బ్రహ్మాండలక్షలంజూచి యందువిస్తీర్ణావర
ణంగలయొక బ్రహ్మాండమునకురంధ్రముజేసి దేవీప్రసాదంబువలన నాబ్రహ్మాండంబుఁబ్రవేశించియు
చ్చటనున్న పద్మభూపాలుని పట్టణముఁబ్రవేశించి యతనియంతఃపురమంటపముఁజొచ్చి యందుపు
ష్పంబులచేఁగప్పఁబడియున్న యతనిసమీపమందుగూర్చుండి యీవీరవరుఁడె తనభర్తగావలెనని
యు, సరస్వతీదేవియనుగ్రహంబువలననే నతనికన్న ముందుగారాఁ గల్గితినని యుచింతించిమనోహా
రంబగు నొకవింజామరతనకరకంజంబునఁ దాల్చికరకంకణఝుణత్కారరవంబులు చెలంగనతనికివిస
రుచులీల నాచిన్నలీల యున్నదనివసిష్ఠమహామునిపల్కిమరలనిట్లనియె. ఓశ్రీరామచంద్రా ! ఆ
యుద్ధములోమృతినొందిన యావిదూరథునిజీవమాకాశమునందుండఁగా దివ్యదృష్టిగల యాలీలాసర
స్వతులుచూచిరిగాని యాజీవుఁడువారలఁజూడలేదు. అటాజీవుఁడునాదేవులు నాకాశంబుపైకె
గసియాజీవునితోఁగూడియాసర్గమువిడిచి సర్గాంతరముఁజెంది పద్మభూపాలునిపట్టణమందున్న లీ
లాంతఃపురమండపముఁజొచ్చి యంతకుమున్నువచ్చియచ్చటనున్న చిన్నలీలను జూచిరి. పిమ్మట సర
స్వతీదేవి తనమహిమఁదెల్పుటకై యావిదూరథునిజీవమునతనిశరీరంబులోఁబ్రవేశించకుండ మనస్సు
నరికట్టినట్టరికట్టెను. పిమ్మట పెద్దలీలసరస్వతీదేవినిజూచి యోతల్లీ ! నాపూర్వపుశరీరముగనఁబడ
దేమని యడుగఁగాసరస్వతీదేవియిట్లనియె. ఓలీలా ! నీవుసమాధియందుండఁగా పండుటాకువలెనీ
తనువునిర్జీవమైభూమిపైఁబడి కాష్ఠకుడ్యాదులవలె కదలకుండుటయేకాక మంచుకరుడువలెచల్లనై
యుబ్బుచుండఁగా మంత్రులువచ్చిచూచి యిదిచచ్చినదనిచందనకాష్ఠాదులచే దహించిరి. కావున
నిప్పుడీదేహముధరించియున్న నిన్నుఁజూచినజనులందఱు నీవేపరలోకమునుండితిరిగివచ్చినదనిమిక్కి
లియాశ్చర్యమునొందుచున్నారు. కావున నీవిప్పుడీయాతివాహికదేహంబుచేఁ బ్రతిభాసరూపంబు
నుధరించియోగంబులచేఁజెలంగెదవు. నీకువాసనాక్షయంబువలన నాభౌతికశరీరముమఱపడినది.
ఆతివాహికదేహమునధిష్ఠించిన వారికాదిభౌతికదేహంబునష్టమగుచున్నది. కావున నీవుసుందరమై
నయీయాతివాహికదేహమందేయుండవలయును. ఇంకనీలీలకుమనముకనబడవలయునని పలికియీ
చిన్నలీల మనలంజూచుఁగాకయనిసరస్వతీదేవితలఁపఁగా నాలీల వారలకాంతిపుంజంబుచేఁ బ్ర
కాశించుచున్నమందిరంబునుముందుగాఁ గాంచిపిమ్మట తనముందరఁబ్రకాశించుచున్న యాసుం
దరులంజూచిశీఘ్రంబున లేచివారిపాదారవిందంబులకతిభక్తిచే వందనంబులుకావింపఁగా మహామ
హిమగల యాసరస్వతీదేవియాలీలాద్వయంబుతోఁ గూడసింహాసనంబుపైఁగూర్చుండి మందహాససుం
దరవదనారవిందయగుచు సంతోషామృతమొలుకఁగానాలీలతోనిట్లనియె. ఓవనితామణులారా !
శవతల్పంబునపరుండియున్న యీరాజేంద్రునింగాతల్పమునుండి లేపుదమాయనిపల్కి పద్మినిపరిమ
ళంబునువదలినట్లుగా నతనిజీవంబును వదలిపెట్టగావాయులేశంబుతోసమమైనయాకారంబుగలయత
నిజీవము వేణురంధ్రంబులో వాయువుసొచ్చినట్లుగా నతనినాసారంధ్రంబులలోఁ బ్రవేశించఁగా
ముఖముకాంతిచేఁబ్రకాశించెను. క్రమంబుగానిట్లుసకలావయవంబులును బ్రకాశించఁగానంతటప
ద్మంబులవంటినేత్రంబులుతెఱచి చూచివింధ్యాద్రితోసమానమైన దేహముగలయాపద్మభూపాలుఁ

డు మేఘుధ్వనివంటిగంభీరనాదంబులతో నెవఁడురా యనిపలుకఁగా నాయిద్దఱులీలలునుసన్నిధియందు నిలిచియాజ్ఞాప్రకారముగా సంచరించెదిమేమిన్పుటనుండఁగా నాలస్యమేల వేగంబుగా నాపనియే మోయాజ్ఞాపింపుమనిపల్కఁగా నాపద్మభూపాలుఁడుగృహాభూషణులై భాసిల్లుచున్న వారలఁజూచి నీ వెవతెవు ఈజవ్వనియెవతె ఈమహిమాలవాలుర్యెవ్వతెయని పూర్వపులీలనడుగఁగా నాలీలయిట్లనియె. ఓరాజేంద్ర! నేనులీలయనునీపూర్వపుభార్యను నీతోఁగూడవృద్ధిఁబొందుచున్నదానను. నాప్రతిబింబముగాఁజూపట్టుచున్న యీరెండవలీలనీకొఱకునాచే సృజింపఁబడిననీరెండవభార్య. నీ శిరోభాగంబున నవరత్నఖచితసింహాసనంబునఁ గూర్చున్నయీమహాశుభాపురాలు త్రైలోక్యజనని యైనసరస్వతీదేవి యనిపలుకఁగా నారాజేంద్రుండు వేగంబుగా లేచియంజలిచేసి భక్తియుక్తుఁడై యాసరస్వతీదేవి పాదపద్మంబులపైఁబడినమస్కరింపగా ఆసత్తమునితనహస్తంబుచే నెమురుచుసరస్వతీదేవియిట్లనియె. ఓరాజేంద్రా! సకలమైనయాపదలును, దుష్కృతంబులును, శాంతించుగాక సకలసంపదలును, సౌఖ్యంబులును, సంభవించుఁగాక. నీరాజ్యమందున్న సకలజనులును, నిత్యము నుసంతసింపుచుందురుగాక. నావాక్యముతప్పదనిపల్కిసకలజనులును జూచుచుండఁగానంతర్ధానము చేసెను. పిమ్మటజయజయశబ్దంబులును, మంగళధ్వనులును, స్వస్తిపుణ్యాహవాచనఘోషలును సంతసింపుచున్న జనసంఘంబులు మొదలగు సకలశోభలతోను సంపూర్ణమైరాజమందిరముప్రకాశించుచుండఁగా బ్రాహ్మణోత్తములును, మంత్రిశ్రేష్ఠులును, రాజన్యులును, ఇద్దఱులీలలతోఁగూడపద్మభూపాలునకు పట్టాభిషేకముగావించిరి. ఆలీలలునాపద్మభూపాలుఁడును జీవన్ముక్తులై పూర్వవృత్తాంతముఁజెప్పుకొనుచు సకలసంతోషములతోక్రీడింపుచు సరస్వతీదేవి యుపదేశించినజ్ఞానంబుచేఁ బరిపూర్ణులైయేభయంబును లేకుండ ఎనుబదివేలవత్సరంబులునిష్కంటకంబుగా రాజ్యపరిపాలనముఁజేయుచు జీవన్ముక్తిపరిపాకవశంబునవిదేహముక్తులై పరబ్రహ్మతత్త్వంబునొందిరి.

ఇదిశ్రీదూర్వాసాన్వయ పారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్రతత్సదృశ
శ్రీసుందర రామశాస్త్రిభ్రాత్ర, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయ
ణ వచనకావ్యంబున నుత్పత్తిప్రకరణంబున లీలోపాఖ్యానం
బనుషష్ఠసర్గము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

కర్కట్యుపాఖ్యానము

ఓభరద్వాజా! మున్ను లీలోపాఖ్యానంబునఁబ్రపంచజ్ఞానము లీనంబగుటకై మాయామయంబగుట విస్తరింపంబడియె. ఇప్పుడీకర్కట్యుపాఖ్యానమున బ్రహ్మజ్ఞానము దృఢముగానుండుటకై యాబ్రహ్మంబే నిజంబనిచెప్పనుద్యోగించి యచటప్రయోజనముఁజూపి పూర్వోపాఖ్యానము నుపసంహరింపంగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! దృశ్యంబనెడిదోషనివృత్తికొఱకు ఘనమైనయీలీలోపాఖ్యానము నీకొఱకుఁజెప్పఁబడినది కావున నీజగముసత్యమైనదన్న బుద్ధినివిడిచిపెట్టుమా. మఱియేదిసత్యమైనదనిన జగదాకారంబుగాఁబ్రకాశించుచున్నట్టియు, నిష్కళంకమైనట్టియు, వ్యాపకంబును భైరవమునఁగా నియామకంబునచిద్రూపంబునగు స్వరూపముగలిగినట్టియు, పరమానందస్వరూపమైనట్టియు, యవ్యయంబైనట్టియు, సర్వత్రపరిపూర్ణమైనబ్రహ్మమొక్కటియెయున్నది. కావుననదియే సత్యమైనది. ఇట్టిబ్రహ్మంబునకునియామకత్వమెట్లంచేనివినుము

"భీషాస్మాద్వాతః" అనెడిశ్రుతివ్యక్తప్రకారంబుగా నితనివలనభయపడియే వాయువువిసరుచున్నాఁడు. సూర్యుఁడుదయించుచున్నాఁడు. ఇంద్రుఁడు, నగ్నియు, మృత్యువునితనివల్లనైనభయముచేతనే ఆయాకార్యంబులుసల్పుచున్నారు. ఓశ్రీరామచంద్రా! యాబ్రహ్మముశుద్ధసత్త్వమనఁగావిశుద్ధజ్ఞానాత్మకంబైనట్టియు, చిన్మాత్రమనఁగా నిర్విశేషంబైనట్టియు నందువలననే బ్రహ్మిష్ఠులకైనను నిట్టిదనినిర్దేశింపశక్యముగానట్టియు, నిస్తరంగసముద్రంబువలెసమంబుగానున్నట్టియు, పరిపూర్ణమైన యేరూపముగలదో యదియేనిర్వికారమైనపరమపదంబని యెఱుంగుము. ఓసుగుణసాంద్రా! వాయుసంచారరహితమైన సముద్రంబువలె, నిర్వాతస్థలమందున్నదీపంబువలె నిశ్చలంబైనబ్రహ్మంబునించుకంతస్ఫురణమనఁగా చలనమే జీవుఁడనియెఱుంగుము.

జీవాహంకారాది స్వరూపము.

ఓశ్రీరామచంద్రా! ఇట్లుజీవత్వమునొందినయాబ్రహ్మంబే యింధనంబులచే నగ్నికణము ప్రకాశాధికతనుబొందినట్లుగా బహిర్ముఖమైనసంవిత్తియనఁగా వృత్తిజ్ఞానంబుచే నహంకారత్వమును బొందెను. ఇట్టియహంకారమేసంకల్పోన్ముఖంబై మనస్సనియు, చిత్తంబనియు, చేతస్సనియు, మాయయనియు, ప్రకృతియనియు, నీనామంబులతోఁ గూడిమనోరూపమగుచున్నది. ఇట్లుసకలజగంబులకన్నను ముందుగాపరమకారణమైనబ్రహ్మంబువలన మనంబుద్భవించె. నిఖిలజగంబులను సృజించుచున్నది. ఇట్లుచిదేకార్ణవస్వరూపమైన పరమాత్మచివరయుమొదలులేనట్టియు విస్తారమైనట్టియు, బహిర్ముఖములైప్రసరించుచున్న వృత్తిజ్ఞానంబులనెడితరంగబుద్బుదాదిరూపంబులుగల జలంబురచనలచే స్వయముగావిజృంభించుచున్నది. మఱియు బాగుగాఁజూడకపోవుటచే స్థాణువునందుపురుషభ్రాంతికల్గినట్టి మనోమహిమచేసంసారజ్ఞానము దృఢమగుచుదీర్ఘస్వప్నపుస్థితినివహించుచున్నది. ఓశ్రీరామచంద్రా! ఆత్మ తానె విజృంభించుచున్నది. ఎందువల్లనంటే కారణంబునకును తజ్జన్యకార్యంబునకును భేదములేనందునచెప్పఁబడినది. కావునభేదమునుజెప్పుచున్నానువినుము.

బ్రహ్మజీవాదులకభేదము.

చిద్రూపంబగుబ్రహ్మంబువలన జీవుండును, జీవునివలనచిత్తంబును, చిత్తంబువలనజగంబును బుట్టినవనిచెప్పఁబడినది. కావున నాయాకారణంబులచేబ్రహ్మజీవులకువలె జీవచిత్తంబులకువలె చిత్తజగంబులకును భేదంబులేదు. ఈవిషయంబునవొకరాక్షసస్త్రీచేఁ బల్కఁబడినప్రశ్నజాలంబులచే నొప్పుచున్నపురాతనమైన యితిహాసముంజెప్పెదనాకర్ణింపుము.

—కర్కటికథ—

ఓశ్రీరామచంద్రా! కాటుకకొండవలనఁబుట్టినబొమ్మయున్నట్టుగానున్న కర్కటియనుపేరుగల యొకరాక్షసస్త్రీ హిమశైలంబునకుత్తరదిక్కునను న్న మహారణ్యంబుననుండెడి. అదిస్థిరముగానున్న మెఱుపులవంటినేత్రంబులును, ఖర్జూరపుచెట్లవంటిపిక్కలును, వైదూర్యమణివికారమైన చేటలవంటిగోళ్లును, నరంబులు, నస్థులు, గ్రంథులు, మొదలగువానిచేనొప్పుచున్నశరీరమును గలదై మహాకళేబరముకలదగుటచే రాక్షసజాతికుచితమైనయన్నము దుర్లభంబగుటవలన సముద్రజఠరాగ్నివలె నాకర్కటిజఠరాగ్నితృప్తిబొందదాయెను. అట్టిమహోదరియగుటచే నాకర్కటిబడబాగ్నిజిహ్వావలె నొకప్పుడునుతృప్తిబొందనందుననిట్లుచింతించె. ఎట్లనిన జంబూద్వీపమందున్న పెక్కుజనులనొక్కమాఱుగా నూపిరియాయకుండ సముద్రంబుజలరాశినివలెను, మేఘమండలమెండమావు

లవ్వలెను. మ్రింగితినేని యీయాకలియణఁగును కావున నుత్కృష్టమైనభక్తితోఁ దపమాచరించెద
నని యాలోచించి సకలజంతుజాలంబులను సంహరించెడియిచ్ఛచేతఁ దపస్సుఁ జేయుటకై యాభూతంబు
లకుం బొంద శక్యంబుగాని యొక పర్వతంబునకేగి యచ్చట స్నానముగావించి తపమారంభించి యొకపా
దముమీఁద నిల్చియుండి తీక్ష్ణమైన సూర్యునియందు చలించకుండునట్లు దృష్టినిల్పి దేవతలకాశ్చర్యక
రంబుగాఁ దపముసేయుచు శిలామయదేహంబుగలదన్నట్లుగా హిమాతపాదులనుసహించియుండ
గా నాకర్కటికిక్రమంబుగా వేయిసంవత్సరంబులతిక్రమించిన పిమ్మట బ్రహ్మదేవుఁడు ప్రత్యక్షమా
య్యెను. ఓ శ్రీరామచంద్రా! శ్రద్ధాభక్తులతోఁ జేయఁబడిన దారుణతపస్సు నీచులకైనను సిద్ధించు
చున్నది. కావున నాకర్కటియుతపస్సిద్ధిని బొందినసకలలోకవిధాతయగు ధాతను మనస్సుచే సాష్టా
గదండప్రణామంబులాచరించి దారుణమైనయీయాకలి యేరీతినణఁగునని కొంతసేపాలోచించి స్మరణ
కుఁ దెచ్చుకొని కూరచిత్తయై యిట్లాలోచించె. ఎట్లనిన నినుముగాకుండ ఇనుపసూదివలె తీక్ష్ణమై
జీవముతోఁ గూడినసూదినై మనస్సుతృప్తిఁ బొందునట్లు యథేచ్ఛగా నందఱుజనులను మ్రింగి యధికమై
న యీయాకలిని బోఁగొట్టుకొనియెద. ఆకలిలేకుండుటయేకదా యధికసుఖము కాఁబట్టి ప్రాణుల
తోఁ గూడ సకలజనుల హృదయంబులందును ప్రవేశించుచుందునని తలంచుచున్న యాకర్కటి నిజా
చిబ్రహ్మయిట్లనియె. ఓ పుత్త్రీ! రాక్షసకులమనెడి యాకాశంబునకు మేఘమాలికవలె నలంకారమై
నయోకర్కటీ! నీతపమునకు మిక్కిలి సంతోషించితినిగావున తపముఁ జాలింపుము. లెమ్ము. ఇష్టమై
నవరముఁ గైకొనుమని యాబ్రహ్మపలుకఁగా కర్కటి వినియో భగవంతుఁడా! భూతభవ్యేశ! భూతలము
న నినుముగాకుండ నినుపసూదివలె తీక్ష్ణమైనజీవసూచికనయ్యెద నీవు కరుణించి వరమిచ్చితివేని యీ
వరమిమ్మని వేడఁగా నాబ్రహ్మదేవుండట్లగుఁగాక యనిపల్కె. ఓసూచికా! నీవు విషూచియనెడి యుపసర్గము
తోఁ గూడి విషూచిక యనెడి పేరుగలదానవగుచున్నావు. సందేహము లేదు. దుర్భోజనంబులనఁగా
నజీర్ణపదార్థంబులను దుష్టపదార్థంబులను భుజించువారలును, దుష్కార్యములనారంభించువారలును,
మూర్ఖులును, దుష్టస్థితిగలవారలును, దుష్టప్రదేశవాసులును, దుష్టులును, నీచే హింసింపఁబడఁగలరు
ఎట్టంటే యిట్టిజనుల హృదయంబులయందు ప్రాణంబులతోఁ గూడ నీవు చొచ్చి హృదయము, గుద
స్థానము మొదలగునవయవంబులకు బాధగలుగఁజేయుటవలన వాతవికారరూపమైన విషూచికావ్యా
ధిరూపంబున సకలభూతంబులను గ్రసింపుచుండఁగలవు. గుణవంతులను, గుణహీనులను కూడ
హింసింపఁగలవు కానియందు గుణవంతులను హింసించినపుడు నీచికిత్సకొఱ కీవాచే నొకమంత్రము
చెప్పఁబడుచున్నది.

(‡) విషూచికామంత్రము. (‡)

ఓం హ్రాం హ్రీం శ్రాం విష్ణుశక్తయేనమో భగవతి విష్ణుశక్తి ఏహ్యేహి ఏనాంహర హర హన
హన పచపచ మథమథ ఉత్సాదయోత్సాదయ దూరేకురుస్వాహా విషూచికే హిమవంతంగచ్ఛ జీవజీ
వచంద్రింగలోసి స్వాహా, అనియామంత్రము చెప్పఁబడినది. దీనిలో ఏనాం అనునది విషూచికనుగుఱిం
చియు, జీవయనెడి సంబోధన రోగినిగుఱించియు, అనియు కర్కశయైనకర్కటి యీమంత్రమనెడి
ముద్గరంబుచే పీడింపఁబడి హిమశైలమునకు ఖిన్నముఖంబుగా పాఱిపోవుచున్నట్లును భావింపవలెను. రో
గిని చంద్రింగలోసియని చంద్రునియమృతమయుఁడు కావున ఆచంద్రరసాయనమధ్యమందున్నవాని
గా భావించియందువలన జరామరణంబులులేనివానిగాను, సకలాధివ్యాధివిభ్రమంబులచే విముక్త

డైనవానిగాను భావించవలయును. ఇదిమంత్రార్థము. మాంత్రికుండీమహామంత్రమును ఎడమఅర చేతిలోనభిమంత్రించుకొని ఆతురునిశరీరమందంతట నాయెడమచేతితో తుడిచివేయవలెను. ఈ మాంత్రికుండుశుచివస్త్రమును ధరించుకొని ఆచమనము చేసి సమాహితచిత్తుండై ఏకాగ్రతగల్గి అభిమంత్రించినట్లయిన విషూచికారోగములను బోగొట్టుచున్నాఁడని బ్రహ్మదేవుండానతిచ్చి యచ్చట నే యంతర్ధానముచేసెను. అనంతరంబాకర్కటి దేవాసురులకు భయంకరమైన పూర్వదేహంబును విడిచి ప్రాదేశమాత్రపురూపముఁగలదై పిమ్మట నంగుళీసమానమైనరూపముగలదై తరువాత మినుపకాయతో సరియైనరూపముగలదై యనంతరము సూదితో సమానమైనరూపముగలదగుచు మిక్కిలిసమ్మోదమ్ముతో భూతలమునందు సంచరించుచు నిదిక్కృశించినదేహమనియు, నిదిస్థూలదేహంబనియు నిట్టి దేహంబులనాలోచించక కొన్నిటియందు జీవసూచీరూపంబునను మూర్ఖుఁడనియు, వెఱ్ఱివాఁడనియు నాలోచించక కొందఱయందు వాతసూచీరూపంబునను ప్రవేశించి విషూచికారోగస్వరూపురాలై బహుసంవత్సరంబులు ప్రాణిసంఘంబులను హింసింపుచు నాకసంబున సూచీస్వరూపమైన వాతసూచీ రూపంబుతోను భూమియందు క్రూరమైన విషూచికారూపముతోను సంచరించుచుండె. ఈరీతిబహుకాలమేగినపిమ్మట రక్కసియగు నాకర్కటి విరక్తయై మదినిట్లు భావించె. ఎట్లంటే అహాహా సకలజగములవారికిని దుష్టచిత్తనైననేను దుస్సహమైనకష్టము నాచరించితి. నాచేఁజేయఁబడిన ఈయవమానమగ్నిజ్వాలలవలె సంతాపమొందించెఁగదా! తనజన్మస్థితులనుధిక్కరింపవలయును. ఈసూచీ రూపమునెందుకుఁదాల్చితిని. ఈసూచియేమాత్రము మ్రింగగలదు. రక్తమాంసవసాదులయొక్క కణము మాత్రము చేతనే సంపూర్ణమగుచున్నది గాని పూరింపశక్యముగాని తృష్ణయనెడిసూచికయంతరంగంబున నన్ను సంతతము బాధించుచున్నది. కాలమేఘంబువలె నల్లనైనట్టియు, విశాలమైనమునుపటినాయవయవంబులు జీర్ణపర్ణంబులవలె విశీర్ణంబులై యెందుఁబోయినవో యెఱుంగనైతిని. సూచీ రూపముగలనేను మిక్కిలియాశగలదాననగుచుండఁగా స్వాదులైనరక్తమాంసాదులెంతమాత్రము కడుపునఁబట్టవుగదా యనిచింతించి వైరాగ్యంబునొంది జనమారణకృత్యము చాలించి తిరిగితపమాచరించుటకై హిమగిరికరిగి సకలదిశలయందును వ్యాపించియున్న చిత్తంబునీడ్చిపట్టి వైరాగ్యరసముగర్భమందుగలదై నిస్తరంగసముద్రమువలె నిశ్చలమైనమనోమయవ్యాపారంబుగలదై యేసంకల్పమును లేనిదై యేవిధమైనయాహారమును లేనిదై సూచికాకారంబున నిఖిలవాతాతపాదులకోర్చి వేయిసంవత్సరంబులుదుష్కరమైనతపస్సు చేయఁగా నాతపోమహిమచే నిష్కల్మషురాలై నిర్మలమనస్సుగలదై తెలియఁదగినపరమాత్మవస్తువును తనంతనే స్వబుద్ధిచేఁ దెలిసికొని మిక్కిలిసమ్మోదంబుతోఁ గూడుకొని యుపశాంతదశనుబొందెను. పిమ్మట సంసారము విడువదగినదన్న మాటమనస్సునందు నిశ్చయించుకొని విడువశక్యముగాని సంసారమును విడిచిపెట్టి శాంతినివహించి నిస్సంకల్పురాలై యుండఁగా వేయిసంవత్సరంబులయ్యెను. పిమ్మట నా బ్రహ్మదేవుఁడాకర్కటిని పరమపదమును బొంది యుపశాంతినివహించియున్నదానినిగా నెఱింగి దానిసమీపమునకు వచ్చి యోవత్సా! నీవుమునుపటితనువును బొందిసకలభువనంబులయందును సంచరింపఁగలవు. జీవన్ముక్తురాలవైతివి. నీహృదయమునందున్నతమంబంతయు విగళితంబయ్యె. కావున నెవరుమూఢులో యెవరుదురాచారులో యెవరుమూర్ఖులో యెవరుదుష్టస్థితిగలవారో యెవరుదుష్టప్రదేశవాసులో వారునీశరీరస్థితికినీకాహారమగుచున్నారనిపల్కి యతఁడంతర్హితుండాయెను. పిమ్మట నాకర్కటియుఁదనపూర్వదేహమును ధరించియంతస్సు

నందుజ్ఞానమయురాలై బాహ్యవృత్తులనెడి తరంగంబులులేనిదై చిరకాలమునిర్వికల్పసమాధియం దుండివిమ్మట చిత్తస్పందమునొంది యందువలనబహిర్ముఖతనొందఁగా శరీరమున్నంతవరకును దానిధర్మంబునశించదుకావున మిక్కిలికూరమైనక్షుద్బాధజనించుటచే నాకర్కటియాలోచించిమూఢజనులేనారాక్షసజాతికుచితమైన భోజనంబనిబ్రహ్మచే నిశ్చయింపఁబడినదికావున నట్టిమూఢులను వెదకుదునని నిశ్చయించి యాపర్వతశిఖరంబునుండిదిగి యాపర్వతప్రాంతమందున్న కిరాతదేశముఁబ్రవేశించి యచ్చటనొకయరణ్యమునందు నివశించియుండఁగా నొకప్పుడుచేతులతోఁబట్టుకొనఁదగినదట్టమైనచీఁకటిగల్గినందున భయంకరమైనకృష్ణపక్షపురాత్రియందు బలపరాక్రమవంతుఁడైన యాదేశపురాజామంత్రితోఁ గూడవీరచర్యయనఁగా వీరులుభయమునుజయించుటకై చీఁకటిరాత్రులయందు ఖడ్గధరులైయొంటరిగసంచరించెదరు కావున నట్టివీరచర్యకొఱకు సంచరించుచుండఁగానారక్కసియారాజమంత్రులఁగాంచియిట్లాలోచించె. దైవయోగంబున నాకుభక్ష్యముదొరకినది. వీరలుమూఢులుననాత్మజ్ఞులును కావునవీరిశరీరముబహుభారముగా నున్నది. మూఢుండిహపరలోకంబులనాశనంబుకొఱకును దుఃఖంబులనుభవించుటకొఱకును జీవించుచున్నాఁడు గావున వీఁడుజీవించునంతవరకును పాపమునేయార్జించుచున్నందున యత్నవిశేషంబుచేవీనిసంహరింపఁదగినవారు. మఱియు నాత్మజ్ఞులగురుతెలియఁగనిమూఢుఁడుహింసకులకు భోజనముకావలయునని బ్రహ్మదేవునిచేసర్గాదియందునిర్ణయింపఁబడినందునభోజ్యులుగానున్న వీరలిప్పుడునాచే భుజింపఁదగినవారేగానివిడువఁదగినవారుగారు. మఱియునిర్దోషముగాప్రాప్తమైనయర్థము నెవఁడువిడిచిపెట్టుచున్నాఁడో వాఁడెగదానిర్భాగ్యుఁడువీరలుగుణవంతులును మహాశయులనఁగా నాత్మజ్ఞులనుగాకుండనే యుండవలయును.అట్టివారినిసంహరించుటనాకిష్టముగాదు కావునవీరలట్టిగుణవంతులగుదురోకారోపరీక్షఁజేయుచున్నాను. గుణవంతులైనచోవీరిని భక్షించను. గుణవంతులనెన్నఁడుహింసించను మఱియు నిరుపాధికమైనబ్రహ్మానందసుఖంబునుగీర్తినిబరమాయువునుగోరెడివారిచే సకలాభీష్టప్రదానపూర్వకంబుగా గుణవంతులుపూజింపదగినవారు కావున నేనీదేహంబునుసమర్పించియైనను గుణవంతునిరక్షించెదనుగానిభక్షించను. చిత్తంబునుచిరకాలజీవితంబెట్లుసుఖింపఁజేయునో యంతకన్ననధికంబుగాసాధువులుసుఖింపఁజేయుచున్నారు. కావున జీవితదానముజేసియైనను గుణవంతునిపాలింపవలయును గుణవంతులసంగమంబనెడియౌషధంబుచే మృత్యువుమిత్రత్వంబునొందుచున్నది.. కూరస్వభావముగలరాక్షసినైననేను కూడయేగుణశాలినిరక్షించుచున్నానో అట్టిగుణశాలినిహృదయమందుహారమునువలె సతిమలెవరుధరించరు ? ఉదారమైనగుణములుగలయేసాధువులుదేహధారులై సంచరించుచున్నారో యట్టిభూతలచంద్రులైనయాసాధువులుసంగంబువలన మిక్కిలిశీతలతనొందించుచున్నారు. కావున నట్టిగుణవంతులతిరస్కారమేమృతియు వారలసంశ్రయణమేజీవితంబును కాననట్టిజీవితమైన గుణవదాశ్రయణంబువలననే స్వర్గాపవర్గాది ఫలంబులును గల్గుచున్నవి. అట్లుకావుననీరాజమంత్రులెంతటి జ్ఞానవంతులో యేభూమికయందుప్రవర్తించుచున్నారో కొన్నిప్రశ్నలచే బరీక్షించెదనని నిశ్చయించెనని పల్కి తిరుగ శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా ! రాక్షసకులంబనెడి యరణ్యంబునకుపువ్వులగుత్తివంటిదైన యాకర్కటిగడుచీఁకటిలో మేఘలేఖవలెగంభీరనాదముచేసి యుఱిమినవిమ్మటపిడుగుపడినట్లుగా నాసింహనాదాంతమందుహుంకారంబుచే కఠినమైనవాక్యమునుబల్కెను. ఈమహారణ్యమనెడి గగనపదంబునకునూర్యచంద్రులైనట్టియు మ

హామాయయనెడి తమఃపీతశిలయనఁగానజ్ఞానము దానియుదరంబుననున్న కీటకంబులవంటియు నాగ్రిస్థానమునుబొందినవారై క్షణమాత్రంబులోమృతిఁబొందనర్హులైనట్టియును బుద్ధిమంతులయియుబుద్ధిహీనులవలె నిప్పుడిచ్చటికివచ్చినమీరలెవరని కర్కటిపలుకఁగా నారాజిట్లనియె. ఓభూతమా ! నీవెవతెవో యెచ్చటనున్నావో నీరూపమునుజూపుము. తుమ్మెదధ్వనివలననువలె నీసింహనాదధ్వనివలన నెవఁడుభయపడుచున్నాఁడు? అనియిట్లురాజుపల్కఁగాఁ జక్కఁగాఁబల్కినాడనియారక్కసియాలోచించియీరాజమంత్రులకధైర్యముకలుగుటకును తనయునికితెలియుటకునుగొప్పసింహనాదమునుజేసివెంటనే వెఱవవ్వనవ్వెను. పిమ్మట వారలుసింహనాదధ్వనిచేఁ బూరింపఁబడినదిక్తటంబులుగల్గినట్టియు, భయంకరంబగునట్టహాసంబుచేఁ గాంతిపుంజముతోఁగూడదూరంబుగాఁబ్రకాశింపఁబడుచున్నయాకారముగల్గినట్టియు, ప్రళయమందైన పిడుగులయొక్కధ్వనిచే ప్రతిధ్వనిగలపర్వతగుహానువలె నారక్కసినిజూచి చలించకుండ మహాధైర్యవంతులైయుండిరి. పిమ్మట నారక్కసితో మంత్రియిట్లనియె. ఓమహారాక్షసీ ! నీయొక్కయీసంరంభమనఁగా గడబిడనిష్ఫలమగుచున్నది. స్వల్పకార్యమందైనసంరంభముమిక్కిలిలాఘవమునే పొందుచున్నది. స్వకార్యమునుసాధించుకొనే బుద్ధిమంతులుసకలజనులకును గోచరమైనమార్గమందేగదా సంచరించుచున్నారు. కావున నిచ్చటనీసమారంభమెంతమాత్రమునుపచరించదు. కానదీనినివిడువుము. ఓయబలా ! దోమలయొక్కవలెనీవంటివారలయొక్కయనేకసహస్రంబుల నగ్నియందుత్పన్నపర్ణంబులవలె ధైర్యమనెడిమహావాయువుచేఁ ద్రోచెడివారము. కావున నీగడబిడనుమాని నీకభిమతమైనదానినిగోరుము. స్వచ్ఛంబునుసమంబునగుబుద్ధితోఁగూడిన ప్రాజ్ఞునిచే సంరంభజ్వరమును విడిచివ్యవహారికయుక్తిచేతనే స్వకార్యముసాధింపఁబడుచున్నది. కాఁబట్టి నీవిప్పుడుయాచకురాలవై యేమికోరదవో నీయభిమతమేదోతడవుసేయకకోరుము. మావద్దకువచ్చినయాచకులుతమయభిమతార్థమునుబొందనిదిస్వప్నమందైనను తిరుగావెళ్లలేదు. కావున నీయభీష్టమునిప్పుడే పొందెదవు చెప్పుమనిమంత్రిపల్కఁగా కర్కటివినితనమనంబునమిక్కిలియాశ్చర్యంబునొందియీపురుషసింహులయొక్క సత్త్వమువిమలచారిత్రముగలది. వీరినిలోకసామాన్యులనుగాఁదలంచను. ఈచమత్కృతిమిక్కిలియాశ్చర్యముగానున్నది. వీరివాక్యంబులు నేత్రంబులు ముఖంబులునంతఃకరణమందున్న నిశ్చయంబునువక్కాణించుచున్నవి. నదీప్రవాహంబులనొక్కన్యాయంబును తరంగములచేఁ జలించికలసుకొని యేకమైనట్టుగా బుద్ధిమంతులింగితాకారంబులచేఁ బరస్పరాభిప్రాయంబులందెలిసికొని యేకాభిప్రాయులగుచున్నారు. కావున వీరియభిప్రాయమునాచేతనునాయభిప్రాయమువీరిచేతను దెలియఁబడినది. వీరలునాచేనైనను తాముగానైన నాశమొందెడివారలుగారు. కావున ప్రాజ్ఞులనుబొందియు నేమాత్రమునడుగనివారు వరాధములనఁబడుచున్నారు. కనుక నామదియందుఁబొడమిన సందియంబడిగెదనని యాలోచించి వారలకప్పుడవసరమొసంగి భయంకరమైనకల్పాంతజలదనాదంబును నట్టహాసంబునువిడిచి వారలగురించియాకర్కటి యిట్లుపల్కనారంభించెను. ఓధీరులారా ! దోషరహితులును ధీరులైనమీరలెవరో చెప్పవలయుననిపల్కఁగా మంత్రియిట్లనియె. ఓక్రూరనిశాచరీ !యీయనయీకిరాతదేశపురాజు. నేనీధాత్రీశ్వరునిమంత్రిని దుష్టనిగ్రహముధాత్రీశ్వరులకు ధర్మంబుగావున నీవంటిదుష్టజనులను నిగ్రహించుటకై రాత్రులయందెల్లప్పుడునుసంచరించుచున్నామనిమం

త్రిపల్కఁగా నారాత్రించరిధాత్రీశ్వరునితోనిట్లనియె. ఓవసుధాధిప ! నీవుదుర్మంత్రిగలవాఁడవు. ఇట్టిదుష్టమంత్రిగలవాఁడురాజుగాఁజేరఁడు. కావునసన్మంత్రిగలవాఁడవుకమ్ము. మంత్రియుసన్నృపుఁడనఁగా మంచిరాజుకలవాఁడుకావలయును. మంచిమంత్రితోఁగూడినరాజురాజనఁబడుచున్నాఁడు. రాజగువాఁడేరీతిగాఁబ్రవర్తించునో ప్రజలునారీతిగనేప్రవర్తింతురు. కావునముందుగానుత్తముఁడైనమంత్రిచే రాజువివేకవంతుఁడుగావలయును. అందువలన రాజార్యత్వంబునొందుచున్నాఁడు. రాజవిద్యాభ్యాసంబుచేరాజునకుప్రభుత్వంబును సమదృష్టియుఁ గల్గుచున్నది. రాజవిద్య నెవఁడెఱుఁగఁడో వాఁడురాజుగాఁడు. మంత్రియునుగాఁడుమీరలట్లు రాజవిద్యావిశారదులైయుంటిరేని శ్రేయంబునొందెదరు. అట్లుగాకున్న మదీయరాక్షసీస్వభావంబువలన మిమ్ముల భక్షింతునని పల్కిమరల నిట్లనియె. ఓరాజా ! విశేషమైనప్రశ్నలుకొన్ని యడిగెదను. మీబుద్ధిచే నాలోచించియాప్రశ్నములకు నుత్తరముసత్వరంబుగాఁబల్కెదరేని యీయుపాయంబుచేతనే నాసమీపంబునుండిమీరుతరించెదరని యాకర్కటిపల్కెనని యానతిచ్చెవసిష్ఠమహామునియిట్లనియె. ఓశ్రీరామచంద్రా ! యిట్లాకర్కటిపల్కిన వాక్యంబులారాజువిని వేగంబుగా నాప్రశ్నలనడుగుమని పల్కఁగా నారక్కసి మిక్కిలిమక్కువతో నాప్రశ్నలనడిగెను.

కర్కటికృతప్రశ్నలు

౧వ. ప్రశ్నము. ఏకమయియుననేక సంఖ్యగలయే యణువుయొక్క లోపల నుసముద్రంబులో బుద్బుదంబువలె బ్రహ్మాండలక్షలణఁగిపోవుచున్నవో.

౨వ. ప్రశ్నము. ఏదియాకాశమో యేదియనాకాశమో యేదికించిత్తనఁగా నించుకంతయునుట అట్టిసూక్ష్మవస్తువుకాదో యేదియించుకంతయైనదో యేదిగచ్ఛతియనఁగానడుచుచునడువనిదో యేదితిష్ఠతి యనఁగా నిలిచియుండియునిలువనిదో.

3 వ. ప్రశ్నము. ఏదిచేతనమనఁగా జ్ఞానస్వరూపమయియుఁబాషాణమైనదో యేదియాకాశమునందుచిత్రమునుగల్పించినదో యేయణువునందుజగంబులు విత్తనమందువృక్షమున్నట్టుగానున్నవో

౪వ. ప్రశ్నము. జలరాశికన్నతరంగంబులువలె దేనికన్న నించుకంతవస్తువైనన్యంబుగాదో, జలమునకన్నద్రవత్వంబువలె దేనికన్నద్వైతమైనవేఱుగాదో ఈనాప్రశ్నములనుబుద్ధిచే మీరాలోచించివేగంబుగా భేదించుటకుసమర్థులుగాక పోతిరేని నిరభ్యంతరముగానాజఠరాగ్నికిసమిధలుగశీఘ్రంబుగాఁజేయఁబడుచున్నారని కర్కటిపల్కెనని యానతిచ్చి మరల వసిష్ఠమహామునియిట్లనియె. నిశీధియందునువారణ్యంబునందు రాక్షసియిట్లుపల్కఁగా మహాప్రభావుండైన మంత్రిమరలనిట్లని చెప్పనారంభించెను.

మంత్రిప్రత్యుత్తరము.

ఓకమలాక్షీ ! నీచేబ్రశ్నవేత్తలు తెలిసికొనఁదగినయీవాగ్రచనచేఁబరమాత్మయే పలుకఁబడినది. కావున దీనిపరమార్థంబునువ్యాఖ్యానింపుచున్నాను.

ప్రథమప్రశ్నమునకు నుత్తరము.

నీచేఁబలుకఁబడిననాల్గుప్రశ్నములలో ప్రథమప్రశ్నమనఁగా నేకమయియు ననేకసంఖ్యగలయేయణువులోపలసముద్రంబులోబుద్బుదంబులువలె బ్రహ్మాండలక్షలణఁగిపోవుచున్నవో అనేప్రశ్నమునకుఆవ్యాఖ్యాత్వాత్ అనే రెండుశ్లోకంబులచేనుత్తరమునుజెప్పుచున్నానువినుము. ఏకమైనదనఁగా

కే నామంబులును లేనిదగుటచే బహునామంబులుగల యితరవస్తువులు లేనందున నేకమైనట్టియు, ననేకసంఖ్యగలదనఁగా మనంబాదిగాఁగల పంచజ్ఞానేంద్రియంబులకనఁగా మనస్సునకును త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులనెడి పంచజ్ఞానేంద్రియంబులకును బొందశక్యంబుగానిదనఁగాఁ దెలియశక్యంబుగానిదగుటచే లెక్కకుమిక్కిలిగానున్న యన్నివస్తువులును తానయ్యేయున్నందువలనే కసంఖ్య గల్గినట్టియు, నాకాశమునకన్న సూక్ష్మమైనందునఁ జిన్మాత్ర స్వరూపమైన పరమాత్మయే యనఁబడుచున్నది. ఇట్టి చిదణువనఁగా జ్ఞానమాత్రస్వరూపమైన పరమాత్మయనే యణువుయొక్క లోపలను బ్రహ్మాండలక్షలబ్ధియందు బుద్బుదంబులువలె నా పరమాత్మశక్తిచే నుద్భవించి నియతకాలపర్యంతమునుండి పరమాత్మశక్తివిపర్యయమువలన లీనమగుచున్నవని యెఱుంగుము.

2వ ప్రశ్నమునకుత్తరము.

ఓదనుజాంగనా! ఇంక రెండవప్రశ్నమనఁగా నేదియాకాశమో, యేదియనాకాశమో, యేదికించిత్తనఁగా నించుకంతగానిదో, యేదియించుకంతయైనదో, యేదినడుచుచు నడువనిదో, యేది నిలిచియు నిలువనిదో యనే రెండవప్రశ్నమునకు ఆకాశం బాహ్యశూన్యత్వాత్ అనే రెండు శ్లోకంబులచే నుత్తరము చెప్పెద నాలింపుము. ఏదియాకాశమనఁగా బాహ్యవస్తుశూన్యంబగుటచే బ్రహ్మంబే యాకాశమనఁబడుచున్నదో, అనఁగాఁ దనకంటె పైన నేవస్తువులేనందున నన్నిటినితనలో నుంచుకొని ప్రకాశించుచున్నందునను బ్రహ్మంబాకాశంబని తాత్పర్యము. ఏది యనాకాశమో అనఁగాఁ జిత్స్వరూపమగుటచే జడాకాశముగాదని చెప్పఁబడుచున్నదో, అనఁగా నాత్మజ్ఞాన స్వరూపమగుటచే నీజడాకాశంబునకన్న విలక్షణంబైనందున యనాకాశమని తాత్పర్యము. ఏదియించుకంతయుఁగానిదనఁగా నెందువలన నాత్మయిట్టిదని నిర్దేశింప శక్యముకాదో అందువలన నించుకంతవస్తువుకాదని తాత్పర్యము. ఏదియించుకంతైనదనఁగా సకలవస్తువులయొక్క సత్తాస్వరూపమైనందున నించుకంతవస్తువయినదని తాత్పర్యము. ఏదినడుచుచున్నదో, యేదినడువనిదో, అనఁగా నడువడమునకు పొందడము అర్థముగనుక సర్వబంధముగలుగుటచే సకలమును పొందినదనియు, నిష్క్రియమగుటచేఁ బొందడమను వ్యాపారము లేనిదనియును తాత్పర్యము. ఏదియుండియు నుండనిదనఁగా నంతటను బరిపూర్ణమైనందున నున్నదనియు తనకన్న నితరమైన యాధారము లేనందున నుండనిదనియును జెప్పఁబడుచున్నది.

3వ ప్రశ్నమునకుత్తరము.

ఓతరుణీమణీ! యింక మూఁడవప్రశ్న మనఁగా నేది చేతనమనఁగా జ్ఞాన స్వరూపమయియు పాషాణమైనదో, యేదియాకాశమునందు చిత్రమును గల్పించుచున్నదో, యేయణువునందు జగంబులు విత్తనమందు వృక్షంబువలెనున్నవో అనే మూఁడవప్రశ్నమునకు చేతనోఽపి ప్రకాశత్వాత్. అను శ్లోకముచే నుత్తరము చెప్పెద నాకర్ణింపుము. ఏది చేతనమయియు పాషాణమో అనఁగా బ్రకాశ స్వరూపమనఁగా జ్ఞానస్వరూపమైనందునఁ జేతనమనఁబడుచున్నది. తనకన్న నితరమై తెలిసికొనదగినవస్తువులేనందున వృత్తిశూన్యంబగుటచే పాషాణము వంటిదనియుఁ జెప్పబడుచున్నది. ఏదియాకాశమునందు చిత్రమును గల్పించుచున్నదో యనఁగాఁ జిదాకాశమనఁగా జ్ఞానమయాకాశ స్వరూపమైన స్వాత్మయందు జగదున్మేషమనఁగా జగత్స్ఫురణమనెడి చిత్రమును గల్పించుచున్నదని తాత్పర్యము. ఏయణువునందు బీజమందు వృక్షంబువలె జగంబులున్నవో యనెడిప్రశ్నమునకు ప్రథమ

ప్రశ్నమునకుఁ జెప్పఁబడిన యుత్తరమేదీనికి నుత్తరము కావుననిక్కడ చెప్పఁబడలేదు. అనఁగా నాకాశమునకన్న సూక్ష్మమైనట్టియు జ్ఞానస్వరూపమైన పరమాత్మయనునెడి యణువునందు బీజమందు వృక్షమువలె జగంబులున్నవని తాత్పర్యము.

౪వ ప్రశ్నమునకుత్తరము.

ఓ కమలనయనా! నాల్గవ ప్రశ్నమనఁగా జలరాశికన్న తరంగంబులువలె దేనికన్న నించుకంతైనను వేఱుకాదో జలమునకన్న ద్రవత్వంబువలె దేనికన్న ద్వైతమైనను వేఱుకాదోయను నాల్గవ ప్రశ్నమునకు తద్భావరూపమిదం అనుశ్లోకముచే నుత్తరమును జెప్పెదనువినుము. జలధికన్న తరంగంబులువలె దేనికన్న నించుకంతవస్తువైనను వేఱుకాదో యనఁగా నీవిశ్వమంతయు బ్రహ్మస్ఫురణమనఁగా బ్రహ్మంబే ప్రపంచాకారంబుగా స్ఫురించుచున్నదనుట. అట్టిస్ఫురణమేకావున జలమయంబైన తరంగాదులా జలధికన్న వేఱుగానట్టుగా నాబ్రహ్మముకన్న వేఱుకాదు. జలమునకన్న ద్రవత్వంబువలె దేనికన్న ద్వైతము వేఱుకాదో యనఁగా నీజగద్భేదము దృగ్రూపమైన పరమాత్మయొక్క స్ఫురణమేకావున నాత్మకన్న వేఱుకాదు అనఁగా నదృశ్యమంతయు దృగ్రూపంబైన బ్రహ్మంబుయొక్క వివర్తరూపమేకాన జలమునకన్న ద్రవత్వమన్యముగానట్టుగానీ ద్వైతము నాత్మకన్న వేఱుకాదనియెఱుంగుము. అనియిట్లుమంత్రిపల్కిన వాక్యంబులాదనుజాంగనవిని యతనివేత్తృత్వంబునకత్యాశ్చర్యంబునొంది యోమంత్రివర్యా! పవిత్రమైన నీసూక్తులకు మిక్కిలి సంతోషించితి కాని రాజీవపత్రనేత్రుండైన యీరాజోత్తముండీయెడలఁ గొన్ని వాక్యంబులుపల్కఁదగునని పల్కఁగా మతిమంతుండగు నారాజసత్తముండా వాక్యమునువిని యతిముదంబంది తనదంత కాంతులు దిక్కులయందుప్రకాశించుచుండఁగా నిట్లుపల్కెను.

‡ రాజుప్రత్యుత్తరమిచ్చుట. ‡

ఓ దనుజాంగనా! పరబ్రహ్మస్వరూపం బిప్పుడు నిక్కంబుగా వక్కాణించెదఁ జక్కఁగావినుము. జాగ్రద్దశనుండిన పురుషునకు బాహ్యపదార్థానుసంధానము లేనప్పుడే రూపముకలదో యద్దియే యేపరబ్రహ్మస్వరూపమని చెప్పుదురో అనఁగా స్వయముగానే ప్రకాశించుచున్నట్టియు, స్వతస్సిద్ధమైన జ్ఞానంబునకు బహిర్విక్షేపమనఁగాఁ దదితరమైన నానాత్మికస్ఫురణములేకుండుటయే బ్రహ్మస్వరూపస్ఫురణమని తాత్పర్యము. మఱియుమనస్సుయొక్క సకలసంకల్పములయొక్క సన్న్యాసమే యేపరమాత్మవస్తువుయొక్క పరిగ్రహ మనఁగా స్వీకారమో అనఁగా మనస్సునకు సకలసంకల్ప క్షయము గల్గునప్పుడే రూపముండునో యదియే బ్రహ్మస్వరూపమనియెఱుంగుము. అనఁగా కంఠస్థచామీకరన్యాయముచే నిత్యసిద్ధమై తనహృదయమందున్న జ్ఞానము బహిస్సంకల్పవశంబున మఱువఁబడుచున్నందున నట్టిసర్వసంకల్ప పరిత్యాగమువలన స్వస్థరూపమే తానుగా స్ఫురించుచున్నదని తాత్పర్యము. మఱియు నేవస్తువుయొక్క సంకోచవికాసంబు లనఁగా సంక్షేపవిస్తారంబులచేత నేజగంబులయొక్క ప్రళయ సృష్టులగుచున్నవో అనఁగా సర్వశక్తిమయమైనదియే యాత్మవస్తువుయొక్క సృజించుదమనెడియిచ్ఛాదిశక్తులయొక్క వికాసమనఁగా విజృంభించుటచే జగత్సృష్టియు నట్టిశక్తులయొక్క సంకోచమనఁగా ముకుళీభావము లీనత్వముగుట అట్టిసంకోచముచే జగత్ప్రళయంబులగుచున్నవని తాత్పర్యము. పక్షాంతరము. ఏవస్తువుయొక్క సంకోచమనఁగా స్వల్పత్వము పరిచ్ఛిన్నభావమనుట ఎల్లప్పుడు స్వస్వరూపానుసంధాన రాహిత్యమని తాత్పర్యము. అట్టిసం

కోచము చేజగత్సృష్టియు నేవస్తువుయొక్క వికాసమనఁగా నపరిచ్ఛిన్నత్వము సర్వాత్మకముగాను, సర్వపరిపూర్ణముగాను, నిరంతరాను సంధానమని తాత్పర్యము. అట్టివికాసముచే జగత్ప్రక్రియంబునగుచున్నదని ముఖ్యార్థము. మఱియుఁ బరమాత్మకును బరమాత్మయొక్క మనశ్శక్తి స్వరూపమైన మనస్సునకును భేదము లేనందున నట్టిపరమాత్మ స్వరూపమైన మనస్సుయొక్క సంకోచమనఁగా విలయంబులచే జగత్ప్రళయమును ఆమనస్సుయొక్క వికాసమనఁగా విజృంభణము చే జగత్సృష్టియునగుచున్నవని యను తాత్పర్యము. మఱియు నేవస్తువు వేదాంతవాక్యంబులయొక్క తాత్పర్యమునకు పర్యవసాన భూమియనఁగా నవధిగా నున్నదో యేవస్తువు శబ్దప్రవృత్తినిమిత్తంబులగు నామజాత్యాదులు లేనందున వాక్కులకిట్టిదని చెప్పుటకు శక్యముగాక యున్నదో యదియే బ్రహ్మంబని యెఱుంగుము. మఱియు నేవస్తువు స్థూలంబుగాదనియు, నణువుగాదనియు శ్రుతిచేఁ జెప్పఁబడిన ప్రకారముగా సకలమైన స్థూలసూక్ష్మాది కోటిద్వయంబులయొక్క నిషేధమువలన బరస్పరము విరుద్ధంబులైనట్టియు, స్థూలత్వ సూక్ష్మత్వాది భేదంబులుగలయే కోటిద్వయంబులు గలవో వానినిబొందకుండనఁగా స్థూలముగాకుండ సూక్ష్మముగాకుండ నాయుభయకోటుల మధ్యనున్న స్వరూపముదున్నదో, మఱియు నీసర్వము బ్రహ్మమేయను శ్రుతిచేఁ జెప్పఁబడిన ప్రకారముగా బ్రహ్మంబే సకల ప్రపంచమునకు నధిష్ఠానంబగుటచే సర్వప్రపంచస్వరూపమగుటవలన మున్ను చెప్పఁబడిన స్థూలసూక్ష్మాదికోటిద్వయాత్మకంబైన ప్రపంచస్వరూపమైనదో, మఱియు జగంబు చిత్తముయొక్క పరిస్పందమనఁగాఁ జలనము అట్టిపరిస్పంద మాత్రస్వరూపమగుటవలన నీచరాచర ప్రపంచమంతయు నేవస్తువుయొక్క చిత్తవిలాస మాత్రమైనదో, యదియే బ్రహ్మంబని యెఱుంగుము. మఱియు వివర్తోపాదానప్రక్రియయందు పూర్వరూపపరిత్యాగము కన్నందున నేవస్తువు సకలప్రపంచ స్వరూపమైనప్పటికిని యేకఖండతయనఁగా చిద్వలన రూపత్వము జ్ఞానమయత్వమనుట అట్టియేకఖండత ఖండింపఁబడదో ఆవస్తువే చిన్మాత్రంబు నద్వితీయంబును శాశ్వతంబునునగు బ్రహ్మంబని యెఱుంగుము. అనియారాజునకు జెప్పెనని వసిష్ఠమహాముని పల్కి మరలనిట్లనియె. వనమర్కటియగు నాకర్కటి యిట్లు పల్కిన ధరణీవల్లభునివాక్యంబులెల్ల తెల్లముగా నాలించి యతివిశదంబుగాఁ దెలియఁబడి నతత్త్వంబుకలదై మఱిమున్న మాత్సర్యముచేతనైన చాపల్యంబును విడిచి యంతఃకరణమందతి శీతలత్వంబును వహించి తనంతటతనే విశ్రాంతినొంది యందువలననే వర్షాకాలమందైన నెమలివలెను, వెన్నెలతోఁ గూడినకలువతీగవలెను సంతాపరాహిత్యంబునొంది వారలతో నిట్లనియె. ఓమహాత్ములారా! యేమియాశ్చర్యము? పవిత్రమైన మీబుద్ధి యస్తమించని సారముగల ప్రబోధయనెడి సూర్యునిచేఁ బ్రకాశించుచున్నది. మీవంటివారలే వివేకవంతులనియు, జగత్పూజ్యులనియు, సభ్యులనియుఁ దలంచెదను. దీపశిఖనుహస్తమందు దాల్చినవానిని జీఁకటిబాధించలేనట్లుగా మీవంటిమహాత్ముల సాంగత్యముకలవాని నీసంసారదుఃఖము తిరుగ బాధింపఁజాలదు. కావున సకలసద్గుణ సింధువులు నీవసుధాతలంబుననున్న జలజబిందువులునగు మిమ్ములనీజాంగల ప్రదేశంబునఁ గాంచితిని. మిమ్ములఁ బూజింపఁదలంచితిఁ గావున మీయభీష్టముం జెప్పవలయునని కర్కటి పలుకఁగా నారాజశిఖామణి యిట్లనియె. ఓరక్షఃకులవనమంజరీ! యింక నెన్నఁడును నీవు ప్రాణులను హింసింపకుండ నుండుటయే నాకభీష్టము కావున నిన్నీ వరమును గోరుచున్నానని రాజు పల్కఁగా నాకర్కటి యిట్లనియెను. ఓరాజశేఖరా! నీ కోరికప్రకారమంగీకరించితిని గావున నిఁక నిటమీఁద నెవ్వనిని నేఁకమాత్రంబును హింసింపను. సత్యం

బని యాదైత్యాంగనవచింపగా నారాజేంద్రుండిట్లనియె. పరదేహమేముఖ్యజీవనముగాఁగల యో
పంకజనయనా! నాయిష్టప్రకారము జీవహింసనుమానితివేని నీజీవనోపాయమేమో చెప్పుమనిరాజు
పల్కఁగానారక్కసి యిట్లనియె. ఓరాజా! మున్ను నేను బహుకాలముసమాధినిష్ఠనుండి యిప్పుడే
బహిర్దృష్టినొందితినిగావున భోజనమందువాంఛ బొడమినది. ఐనప్పటికిదానిని లేశమైనను లెక్కిం
పను. మునుపటిహిమగిరి శిఖరంబున కిప్పుడేచని యందమృతమయధారణ నాశ్రయించి మునుపటివ
లె పరమాత్మధ్యానంబుచే నిశ్చలమానసినై జీవముతోఁగూడిన బొమ్మకైవడిసుఖంబుగా నిచ్చయున్నం
తవరకునుండి కొంతకాలమేగినపిమ్మట శరీరమును బరిత్యజించుట నాఅభిప్రాయముగనున్నది. కావున
శరీరపతన పర్యంతము నంతటనుబరిపూర్ణమైన పరమాత్మను నిరంతరమును జూచుచున్నందున నీలో
గానాచేఁబరప్రాణంబులు హింసింపఁబడవని యిట్లుపరస్పరమును స్నేహయుక్తంబుగా సంభాషించి
యారాజమంత్రులనువిడిచి యాకర్కటిచననుద్యోగించు సమయంబున నతిముదంబుతో నారాజిట్ల
నియె. ఓకళ్యాణీ! మనయందుఁగల్గిన ప్రణయసౌహార్దంబును ఘనతనొందింప వలయునుగాని వ్యర్థ
ముసేయఁదగదు. సుజనులదర్శనంబు వలననే సౌహార్దంబు వృద్ధినొందు చున్నది. కావుననీవునూ
త్నంబును, సుందరంబును, సౌభాగ్య యుక్తంబునునగు నాకారంబుఁదాల్చి మాపట్టణమునకువచ్చి
యచ్చటసుఖంబుగానుండుమని రాజువల్కఁగా నాకర్కటిమరలనిట్లనియె. ఓమహాత్మా! సుందర
మైనస్త్రీరూపంబునుదాల్చిన నాకుమృదువైనశాల్యోదనాదులతోఁగూడిన భోజనమునొసంగఁగలవు
గాని రాక్షసీరూపమునుధరించియున్న నన్ను నట్టియేయన్నములచే సంతృప్తినొందించఁగలవు. పూ
ర్వసిద్ధమైనస్వభావము శరీరమున్నంతవరకును నివర్తించదు. కావునమాంసాదులతోఁగూడిన రాక్ష
సాన్నమే నాకుఁదృప్తికరంబగు చున్నది. కానిసామాన్యజనుల కుచితమైన మృదులాన్నము నాకెం
తమాత్రము తృప్తికరము కాదని కర్కటి పలుకఁగా నారాజిట్లనియె. ఓసుందరీ! హేమదామపరి
శోభితమైన స్త్రీరూపముందాల్చి మదీయమందిరంబున గురుతర సౌఖ్యంబుల నొందుచుఁగొన్ని దినం
బులున్నపిమ్మట వధింపఁదగిన చోరాదులను వివిధదుష్టవన్యమృగంబులను శతసహస్రంబులకొలఁ
దిగా మండలంబులవలనంరప్పించి నీకుచితంబైన భోజనంబొసంగెద. అటుపైని కాంతారూపమును
బరిత్యజించియాజంతువులనన్నిఁటిని నీనివాసంబునకుఁ గొనిపోయి యచ్చటయథేచ్ఛముగా భక్షింపు
ము. మొండగుతిండిపోతుల కేకాంతభోజనముసుఖంబుగానుండును గావనట్లుతృప్తిఁబొంది యించు
కసేపునిద్రించి పిమ్మటసమాధినొంది యనంతరంబున నిప్పటివలెనీచ్చటికివచ్చి వధింపఁదగిన జంతువుల
ను సారెసారెకుఁ గొనిపోవుచుండుము. ఇట్లుస్వధర్మముచేఁ జేసినహింసయు నధికమైనదయతో స
మానమేయగుచున్నది. కానియిందువలన ధర్మహానికరమైన దోషము సంభవించదు. కాఁబట్టియెల్ల
ప్పుడునిట్లుచరింపవలయు. ఎట్టిదుష్టులకైనను పుట్టినస్నేహమునివర్తించదు కావననీవుసమాధివిరమమం
గు తప్పకుండయిచ్చటికి వచ్చుచుండవలయునని రాజుపల్కఁగా రక్కసియిట్లనియె. మహాస్నేహి
తుఁడవైన యోమహారాజా! సౌహార్దంబుచేఁ బ్రవర్తించుచున్న స్నేహితునివాక్యము నెవరంగీకరింప
రు? నీచేసుక్తంబగు వాక్యముబహు యుక్తంబుగా నున్నది. కావున నాప్రకారము తప్పకుండచే
యుచున్నానని పల్కి యారక్కసియతిసుందరగాత్రియగుచు నారాజమంత్రులంజూచియింక వెళ్లుద
మురమ్మనిపల్కి యారాత్రివేళవారు ముందునడుచుచుండఁగా వారిననుసరించి నడుచుచు సుందరంబ
గు రాజమందిరంబుఁబ్రవేశించి యచ్చటనారాత్రివెళ్లించి ప్రాతఃకాలమందంతః పురమందారక్క

సించుండఁగా నారాజకుమారులు కృతరాజ్యతంత్రులగుచుండిరి. అనంతరంబున నారాజు తనరాజ్యమండలంబునుండి మూఁడువేల వన్యమృగంబులం దెప్పించి యారక్కసికొసంగఁగా నదినిశీథయందు ఉగ్రమైన రాక్షసీరూపంబుఁదాల్చి తనభుజమండలంబున నామృగతండంబుల నిమిడ్చి రాజాజ్ఞచే హిమగిరిశిఖరంబునకరిగి యామృగనికరంబులను భక్షించి కొంతకాలము సమాధినిష్ఠనుండి తిరుగ రాజు ఏలన వన్యమృగంబులం గ్రహింపుచు సుఖంబుగా నుండెనని వసిష్ఠమహామునిపల్కి శ్రీరామచంద్రునితో మఱలనిట్లనియె.

ఇది శ్రీదూర్వాసాన్వయ సారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్రరత్నసదృశ
శ్రీసుందరరామశాస్త్రి నాప్త్రి, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయణ
వచనకావ్యంబున నుత్పత్తిప్రకరణంబునఁ గర్కట్యుపాఖ్యానంబను
సప్తమసర్గము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఐందవోపాఖ్యానము.

మున్ను కర్కట్యుపాఖ్యానంబున పరిదృశ్యమానమైన యీప్రపంచమంతయు బ్రహ్మంబేయని బ్రహ్మసృష్టిప్రతిపాదింపఁబడియెను. ఇప్పుడైందవోపాఖ్యానంబున నాయర్థము నేసాధించుటకై యీప్రపంచసృష్టి మనోమయంబని చెప్పనుద్యోగించి యందుఁ బూర్వోపాఖ్యానంబు నుపసంహరింపుచు నుపాఖ్యానాంతరము నారంభింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! సూచీవృత్తాంతముఁ జెప్పిన కారణంబుచే నీసర్వంబును నీకుఁ జెప్పఁబడియె. పరంబును సత్యంబును విశుద్ధంబునునగు నాత్మయే యున్నదికావున నీసంసారదృష్టులన్నియు నాయాత్మకన్న నన్యంబులుగావు. మనంబే యీసర్వప్రపంచస్వరూపంబై సృష్టులందు నాకాశవాయ్వగ్ని జలభూమ్యాదిరూపంబుగాఁ బ్రకాశించుచున్నది. ఈయర్థమందు నేయుపాఖ్యానంబువలన నీజగంబంతయు మనోరూపమైన చిచ్ఛక్తియొక్క విలాసమాత్రముగా నిశ్చయింపఁగలవో యట్టి శ్రవణభూషణంబు ననిందితంబునునగు నైందవోపాఖ్యానంబుఁ జెప్పెద నాకర్ణింపుము. మఱియుఁ జిత్తమనెడి బాలకుండు స్వభావంబుచే వివేకశూన్యుండగుటవలన బోధింపఁబడనిచో మిథ్యాస్వరూపమైన జగంబనెడి యక్షుని జూచుచున్నాఁడు. బోధింపఁబడినచోఁ దన్ను సర్వోత్కృష్టమైనట్టియు, నిర్బాధకంబైనట్టియు స్వరూపము గలవానినిగాఁ జూచుచున్నాఁడు. మఱియుఁ జిత్తమే రాగాదిక్లేశములచే దూషింపఁబడినట్టాయెనా యది యే బంధహేతువైన ఘోరసంసారమగుచున్నది. ఆచిత్తమే యారాగాదులచే విడువఁబడినట్టులైన సంసారనాశకరంబైన మోక్షంబునకే హేతువగుచున్నది. అనఁగాఁ గామక్రోధాదివికారంబులుగల చిత్తము బంధంబునకు నట్టివికారంబులు లేని చిత్తము మోక్షంబునకును హేతువగుచున్నదని తాత్పర్యము. భగవంతుఁడైన యాబ్రహ్మదేవుండొకప్పుడు దినాంతంబున సృష్టివ్యాపారము చాలించియే కాగ్రచిత్తుఁడై నిద్రించి యారాత్రి వెళ్ళించి తెల్లవారుసమయమున మేలుకని సంధ్యాదికృత్యంబులు సల్పి మరల ప్రజలను సృజించుట కాలోచించుచు విస్తారమైన యాకాశమునందు తనదృష్టులను బ్రసరింపఁజేయుచుండఁగా నచ్చట మహారంభములుగల్గినట్టియు దనసృష్టికన్న వేఱుగానున్నట్టియు నవర్ణనీయంబుగాఁ బ్రకాశించుచున్న సర్గంబులను నిర్మలమైన తనమనోదృష్టిచేఁ గాంచి మిక్కిలి యాశ్చర్యంబునొంది యిట్టియే తీరుగాఁ గల్గెనని చిరకాలమాలోచించి పిమ్మట నాజగజ్జాలమునుండి యొక సూ

ర్యుని రావించి గారవించి యో భగవంత! నీ వెవ్వండవు? ఈజగజ్జాలం బెట్లుగల్గెను ఇదియంతయు నీ
వెఱింగితి వేని నాకొఱకుం దెలుపవలయు నని యాబ్రహ్మదేవుం డడుగంగా నాభానుండు భక్తినమ్రుండై
యావిధికి యథావిధిగా నమస్కరించి కృతాంజలియై వినయముగా నిట్లనియె. ఓజగదీశ్వర! దేవదేవ!
యీ విశ్వప్రపంచమున కెల్ల నెల్లపుడు నీవే కారణమై యుండియు నెఱుంగనట్టుగా నన్నేల యడిగె
దవు? స్వర్భువనాధినాథ! అట్లుగాక యర్భకుండనైన నావాక్య సందర్భమునందు నీకు వినవేడుక
గల్గి యడిగితి వేని నా యుత్పత్తిక్రమం బంతయు విన్నవించెద నాకర్ణింపుము. అతిభాసురంబైన
కైలాసప్రాంతమున నున్న జంబూద్వీపము యొక్క కోణమందు సృష్టిశేషపరివర్తకులైన నీపుత్రులైన భృగు
పులస్త్యాది నవబ్రహ్మల చేతను గల్పింపంబడినట్టియు సకలశ్రీమందిరంబును మందసుఖసుందరంబు నగు
సువర్ణజటియ నెడి యొక మండలంబు కలదు. అందు బ్రహ్మవిత్తముండును ధర్మాత్ముండును గశ్యప
వంశ్యుండును నగు నిందునామకుండైన యొక బ్రాహ్మణుండు గలండు. అతనికి పతిభక్తియుక్తయు నత్యం
తానురక్తయు నగు నొక భామిని భార్యయై యుండె. మరుభూమియందు వృక్షంబులు వలె నతనికా
సతియందు సుతులు గల్గరైరి. అందువలన నాసతిపతులతిఖిన్నమానసులై సుతులకొఱకు తపమాచరిం
చుటకై కైలాసపర్వతశిఖర మధిష్ఠించి యచ్చట భూతసంఘంబులచే నావరింపంబడినట్టియు, సకలజం
తుజాలంబులతో శూన్యంబైన యొక వనంబునం దరుమూలవాసులై శుచివ్రతపరాయణులై జలాహారు
లై ఘోరమైన తపస్సును జేయుచుండంగా నందువలనం జంద్రకళాధరుండగు హరుండు సంతుష్టాంతరం
గుండగుచు నతని డరికరిగి యో బ్రాహ్మణోత్తమా! నీతపస్సువలన సంతసించితిని. కావున నీకిష్టమైన
వరమును గోరుమని పల్కంగా నా బ్రాహ్మణుండతిముదంబంది యో దేవదేవేశ! భగవంత! యెందు
వలనం దిరుగ శోకము బొందింపదో యట్టి భవ్యులును, మహాధీమంతులు నగు పదిమంది పుత్రులు గలుగవలయు
నని కోఱగా నట్లగు గాతమని యానతిచ్చి యీశ్వరుం డంతర్హితుండయ్యె. అంత నాదంపతులభీష్టవరం
బునొంది యతిసంతుష్టులై గృహంబునకేగిరి. పిమ్మట కొంతకాలంబునకుం గ్రమంబుగాం బదుగురు
పుత్రులు కల్గిరి. పిదప నాబాలురు వృద్ధిం బొంది యౌవనవంతులై యుండంగాం గొంతకాలంబునకు గతి
కోవిదులైన యాదంపతులు తనువులు విడిచి తమగతులనుం బొందిరి. పిదప నాపదుగురు పితృవియోగంబు
వలన నతిదుఃఖితులై గృహమును బాసి కైలాసకందరంబునొంది యందొక్కచో నందఱుం గూర్చుండి
విచారింపుచు నీజగంబులయం దేదిదుఃఖహరంబనియు, నేది శ్రేయస్కరంబనియుం దలపోయుచుండి
ఎట్లనిన ఈయెడల నైశ్వర్యము మంచిదనియు, నీసాధారణజనైశ్వర్యం బెంతటిది ఇంతకన్న సా
మంతుండే మహైశ్వర్యుండనియు, సామంతుని సంపద యెంతటిది ఇంతకన్న రాజే మహైశ్వర్యుల
నియు నీరాజుల సంపదలెంతటివి ఇంతకన్న సకలభూమండలాధిపతియగు సమ్రాట్టు మహైశ్వ
ర్యుండనియు, నీసామ్రాజ్యపద మెంతటిది ఇంతకన్న ఇంద్రుండే మహైశ్వర్యుండనియు, నీయిం
ద్రత్వము బ్రహ్మదేవునికొక ముహూర్తమాత్రంబగుచున్నది కావున నీమహేంద్రసంపద యెంతటిది
ఇంతకన్న బ్రహ్మకల్పపర్యంతంబు నేదినశించదో యదియే మంచిదనియు దమ్ములందఱు తలపోయు
చుండంగా జ్యేష్ఠభ్రాత యిట్లనియె. ఓ తమ్ములారా! సకలైశ్వర్యములలోను బ్రహ్మకల్పపర్యంత
మేది నశించదో యదియె మంచిది కావున వీనినన్నిటికన్న బ్రహ్మత్వమే మంచిది కాని తదితరంబైనదేది
యు మంచిది కాదని పల్కంగా దమ్ములిట్లనిరి. ఓ తండ్రీ! నీవు పల్కిన వాక్యమే యుక్తంబుగా ను
న్నది. కావున సకలదుఃఖంబులను బోగొట్టునట్టి బ్రహ్మత్వము నొందించుటకు నీవె మాదిక్కు కావున

దయాంతరఁగమున శాశ్వతతమమగునట్టి బ్రహ్మత్వము నొందునట్లు మమ్మనుశిక్షింపుమని యీరీతి వినయమున విన్నవింపఁగా జ్యేష్ఠభ్రాత యిట్లనియె. ఓ సోదరులార! పద్మాసనంబున గూరుచున్న యా బ్రహ్మదేవుఁడే నేననియు సృష్టిలయములు నేనే చేయుచున్నాననియు నెల్లప్పుడు నుల్లంబునఁ జిరకాలము ధ్యానింపుచుండవలయునని యన్న పలుకఁగా దమ్ములందఱు సమ్మతించి యిదియే మాకంగీకారమని పల్కిరి. పిమ్మట వారందఱును ధ్యానాధీనమానసులై చిత్రలిఖిత పత్రములరీతిగా నుండి మనంబుచే నేనే బ్రహ్మననియు సృజించుచున్నాఁడననియు, కర్తను, భోక్తను, నిఖిలలోకేశ్వరుండననియు, నింద్రాదిలోకపాలకుల లోకంబులతోఁ గూడ నీ చతుర్దశభువనంబులును నాచే సృజింపఁబడినవనియు నా భువనంబులయందు నేనంతర్యామినై యున్నాననియు, నిట్లు పదిమందియు ధ్యానించుచుఁ బృథఙ్మై నబ్రహ్మన నెడి భావనగలవారగుటవలనఁ బూర్వభావనవలనఁ బుట్టిన మనుపటితనువులను మఱచియుండఁగా నవియన్నియు వాతాతపవర్షంబులచే శుష్కించి కొంతకాలంబునకు జీర్ణపర్ణంబులవలె రాలిపోగా నట్టి బ్రహ్మభావనయొక్క పరిపాకవశంబున వారలందఱును బ్రహ్మత్వంబు నొందిరి. అనఁగా వారు పదిమందియు బ్రహ్మలై జగత్సృష్టిఁ గావించిరని తాత్పర్యము. కావున వారి ప్రతిభాసమహిమచేతనే యీ పదిసర్గంబులు మానసాకాశంబునఁ బ్రకాశించుచున్నవి. అట్టి పదిసృష్టులలోను నేనొక సృష్టిలోనున్న భానుండనని పల్కి యా బ్రహ్మదేవునకు భాస్కరుండు ప్రదక్షిణనమస్కారములు గావించి యాయన యనుమతిని తనమందిరంబున కరిగె, పిమ్మట నా బ్రహ్మయు నత్యాశ్చర్యంబు నొంది స్వవ్యాపారపరుండయ్యెనని పల్కి తిరుగ శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఇతిశ్రీమూర్వ్యాపస్త్వయ సారసమిత్రి శ్రీవేంకట నారాయణశాస్త్రి పుత్రరత్న
శ్రీసుందర రామశాస్త్రి భ్రాతృ, సూర్యనారాయణ సోమయాజి నామకే
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠ రామాయణ
వచనకావ్యంబున నుత్పత్తిప్రకరణమున నైందవోపాఖ్యానంబను
నెనిమిదవసర్గము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

కృత్రిమేంద్రోపాఖ్యానము.

మున్నైందవోపాఖ్యానంబునఁ బ్రపంచమునకు మనోమయత్వంబు చెప్పఁబడియె. ఇప్పుడీ కృత్రిమేంద్రోపాఖ్యానంబున బాహ్యేంద్రియవ్యాపారముకన్న మనోవ్యాపారంబునకే ప్రాబల్యంబును జెప్పఁగలవాఁడై శ్రీవసిష్ఠుఁడిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! మనస్సే సకలజగంబులకును గర్తయు బురుషుఁడును గావున నేపట్లనైనను మనస్సుచేఁ జేయఁబడిన కార్యమే చేయఁబడినదిగాని మనస్సు వినాగా నొక్క శరీరముచేఁ జేయఁబడిన కార్యము చేయఁబడినది కాదు. ఎందువలననంటే సామాన్యబ్రాహ్మణులగు నైందవులు తాము బ్రహ్మలమన్న నిరంతర భావనచేతనే గదా బ్రహ్మలై సృష్టికార్యమును గావించిరి. కావున మనస్సుయొక్క సామర్థ్యమునఁ జూడుము. దేహము మనస్సుచే భావింపఁబడినదే గదా దేహత్వంబు నొందెను. కావునట్టి దేహభావనచే విడువఁబడినట్టాయెనా దేహధర్మంబులచే బాధింపఁబడదు. అనఁగా దేహమున్నదన్న భావన లేనిచో దేహధర్మములైన సుఖదుఃఖములచే బాధింపఁబడదని తాత్పర్యము. అట్లుగావున యోగి యంతర్ముఖుఁడై గా దేహము తానన్న భావనను విడిచి యాత్మ తానన్న భావనగలవాఁడగుటచే దేహసంబంధమైన సుఖదుఃఖంబులను జెలిసికొనఁడు. ఈ యర్థము దహల్యతోఁగూడిన యింద్రునియొక్క వృత్తాంతమే నిదర్శనంబని వసిష్ఠమహా

మునిపల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె ఓభగవంత! మీచేఁ జెప్పఁబడినయింద్రుఁడెవ్వఁడు? అహల్య యెవతె? వారలవృత్తాంతంబుఁ దెలియువినవేడుక కల్గుచున్నది గావున సవిస్తరంబుగా నానతీయవలయు నని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! మున్ను మగధదేశంబున సకలధర్మంబుల చేతను రెండవయింద్రద్యుమ్నుఁడనఁదగిన యింద్రద్యుమ్నుఁడనెడి యొక మహారాజు గలఁడు. ఆతనికి పద్మపత్రంబులతో సమానమైన నేత్రంబులు గల్గినట్టియుఁ జంద్రబింబమువంటి ముఖము గల యహల్యయను పేరుగల లలనామణి చంద్రునకు రోహిణీదేవివలె భార్యయైయుండె. అతనిపట్టణంబున నింద్రుఁడను పేరుగల్గినట్టియు విటులకెల్ల నాయకుఁడైనట్టియు నగర స్త్రీలకు మనోహరుఁడైనట్టియు సుందరతరుడైన యొక విటుండు గలడు. ఆరాజభార్యయైన యహల్య పురాణమందుఁ జెప్పఁబడిన యింద్రునకు నహల్యకును జరిగినవృత్తాంతంబును విని యింద్రుఁడను పేరుగల యాజారునియందతిప్రీతి గలదై వానిని బొందినదాయెను. పిమ్మట వారలతిప్రేమచే సిగ్గువిడిచి నిరావరణముగా నొకరినొకరు చూచుట మొదలైన వికారచేష్టలు గల్గియుండఁగా నారాజా వికారంబులం దెలిసికొని వారలదరికిఁ గి పరస్పరము నత్యాసక్తచిత్తులై యుండుటం గాంచి వారలపరస్పర గాఢానురాగమును బోఁగొట్టఁదగిన భేదోపాయంబులచే బహురీతులుగా శాసించెను. మఱియు నా దురాత్ములను నీళ్లలోఁ ద్రోఁచినప్పటికి నెంతమాత్రంబును ఖేదంబునొందక మోదంబునొందుచుండిరి. ఏనుఁగుకాళ్లకుఁ గట్టించి మట్టించినప్పటికి నించుకంతైనను శ్రమనొందరైరి. కొరడాలచేఁ గొట్టించినప్పటికి నెంతమాత్రము దుఃఖం చరైరి అగ్నిజ్వాలలచే దహించినప్పటికిని మంచుజల్లినట్టుగా నంతసింపుచుండిరి గాని యిసుమంతైనను సంతాపమొందరైరి. ఇట్లనేకరీతులుగా శిక్షించి విసికి పిమ్మట నారాజు వారలరావించి యో దురాత్ములారా! మిమ్ములనడగడుగున నగడుబాములనొందించినప్పటికి నెంతమాత్రము ఖేదమొందకుండ యిట్లుండుటకేమి కారణంబనియడుగఁగా నారాజత్యాశ్చర్యమొందేటట్టుగా వారలామోదమొందుచునిట్లనిరి. ఓరాజేంద్రా! యొకరిముఖకాంతి నొకరు జూచుచు మదిలోఁ దలంచుచునన్యోన్యంబు నుదన్మయత్వంబునొందుటచే దేహంబులు మఱచియున్నందున నిప్పుడు మా దేహంబులు ముక్కముక్కలుగాక త్రించినప్పటికి నెంతమాత్రము ఖేదమునొందము. ఇష్టమైన యేవస్తువునైనను చిరకాలము భావించుటవలన దానియందు స్థిరమై ధైర్యయుక్తమైన మనస్సును సుఖదుఃఖహేతువులగు దేహసంబంధమైన ప్రియాప్రియ రూపక్రియలు భావింపఁజాలవు. మఱియు సుతీవ్రమైన వేగముగల మనస్సుచే నే వస్తువు భావింపఁబడుచున్నదో పురుషుండా వస్తువునే చలించకుండ చూచుచున్నాఁడు. కాని శరీరసంబంధమైన చేష్టలఁ జూడఁడు. ఓరాజేంద్ర! తీవ్రవేగంబులోఁ గూడిన మనస్సునే క్రియలైన నేను నిశాపాదులైన నెంతమాత్రము చలింపఁజేయఁ జాలవు. మఱియు నొక్క కార్యంబునందు స్థిరంబుగానున్న ధీమని చిత్తము మేరుపర్వతము నాఱువజ్రాయుధంబులచే నొక్కమాఱు కొట్టఁబడినప్పటికి నెట్లు చలించదో ఎటువంటి క్రియలచే బాధింపబడినప్పటికి నట్టుగానే చలించదు. ఓరాజేంద్ర! యీశరీరశకలంబులు వ్యర్థంబుగాఁ బుట్టినవి. వీనియందు చిత్తమే కారణమైనదిగదా అట్లు కావున సకలమైనవృక్షలతాదులయొక్క వివిధరసంబులయందు నుదకమెట్లు ముఖ్యరసంబుగా నుండునో యట్టుగానే శరీరంబులయందును చిత్తమే ముఖ్యశరీరంబని యెఱుంగుము. మఱియు నీదేహము నశించినప్పటికి చిత్తము స్వప్నమందు క్రొత్త క్రొత్తగానున్న శరీరసమూహంబుల నెట్లు కల్పించుచున్నదో, అట్లుగానే యనేకవిధంబులైన శరీరంబులను గల్పించుచున్నది. అట్టిచిత్తంబు నశించెనేని యీశరీరం

భేమియును జేయఁజాలదు. కావున నా చిత్తరత్నంబును బాలింపుమా. అని యిట్లాయహల్యాకృత్రిమేంద్రులు పల్కఁగా నా యింద్రద్యుమ్న మహారాజు పార్శ్వమందున్న భరతుఁడను మునీంద్రుని భక్తియుక్తుఁడై చూచి యో భగవంతా! సర్వధర్మజ్ఞ! కామాంధులై యున్నప్పటికి వీరలవాక్యంబులు పరమార్థరసంబును స్పృశించుచున్నవి. కావున మనోహరంబుగా నున్నవి. వీరలను లేశమైనను ఉప్పకుండ యథావిధిగా శిక్షించితిని. కావున నింక వీరల నీ దేశమునుండి వెళ్ళఁగొట్టెదనని పల్కి యట్లు కావించెను.

ఇది శ్రీదూర్వాసాన్వయ పారసమిత్రి శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్రి తత్పదభక్త
శ్రీసుందర రామశాస్త్రిభ్రాత్రి, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయ
ణవచనకావ్యంబునను ఉత్పత్తిప్రకరణంబునఁ గృత్రిమేంద్రోపాఖ్యా
నంబను తొమ్మిదవసర్గము సంపూర్ణము. శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

చిత్తోపాఖ్యానము

మున్ను కృత్రిమేంద్రోపాఖ్యానంబున మనోవ్యాపారంబే ప్రధానంబగుటవలన నదియే సుఖదుఃఖభోగాయతనంబగుటవలనను ముఖ్యశరీరంబని చెప్పఁబడియె. ఇప్పుడా మనశ్శరీరముయొక్క స్వరూపనిరూపణముకొఱకు చిత్తోపాఖ్యానంబారంభింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! యిప్పుడాఖ్యానలీలచే నిది నీకుఁ జెప్పఁబడుచున్నది. ఈ జగంబునం గలసకలశరీరధారులును రెండుశరీరంబులుగలవారు. అందులో నొక శరీరమతిశీఘ్రకారియును నతిచంచలంబును రెండవశరీరంబే పనియును జేయఁజాలనదియు రక్తమాంసాదివికారంబై మంటిపెంటవలె కంటఁబడునదియు నని వసిష్ఠమహామునిపలుకఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. ఓ మునిశ్రేష్ఠా! జడంబు నాకారశూన్యంబునైన యా మనశ్శరీరముయొక్క రూఢమైన సంకల్పముగల స్వరూపంబును సవిస్తరంబుగా నానతియ్యఁడని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

మనస్స్వరూపము.

ఓ శ్రీరామచంద్రా! మనస్సనేది యేదియు వేఱులేదు. అనంతమైనట్టియు, సర్వశక్తులుగల్గినట్టియు, సర్వోత్కృష్టమైన యాత్మతత్త్వముయొక్క సంకల్పముతోఁ గూడిన స్వరూపంబేదిగలదో యదియే మనస్సని చెప్పఁబడుచున్నది. అనఁగా నాత్మ సకలశక్తులు గలదగుటవలన నందు సంకల్పశక్తితోఁ గూడిన పరమాత్మస్వరూపమే మనస్సని తాత్పర్యము. మఱియును జేతనాచేతనంబులయొక్క మధ్యమందున్నరులయొక్క భావము విడి యే పదార్థము కలనోన్ముఖత్వంబనఁగా సంకల్పోన్ముఖత్వంబును బొందినదై చలించుచున్నదో యది యే మనస్స్వరూపంబని యెఱుంగుము. అనఁగా జడంబును జేతనంబునగు నరుల భావంబు విడి యే పదార్థము సంకల్పంబు గల్గి చలించుచున్నదో యదియే మనంబని తాత్పర్యము. మనస్సు దేనివలనఁ బుట్టినను ఎట్టిరూపము గలదైనను దాని కారణవిచారణవలన నేమి కార్యము? దాని నెల్లప్పుడు నాత్మయందును మోక్షోపాయంబులయందును గూర్చుటవలన మోక్షరూపమైన కార్యము కల్గుచున్నది కావున నట్లు కావింపుము.

చిత్తాఖ్యానము.

మున్ను బ్రహ్మచే నాకొఱకు చెప్పఁబడిన చిత్తాఖ్యానమును జెప్పెద నాకర్ణింపుము. దేనియొ

ప్రక్కయొక కోణమమాత్రమె నూఱుయోజనములపరిమాణము గల్గియున్నదో యట్టివిస్తారముగల్గినట్టియు, శూన్యమైనట్టియు, శాంతమైనట్టియు, బహుభయంకరంబైన యొక మహారణ్యముకలదు. అట్లుగానీయరణ్యాదులయొక్క వాస్తవార్థము ముందు జెప్పఁబడుచున్నది. ఇట్టియరణ్యంబునందు వేలకొలఁదిబాహువులును నేత్రంబులును గల్గినట్టియు, భయంకరమైనట్టియు, విస్తారమైనయాకారముగల్గినట్టియు, వ్యాకులచిత్తుఁడైన యొకపురుషుండుకలఁడు. అతండుతనవేయిబాహువుల చేతను వేయిముద్గరముల్ధరించి తనవీపుమీఁద తానేమోదుకొని పరుగెత్తుచుఁదిరిగి గట్టిగాఁగొట్టుకొనుచుఁదనవలనఁదానే భయపడుచు నూఱుయోజనంబుల పర్యంతము పఱుగెత్తుచుఁదిరుగతనకు తానే ప్రహరించుకొనుచు దూరంబుగానంతట దిరుగుచు మొఱ్ఱలిడుచు శిథిలమైనకరచరణాద్యవయవంబులుగల్గి మిక్కిలిశ్రమగలవాఁడై పరవశమందియుండుఁడై కృష్ణపక్షపురాత్రియందైన యంధకారంబుచేనావరింపఁబడిన యాకాశంబువలె భయంకరంబైన చీఁకటి నూతిలోఁబడి చాలాకాలమందుండి యచ్చటనుండిపైకివచ్చి తిరుగపరిఘముల చేఁదనకుతానే మోదుకొని మొఱలిడుచు నలుదిశలకుఁబఱుగులిడుచు దావాగ్నిలో మిడతపడినట్టుగా కంటకావృతంబగు కరంజవనమునుజొచ్చి యచ్చటక్షణమాత్రముండి యచ్చటినుండి బయలువెడలి తిరుగపరిఘములచేఁదననుతానేప్రహరించుకొనుచు బహుదూరముపరుగెత్తుచుఁజంద్రకిరణంబులచేఁబ్రకాశించుచున్న యొకకదళీవనమునుజొచ్చి వెడనవ్వు నవ్వుచువ మొప్పఁగానందు క్షణమాత్రముండి యచ్చటనుండిబయలుదేరి తన్నుతా నేతాడించుకొనుచునంధునివలె నాయంధకూపంబునఁగూలి యచ్చటినుండివచ్చి కదళీవనమునుజొచ్చి దానినిబాహికరంజవనముఁబ్రవేశించి దానినివిడిచితన్నుతానేబాదుకొనుచు నిట్లుతిరుగుచుండగా నేనుజాలిపడియతనిబలవంతముగాముహూర్తమాత్రమునిలిపినీవెవ్వఁడవు ? ఎందుకిట్లు సేయుచున్నావు ? ఇచ్చటనీమనోభీష్టమేమి ? వ్యర్థముగానిట్లుమోహమెందుకుబొందుచున్నావు ? అని నేనుప్రశ్న చేయఁగా నవ్వాపురుషుండుచూచి యోమునివర ! నేనెవ్వఁడనుగానించుకంతైన నేమియునుజేయలేదు. నిన్నుఁజూచినంతమాత్రముననే నాయవయవంబులుపటుత్వంబుదప్పి తునియలైపడిపోవుచున్నవి. నీవలననీట్లుభగ్నుండనైతిని కావుననిజముగానీవేనాశత్రువుఁడవు నీదృష్టిప్రసారముచేతనే శోకంబుకొఱకునసుఖంబుకొఱకును నష్టుండనైతినని పల్కుచుచికిలంబులైన తనయంగంబులంజూచి వర్షాకాలమేఘంబుయొక్కయుఱుముపలెఘోరమైనధ్వనిగల్గునట్లుగా రోదనముఁజేసి యంతలోరోదనముచాలించి …పైన తనయంగంబులంజూచి యట్టహాసముచేసిపిమ్మట నాయెదుట నేతనయంగంబులంగ్రమముగా …చెను. మొట్టమొదటశిరంబును, వెంట నేబాహువులును, పిమ్మటవక్షంబును, పిదపయుదరంబును, నడుమైనికటిభాగంబును, అనంతరంబున తొడలును, పిక్కలును, పాదంబులును, బడమింపజేను. ఇట్లెల్లంగున ధరణింగూలిన తనయంగంబులనంతటను జిమ్మివేసియుతండతిముదంబున నియతిశక్తిచే నెచటికోఁబోవనుద్దేశించెను. అంతటమఱియొకచోట నాపురుషునివలెతన్నుతాను తాడించుకొనుచు నల్యాకులతచేఁదిరుగుచున్న మఱియొకపురుషునిఁగనుంగొని మునుపటివలెనతనింబిలిచిపరిపరివిధంబులనడుగఁగా మునుపటివానివలె నేడ్చుచు నవ్వుచుఁదనయంగంబులం ధరణింద్రోచి యుద్భూతుఁడై యచ్చటికో పోయెను. మఱియొకప్రదేశంబున పూర్వమువలెఁదన్నుతాను ప్రహరించుకొనుచు విహరించుచున్నమఱియొకపురుషుండంధునివలెఁబరుగెత్తుచునంధకూపంబులోఁబడఁగా నేనచ్చట నేయుండి చిరకాలము చూచితినిగాని యాతఁడుండెప్పటికిని పైకిరాడాయెను. అంతటను

తియొక్కఁడునలుదిశలకుఁ బరుగులిడుచుండఁగా మునుపటిలాగునే వానినినిల్పియడుగఁగా వాఁడుమతి నన్నెఱుంగకయో దుష్టద్విజా నీవిచ్చటనుండక లేచిపొమ్మని తనవ్యాపారంబునందేయుండెను. ఇట్లరణ్యంబున మున్ను తెల్పినవడకలుగల నరులనేకులుగాఁ దిరుగుచుండిరి. ఇప్పటికినాయడవి యప్పటివలెనున్నది. అదిమిక్కిలిభయంకరంబై వివిధకంటకంబులచేతను వ్యాప్తంబైదట్టమైనతమస్సిచే వ్యాప్తంబైయున్నప్పటికినాత్మతత్త్వావబోధము కల్గినట్టియుఁ, నందువిశ్రాంతిసుఖంబు నొందినవారలచేఁ బుష్పవాటికవలె సేవింపఁబడుచున్నది. అనియిట్లువసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓమహాత్మా! ఆయరణ్యమెచ్చటనున్నది? ఆపురుషులెవరు? వారేమిసేయఁగలవారైయచ్చటనుండిరి; ఇదియంతయువివరంబుగా నానతీయవలయునని వేఁడగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! అదియడవికాదు. దూరమునగనుండలేదు. విస్తారమైనకోటరంబుచేవ్యాప్తమైనట్టియుఁ, గంభీరమైనయీసంసారపదవిగలదోయదియేశూన్యవికారంబులచేవ్యాప్తమైనయరణ్యముగాగ్రహింపుము. అచ్చటసంచరించుచున్న మహాకారముగలపురుషులే మిక్కుటమైన సంసారదుఃఖమునందుమునిఁగియున్న మనంబులనియెఱుంగుము. ఆమనంబులుకొన్నివివేకరూపమైన నాచేబోధింపఁబడుటవలనఁ బరిపక్వంబులైవిశుద్ధంబులై వివేకరూపమైననాప్రసాదంబువలనమత్కృష్టంబైన బోధనుజెంది యప్పుడే యుపదేశంబును బొందినవారైయెను. పరిపక్వంబులుగాని కొన్ని మనంబులునన్ను వివేకునిగాఁ దెలిసికొనలేక మోహావశంబునన్నుఁదిరస్కరించుటవలన నంధకూపంబులలోనేపడుచున్నవి. ఆయంధకూపంబులే దుఃఖకరంబులగుటవలన నరకంబులనియుఁగదలీవనంబేమిక్కిలిసుఖకరంబగుటవలన స్వర్గంబనియుఁగరంజవనమే నీడచేతను ముండ్లచేతను సుఖదుఃఖప్రదంబగుటవలన మనుష్యలోకంబనియు నెఱుంగుము అంధకూపంబులోఁబడిమునిఁగిపైకిరాకుండనున్న మనంబులుఘోరపాపంబులగుటచే నిరంతరంబునునరకంబులయందే యున్నవనితాత్పర్యము. కరంజవనము మనుష్యలోకమన్న మాటస్పష్టంబుగాఁ జెప్పుచున్నానువినుము. ఆకరంజవనమునీడచే సుఖంబును, ముండ్లచేదుఃఖంబును గలుగఁజేయునని మున్ను చెప్పంబడియెను. అట్లుగానేమర్త్యలోకము కళత్రరూపమైన సుఖరసంబుచేఁబంకముకలదై పుత్త్రవిత్తాదివివిధేషణాది దుఃఖంబులచేవ్యాప్తమగుటవలన నీమర్త్యలోకమే కరంజవనంబుగాఁ జెప్పంబడియెననిగ్రహింపుము. అజ్ఞానులైనయేనరులచేనేనోదుష్టద్విజాయని తిరస్కరింపఁబడితినో యదిజ్ఞానశూన్యంబులైన యామానసంబులచే నేననెడి సువివేకము తిరస్కరింపఁబడియెననియెఱుంగుము. నీచేఁజూడఁబడినందునష్టుండనైతిని. కావున నీవేనాకుశత్రుండవని యేదిపలుకఁబడెనో యదియాచిత్తముపరమాత్మవిచారంబువలన క్షీణించుచున్నందున నీవేనాకుశత్రువనుట అట్టిక్షీణదశనొందునపుడా దుఃఖంబుచేమొఱపెట్టెనని యెఱుంగుము. ఆయరణ్యంబునందానరులారీతిగా నేడ్చుటయేదికదోయదినిరంతరమునుభవింపఁబడుచున్న సకలభోగంబులను విడుచుటవలన మనస్సుచేఁజేయఁబడిన రోదనమనియెఱుంగుము. అట్టిరోదనమెందువలననినసర్వోత్కృష్టమైనతత్పదంబునొందకసగము వివేకమునొందినమనస్సునకుభోగజాలంబును వదలుటవలనఁగల్గినదుఃఖంబుచే రోదనము సంభవించెననియెఱుంగుము. ఆపురుషుండానందంబుచే నవ్వుటయేదిగలదో యదిమనస్సుపొందఁబడిన సద్వివేకముకలదగుటచే సుఖకరంబైన తెలివిని బొందుటవలనఁగల్గిన సంతోషంబుచే నవ్వుచున్నదనియెఱుంగుము. ఓశ్రీరామచంద్రా! పొందఁబడినవివేకముకల్గినందున నిశ్శేషముగావిడువఁబడిన సంసారస్థితికల్గినసంకల్పవికల్పాత్మకమైన తనరూ

పుమాపుకొనినిస్సంకల్పత్వంబునొందిన మనస్సనుసంతోషము వృద్ధిబొందుచున్నది. అరణ్యంబునం దొకపురుండధిక ప్రయత్నంబులనిల్పి నాచేనడుగఁబడెనన్న మాటయేదిగలదో యది వివేకంబుచే బలాత్కారంబుగా మనస్సు స్వాధీనపఱచుకొనబడుటయే ప్రశ్నమనియెఱుంగుము. మఱియొకపురుషుండు తన్ను తానే ప్రహరించుకొనెనని యేదిచెప్పఁబడినదో యదియా మనస్సే విస్తారమైనసంకల్పంబులను నాయుధంబులచేఁదనుఁదాను ప్రహరించుకొనుట. అట్లుప్రహరించుకొనుచుఁబాఱిపోవుటయేదనిన నామనస్సు స్వవాసనలనెడి ప్రహారంబులచే భయపడి పాఱిపోవుచున్నదని యెఱుంగుము. మఱియు నేకోశంబుల వలనఁ బుట్టినతంతువులచే కోశయంబంగాఁ బట్టుబట్టనిర్మింపఁబడుచున్నదో అట్టికోశంబును నిర్మించెడి పురుగుకోశకారకక్రిమి యనఁబడుచున్నది. అట్టిపట్టుపురుగుల వలెనున్నజీవులునీడవలనైన తంతువులచేఁబైకివచ్చే మార్గములేకుండ బంధరూపమైన కోశమును కల్పించి తన్నుతానెట్లు బంధించుకొనుచున్నదో యట్లుగానే మనస్సుతనవలన కల్పింపంబడిన సంకల్పవాసనాజాలంబులచేఁ దన్నుఁదానేబంధించుకొను చున్నదనియెఱుంగుము. ఈయరణ్యంబున సంచరించెడి పురుషునకుసహస్రకర లోచనంబులుకల్గుట యేదనఁగా మనస్సునకు సహస్రవిధంబులగు కర్మేంద్రియజ్ఞానేంద్రియ శక్తులుకల్గుటయని యెఱుంగుము. అద్భుతమైనయీచిత్తాఖ్యానము నీకొఱకుఁజెప్పఁబడియె. ఇదినీచిత్తంబుననాలోచించి చిత్తత్యాగమునుగావింపుము.

ఇతిశ్రీదూర్వాసాన్వయ సారసమిత్రి శ్రీవేంకటనారాయణశాస్త్రి పుత్త్రరత్నద్వితీయ
సుందర రామశాస్త్రి భ్రాతృ, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయణ
వచనకావ్యంబున నుత్పత్తిప్రకరణంబునఁజిత్తోపాఖ్యానంబను
పదవసర్గము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

బాలకోపాఖ్యానము.

మున్ను చిత్తాఖ్యానంబునఁ జిత్తస్వరూపము నిరూపింపఁబడియె. ఇప్పుడు ప్రపంచము మిథ్యాభూతంబై నను స్వాత్మవిచారరహితమైనబుద్ధికలవారలకు చిత్తసంకల్పమాత్రమునచే వాస్తవమన్న బుద్ధియున్న దని బాలకాఖ్యానంబుచే సాధింపఁదలంచి యీయర్థంబునవివేకులకు బ్రహ్మంబే మూలంబని తెలుపఁగ లవాఁడైశ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! అద్వయమనఁగాఁదనకన్న నన్యమైనరెండవవస్తువులేనట్టియు, నిత్యమైనట్టియు, నంటనుబఁపూర్ణమై ప్రకాశించుచున్న పరబ్రహ్మము సర్వశక్తులను గలదగుటచేనాబ్రహ్మంబే ప్రబుద్ధునకు మనంబుగానియంతకన్న నీమనంబు మొదలైనప్రపంచంబు కాదు. విస్తారమైనస్వరూపముగలయాపరమాత్మయందేభావము లేదోయదియభావముగుచున్నది. అనఁగా నంతటనుబరిపూర్ణమైన పరమాత్మయందన్ని పదార్థంబులున్నందున నాయాత్మయందు లేనిపదార్థమెచ్చటనులేదని తాత్పర్యము. అట్లుకావున నీపరమాత్మయేస్వశక్తిచేనుల్లాసముచెందుచున్నదో ఆశక్తియేప్రత్యక్షముగాఁబ్రకాశించుచున్నది. అందువస్తుభేదంబుచేశక్తిభేదమునుజెప్పదనాకర్ణింపుము. అనఁగానొక్కొకవస్తువునందొక్కొకశక్తిచేఁబ్రకాశించుచున్నదనితాత్పర్యము. బ్రహ్మమునొక్కచిచ్ఛక్తియనఁగాఁబ్రకాశకశరీరంబులయందును, చలనశక్తివాయువునందును, దృఢత్వశక్తిశిలలయందును, ద్రవశక్తిజలమందును, దాహశక్తిఅగ్నియందును, శూన్యశక్తిఆకాశమందును నాశశక్తినశింపఁజేయువస్తువులయందును జూడఁబడుచున్న దిట్లొక్కవస్తువునందునొక్క

శక్తులవై చిత్ర్యంబెట్లున్న దనిన రెండువృష్టాంతరములచేఁ జెప్పెదనాకర్ణింపుము. మహాసాగరాం
డజలంబునందువిచిత్రంబైనతరంగములతోఁ గూడిన యక్కజలరాశియంతయు నొకటైనట్లుగ నీటిరూప్య
రూపమైన దెవ్వనియెట్లున్నదో వటబీజము నొకటైనదానియందు ఫలపుష్పలతాపత్రశాఖాదిరూప
ములగలవటవృక్షాదిముకొన్నశ వృక్షంబులెట్లుండునో అట్లుగానే పరమాత్మయందును
సకలదృశ్యజాలముతోఁగూడిన ప్రపంచమున్నది. మఱియు నాపృథ్వియందు దేశకాలాదిభేదంబుల
చే బహువిధంబులగు శాలిభేదంబులనఁ గాధాన్యభేదంబు లుద్భవించినట్లుగా నాచిత్స్వరూపమందును
దేశకాలవైచిత్ర్యంబువలన నొకానొకప్పుడొకానొక శక్తులుదయించుచున్నవి.

పరమాత్మయేమనంబగుట.

సకలశక్తులుగలిగినట్టియు, నిత్యోదితమనఁగా నస్తమించనిమహాశరీరము గలిగినట్టియు, సర్వ
గతుండగు పరమాత్మమనస్సను కల్పించెడి మననశక్తి నెప్పుడు ధరించుచున్నాఁడో అప్పుడాయా
త్మ మనస్సని చెప్పఁబడుచున్నాఁడు. ఇట్లుమందుగామనస్సు, విమ్మటబంధమోక్షదృష్టియు,
అనఁగాబంధమోక్షములకుఁ గారణమైన జీవపరమాత్మవిభాగమని తాత్పర్యము. తరువాతయీప్ర
పంచరచనయు నిదిమొదలైన యీజగత్స్థితియిదియేమియని యాలోచించనందున బాలునకుఁ జెప్పఁ
బడిన కథవలెనే స్థితిని బొందియున్నదని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె.
ఓమునివర! యీమనోవర్ణనమునకు కారణమైనట్టియు, మనోహరంబైన యీబాలకాఖ్యానము వా
కొంతకానతీయు మనివేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. మిక్కిలి మూఢబుద్ధిగల బాలుఁడుబహుర
మ్యమైనమంచికథనొకదానిని చెప్పుమని దాయినడుగఁగానాబాలుని వినోదముకొఱకు మధురాక్ష
రములుగల్గునట్లుగా నాదాయిచెప్పనారంభించెను. ఓబాలకా! బొత్తిగాలేనట్టియొక యుత్తపట్టణ
ముకలదు. అందుధార్మికులును, శౌర్యవంతులును, మహాత్ములు నగుముగ్గురురాజకుమారులు కలరు.
వారిలోనిద్దరు పుట్టనివారు నొకఁడు గర్భమందేపడనివాఁడు. ఇట్టిశుభులైన యామువ్వురు నుత్త
మమైనలాభంబుకొఱకు స్వకీయమైనశూన్యనగరమునుండి బయలుదేరి యాకాశమార్గంబున వాయు
వేగంబుగానేగుచు మార్గములో నాకాశమందు ఫలభరితంబులైన వృక్షములను జూచిమిక్కిలి మ
ధురంబులైన వానిఫలంబుల ననుభవించి కొంతసేపక్కడ విశ్రమించి యచ్చట నుండి సుఖవిలాస
ములోఁ జనుచు నామువ్వురును ఉత్తుంగ తరంగంబులతోఁ గూడిన మూఁడునదులను జూచిరి.
అందులోనొకనది యెండిపోయినదియు, రెండునదులు లేశమైన నుదకములేనివియు నైయుండె
ను. ఇందులోనెండిన నదియందు మిక్కిలియాదరణతో లెస్సగాస్నానముచేసి చాలసేపు యథే
చ్ఛతో జలక్రీడసల్పి పచ్చిపాలవంటి జలముతృప్తిగఁ బానముచేసి సాయంకాలమందు దూరము
నుండివినఁబడుచున్న మధురాలాపంబులుగల సకలజనులచేతను వ్యాప్తమైన భవిష్యన్నగరమనఁ
గాముందుకట్టఁబోవు పట్టణమును బ్రవేశించియందు తలక్రిందుగానున్న మూఁడుభవనములనుజూచి
రి. వానిలోనొకటి గోడలు లేనిదియు, నొకటిస్తంభములు లేనిదియు, నొకటికట్టనిదియునై
యుండెను. అందులోకట్టని గృహంబునందా రాజపుత్రులు నివసించియందు సువర్ణవికార
మైనమూఁడుపాత్రములంజూచిరి. అందులోనొకటిచూర్ణముగాను, రెండుముక్కలుముక్కలుగా
నున్నవి. వానిలోఁ జూర్ణముగానున్న పాత్రముచే శూన్యద్రోణమనఁగా లేనికుంచముతోనూఁట
కుంచముల సన్నబియ్యముసు వండిరి. ఆయన్నముచే ముఖములులేనట్టియు, బహుభోజనులైనట్టి

యుం డలేక్రిందుగా నున్న శాస్త్రిమ్మణులకు భోజనము చేయించి శేషించియున్నము నారాజపుత్త్రిలు భోజనము చేసి యాభవిష్యన్న గర్భంబునవేఁటాడుచు సుఖంబుగా నుండి రని దాయి చెప్పఁగా నా బాలకుఁడు మిక్కిలి సంతోషముతో విని యిదేమియన్న విచారములేని బుద్ధిగలవాఁ డగుటవలనని దినిశ్చయమే యని నమ్మినవాఁ డాయెను. ఓశ్రీరామ చంద్రా! యీబాలకాఖ్యానము నీకొఱకు చెప్పఁబడినది. ఈసంసార చక్రమును బాగుగ నాలోచించఁగా నిట్టిది యేసుమీ. ఇదియేమి యన్న విచారములేని వారలకీ బాలకాఖ్యాయికవలననే సంసారస్థితియు నిజముగా నేర్పడుచున్నది. ఈవిశ్వమంతయు సంకల్ప జాలముయొక్క కలనమనఁగా కల్పనామాత్రంబు. అట్టిసంకల్ప జాలకలన మనోవిలాసమాత్రంబే కావునట్టి సంకల్పమలంబును బాసినిర్వికల్పతంబు నొంది మిక్కిలి సుఖకరంబైన శాంతిపవలంబించి యుండుము.

ఇతిశ్రీదూర్వాసాన్వయ సారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్ర తత్పదపృథు
శ్రీసుందర రామశాస్త్రిభ్రాతృ, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయ
ణవచనకావ్యంబునందుత్పత్తిప్రకరణంబున బాలకాఖ్యాయికయను
పదునొకొండవసర్గము సంపూర్ణము. శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

శాంబరికోపాఖ్యానము.

మున్ను బాలకాఖ్యానంబునఁ బ్రపంచము మిథ్యాస్వరూపమైనప్పటికి నవిచారదశయందవఁగా నిది యేమియని విమర్శించనందున నిజముగాఁ దోఁచుచున్నదని చెప్పఁబడియె. ఇప్పుడు శాంబరికోపాఖ్యానంబునట్లు తోఁచుటయేగాక సుఖదుఃఖానుభవంబును గల్గుటవలన నర్థక్రియాకారియునగుచున్నది కావున నీప్రపంచము మనోవిలాసమాత్రంబని చెప్ప నుద్యోగించి యీసంసారంబవిచారదశయందు సిద్ధమగుటవలనను, విచారము చేసిన వర్తింపఁ దగినదగుటవలనను, విచారస్వరూపమునుపదేశింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! వేదాంతవాక్యంబులయర్థమును విచారించు ధర్మనుకల్గినట్టియు, నందువలననే మోహసంరంభమనఁగా నవిద్యావిలాసముతో రహితమైనబుద్ధి గలవాఁడగుటవలనను బండితుఁడు మోహంబునొందఁడు. మూఢుఁడట్టివిచారశూన్యుఁడగుటవలనస్వసంకల్పవశంబున మోహంబునొందుచున్నాఁడు. కావున నీవు తత్త్వవిచారయుక్తమైన మనస్సుచే సత్యమైనబ్రహ్మమునే యెల్లప్పుడును విచారింపుచుండుము. అసత్యమైనదృశ్యము నెంతమాత్రమును స్మరింపకుండ విడిచిపెట్టుము. బంధరహితుఁడవైననిన్ను బద్ధునిగాఁ దలంచి వ్యర్థముగా నెందుకు మోహమందెదవు? అనఁగా నాత్మస్వరూపుఁడవైన నిన్ను జీవునిగాఁ దలంచి మోహమొందకుమని తాత్పర్యము. బంధరాహిత్యమును జెప్పెద నాకర్ణింపుము. దేశకాలవస్తుపరిచ్ఛేదరహితమైనట్టియు, జ్ఞానానందస్వరూపమైనట్టియు, నిర్వికల్పమైనయేకస్వరూపముకలిగినట్టియు ననఁగా సజాతీయ విజాతీయస్వకీయ భేదములులేనిదని తాత్పర్యము. అట్టిపరమాత్మతత్త్వమే తనంతటతానే వెలుఁగొందుచుండఁగా నేదిదేనిచే నెట్లుగా బంధింపఁబడుచున్నది? బంధహేతువైన రెండవవస్తువులేనందున బద్ధుఁ డెవఁడు? ముక్తుఁ డెవఁడు? అనఁగా బంధమే లేనందున మోక్షంబును లేదని తాత్పర్యము. అట్లు వాస్తవమైన బంధహేతువులేనందున మనస్సుయొక్క యుల్లాసమనఁగా సంకల్పమాత్రమే బంధమగుచున్నది. కావున నామనస్సు సంకల్పవికల్పంబులులేక శమమునొందినచో విక్షేపము లేనందున మోక్షమే మిగి

యుం బ్రహ్మా [illegible] సంకల్పమును [illegible] నిర్మలమైనయా [illegible]
[illegible] స్వర్గము, [illegible] మోక్షము [illegible]
[illegible]
ప్రమగుచున్నది. [illegible] బ్రహ్మకల్పంబు నైన [illegible] ముహూర్తముగా [illegible]
మున్నది. [illegible] క్షణమాత్రముచే బ్రహ్మకల్పముగా వెళ్లించుచున్నది. అనఁగా [illegible]
మనమే సంకల్పముకూడ దేశకాలములను వ్యత్యయముగాఁ జేయుచున్నదని తాత్పర్యము. ఈ
యధ్యాయమునందు జగత్సంబంధమగు నింద్రజాలసంపద యేప్రకారంబుగా మనంబునందే యున్న
దో యనఁగా స్వప్నంబునందువలె జాగ్రత యందును బహిర్దృష్టి లేకుండ నొక్కమనస్సు యందే యు
న్నదో యట్టి యద్భుతమైన వృత్తాంతమును జెప్పెద నాకర్ణింపుము. ఈ భూమండలంబున నుత్తర
దేశంబులన్నట్లుగా నుత్తరపాండవదేశంబనెడి పేరుగలయొక దేశముగలదు. సకలసంపత్సమృ
ద్ధిగలయా దేశంబున హరిశ్చంద్ర మహారాజుయొక్క వంశంబునబుట్టినట్టియుఁ బరమ ధార్మికుండైనట్టి
యు, భూగతసూర్యుండనఁదగిన లవణభూపాలుండను నొక మహారాజు గలఁడు. ఏమహారాజుయొ
క్క కీర్తియనెడి పుష్పావళిచేఁ జల్లనైన యూర్ధ్వభాగములుగల పర్వతములు ముత్యములహారంబుల
చేఁ బ్రకాశించుచున్నట్లుగా నున్నవో ఎవనికి కుటిలత్వంబును, బరద్రవ్యాభిలాషయును లేవో [illegible]
ము చేసర్పంబువలె నెవనిచే నౌదార్యము ధరింపఁబడెనో కీర్తివైభవాదులచే మహేంద్రతుల్యుఁడై
నయా మహారాజు చుక్కలలో చంద్రుఁడువలె సభయందు దివ్యసింహాసనాసీనుఁడై ప్రకాశించుచుం
డఁగా నైంద్రజాలికుం డొకఁడు [illegible]; సభలోఁ బ్రవేశించి యారాజశేఖరుని వీక్షిం
చినమాత్రుఁడై మ్రొక్కి జయజయశబ్ద పూర్వకముగఁ బద్మముతో తుమ్మెదవలెఁ బల్కఁ బ్రారంభించెను.
ఓ మానవనాథా! నీవీ సింహాసనంబునఁ గూర్చుండియుండఁగనే భూమియందు చంద్రోదయంబై [illegible]
గా నత్యాశ్చర్యకరంబైన యొక్క చమత్కృతినిఁ జేయుచున్నాను. చిత్తగింపుమని పల్కి [illegible]
త్రివిధసృష్టికిని బీజమైనమాయనువలె నైంద్రజాలికుఁడు తనహస్తమందున్న పింఛికను రాజునకు [illegible]
చుచుండఁగాఁ ద్రిప్పఁగానంతమాత్రంబుననే బహుసామంతమైన యొక శ్వేతాశ్వము సభలోనికి
చ్చి యాయైంద్రజాలకునిసమీపంబున నుండఁగా నతఁడాయశ్వంబును రాజసన్నిధినునిచి యోసార్వ
భౌమా! ఉచ్చైశ్శ్రవముతో సమానమైన యీయశ్వము నన్నెడిప్రభువుచే నీకొఱకుఁ బంపఁబడినది
కావున దీని గ్రహింపుమని యాయైంద్రజాలికుండు పలుకఁగా నావాక్యమును విని గొప్పవస్తువు [illegible]
జనుల కర్పించుటచే మిక్కిలి ఘనతనొందుచున్నదని యారాజు సమ్మతించిన పిమ్మట ప్రభు [illegible]
ప్రశస్తమైన యీయశ్వము నధిష్ఠించి నీరాజ్యమందు విహరింపుమని యాయైంద్రజాలికుఁడు పల్కు
చుండఁగా నాయశ్వమునా రాజు చూచి రెప్పపాటులేనిదృష్టిగలవాఁడై యాత్మధ్యానపరుఁడై [illegible]
ట్టుగా చిత్రలిఖిత ప్రతిమవలె నిశ్చేష్టుఁడై యుండెను. అంతట సభాసదులత్యాశ్చర్యంబునొందుచు
చింతాపరవశులైరి. మంత్రులును సంశయాంబుధిలో మునిఁగిరి. సభలో కోలాహలధ్వని [illegible]
ఇట్లందఱును విచారించుచుండఁగా నాలుగుగడియలకా రాజు కొంచము తెలివినొంది సింహాసనంబు
మీఁదనుండి [illegible] గడగడవణఁకుచు వ్యాకులచిత్తుఁడై యుండఁగా [illegible]
లు వేగముగా నతనినిబట్టుకొని బాగుగ తెలివొందిన పిమ్మట వినయాదరములతో నిట్లనిరి. ఓ మహాత్మ
మహాత్వము నొందినమహారాజా! [illegible] నిర్మలమైన [illegible]

భ్రమనొందినదని సభ్యులుపలుకఁగా నారాజాకమవిచ్చిచూచి యోసభ్యులారా! మిగుల నాశ్చర్యకరమైన యీవృత్తాంతమును జెప్పెదవినుఁడని పల్కనారంభించెను. ఇంద్రజాలికుఁడు త్రిప్పినపింఛికను జూచునంతలో భ్రాంతిమనస్కుండనై యొకమహాశ్వమునధిష్ఠించివేఁటకువెళ్లఁగా నే హయశ్వంబు చేఖోగానత్తుండు తనమనంబుచేతను వలెదూరముగాఁ దీసుకొనివెళ్లఁబడితిని. అంతటఁబ్రళయాగ్నిచే దహింపఁబడినజగదాస్పందంబువలె భయంకరంబైనట్టియు, పక్షివృక్షశూన్యంబైనట్టియు ధన్మనిచయంబే మంచుగాగల్గినట్టియు, తుదిలేనియొక యరణ్యంబున సూర్యాస్తమయంబు వఱకును దిరుగుటచే మిక్కిలి ఖేదాయాసంబులుగల నాచే బహుకష్టముచే నాయరణ్యము విడెకవంతునిచే సంసారమువలెనతిక్రమింపఁబడఁగా జాంగలమవఁగాస్వల్పమైన జలవృక్షంబులుగల స్థలముపొందఁబడెను. అచ్చట జంబూకదంబాది వృక్షంబులయందున్న పక్షులుమార్గస్థులకు బంధువులవలె కలకలధ్వనులు సేయుచుండఁగా నచ్చటగుఱ్ఱమును నిలుపుటకు శక్యంబుగాక చూచుచుండఁగా నొకజంబీరవృక్షసమీపంబునొందితిని. అంతటనావృక్షముమీఁదనుండి క్రిందికి వ్రేలుచున్న లతను నేనవలంబించియుండఁగా గంగనవలంబించియున్న వానిని పాపసంఘము విడిచిపెట్టినట్లుగా నట్టివ్రేలుచున్న నన్నాయశ్వము విడిచిపోయెను. విశేషమార్గశ్రమమునొందుటచే కొంతసేపువిశ్రమించి సూర్యుండస్తమించినందున మార్గము తెలియకపోవుటచే స్నానసంధ్యావార్చన భోజనాదులు లేకుండ శీతవాతాదిబాధలచే గడగడ వణఁకుచు దుష్టమృగంబుల యెదుటనున్న నాకుకల్పసమానముగా నారాత్రిగడచెను. పిమ్మట ప్రాతఃకాలమున నాయరణ్యమందు దిరుగుచుండఁగా మూఢునియందు గుణలేశంబువలె నచ్చటనొకమనిషియైన గనుపించదాయెను. పక్షులుమాత్రము భయములేకుండ కలకలధ్వనులు సేయుచుండెను. అంతటనాయరణ్యమునఁదిరుగుచుండఁగా నాలుగు గడియలప్రొద్దెక్కిన సమయంబున ప్రకాశించుచున్న నేత్రములుగల్గినట్టియు, పదియాఱుసంవత్సరముల వయస్సుగల్గినట్టియు, నీలవస్త్రంబును ధరించినట్టియు, నన్నముదాల్చిన యొక బాలికను గాంచిచంద్రుఁడు రాత్రినివలెనే నాబాలికమఱ్ఱొంది యోతరుణీమణీ నాకాఁకలియన్న మొసంగుము. ఆకలిచే మిక్కిలి యాపదనొందినందున శరీరము తల్లడిల్లుచున్నది. ధైర్యము సన్నగిల్లుచున్నది. బలిమిని ప్రాణంబులు నిలిసియుంటినిగావున నాకలిచేసీనుఁడగువానికన్న మొసంగుటవలన నీకున్నతమైన సంపద గల్గుచున్నది. కావుననోసాధ్వీ! దయచేసెన్ను బ్రోవుమని యెన్నివిధములుగా వేఁడినప్పటికి లక్ష్మీమహాత్మ్యనకుధన మొసంగనట్లుగా నాబాలికయొక కబళమైనను నాకొసంగదాయెను. నేనాబాలికతోడ నీడవలెచాలదూరమేగఁగా నదియిట్లనియె. ఓహారకేయూరములుగలవాఁడా! ఓసుందరాకారా! నేనుచండాలినికావున నావెంటనంటి యాచించినంతమాత్రముచే నీకన్నమిదొఱకదు. పొమ్మపొమ్మనియాబాలికపల్కుచు పొదరిండ్లచాటున దాఁగుచు నాటలాడుచు చెట్టకేలకువిలాసముగా నిట్లనియె. ఓరాజకుమార! నాతండ్రియైన పుల్కసనాయకుండా యుద్దాలకవృక్షపు సమీపమందు నివసించినవృషభములకు వాహనవిద్య నేర్పుచున్నాఁడు. కావునవతనికొఱకీయన్నము దీసుకొనిపెళ్లుచున్నానుగానినీవు నాభర్తవైతివేని యన్నములోసగ మొసంగెదను. వల్లభులగువారు ప్రాణంబుల చేతను బూజింపదగినవారు కావున నీవీప్రకారమంగీకరించి యన్నమునుగోరుమని పల్కినపిమ్మట నో బాలికామణీ! వర్ణాశ్రమకులధర్మాదుల నాపత్కాలంబున నెవ్వఁడువిచారించుచున్నాఁడు? కావున నీకు నేనుభర్తనయ్యెద నన్న మొసంగుమని నేనుపల్కఁగా నందులోసగమన్నము బాలిక

నాకొసంగెను. నేనాయన్నమును భుజించిసొరకాయ బుఱ్ఱలోనున్న జంబూఫలరసంబును దప్పి
దీఱఁద్రాగి మోహంబుచేఁబరవశ మైనమనస్సుగలవాఁడనై మిక్కిలియలసటచే నచ్చటవిశ్రమింపఁగా
నాబాలిక పైనున్న ప్రాణంబునువలె నన్నాదరించుచు నాచెయ్యిపట్టుకొని తీవ్రవేదన నరకంబునఁగు
డించిపలెయముని రీతినున్న తనతండ్రిపరికి తీసికొనిపోయి యోతండ్రీ! యీయన తనకు భర్త యగు
చున్నాఁడు. కావున నీవంగీకరింపుమనిపల్కఁగా నాపుల్కసాధిపుఁడంగీకరించి సాయంకాలమందు
యముఁడు కింకరులనువలె నావృషభంబులను విడిచిపెట్టి మమ్మును వెంటపెట్టుకొని యింటికిఁ బో
యెను. భేదింపఁబడిన వరాహాశ్వ కపికుక్కుటాది జంతువులు గల్గినట్టియు, పిల్లలహస్తంబులయందు
న్న మాంసఖండంబులయందు జుమ్మని గ్రమ్ముచున్న మక్షికంబులుగల్గినట్టియు, సంభ్రమంబుకొల
కుకదళీస్తంభంబుల చేనలంకరింపఁబడినట్టియునగు క్రొత్తయత్త వారియింటిలోఁ బ్రవేశపెట్టఁబడితిని.
పిమ్మట మాంసముమున్నైన నేత్రంబులు గలమామగారు మెల్లకన్నులుగలయత్తగారితో నితఁడు మన
యల్లుఁడని చెప్పఁగా నామెయామోదించెను. పిమ్మట నొక శుభదినంబునఁగృష్ణవర్ణముగల యాశబ
రాంగనయట్టిశబరునిచే పాపముచేయఁ తనకై తనకు భార్యగానియ్యఁబడఁగా నప్పుడుడప్పులు మొదలైన
వాద్యవిశేషములు విశేషముగా మ్రోగెను. మాంసమదిరాదులచే మత్తులైన శబరులందఱును బెట్టిదంబు
గా బొబ్బలు వెట్టుచు ప్రాపరాసులువలె నుత్సహించుచు నాదినము మొదలుకొని యెనిమిదిదినములవఱ
కు నుత్సవమును గావించిరి. పిమ్మట నాబాలిక యౌవనవతురాలై యాపదదుఃఖసంపదనువలె నొకకన్య
కనుగన్నదాయెను. ఆకన్నియమూర్ఖుని చింతవలె ప్రతిదినమువృద్ధిఁబొందెను. పిమ్మట మూఁడు సంవ
త్సరంబులకు దుర్బుద్ధి యనర్థంబునువలె నొకపుత్రుని మఱిమూఁడు వత్సరంబులకు మఱియొక పుత్రుని
గన్నదాయెను. వారలతోఁగూడి శీతవాతాతపవర్షాది క్లేశంబులనొందుచుఁగొన్ని వత్సరంబులు ని
వసించిన వెనుక నన్ని పనులయందునసమర్థత నొందింపెడి దుర్భరంబగు వార్ధకంబుచేఁ బీడింపఁబడుచు
నేపనిని జేయనోపక శ్వాసకాసాదులచే బాధింపఁబడుచుండఁగా నంతట నెల్లజనులును క్షామంబువల
నను, వర్షములేమివలనను, వేడిగాడ్పులవలనను, దావాగ్నివలనను, నన్నపానాదులలేమివలనను మృతులైరి.
తక్కిన వారిశేషులందఱు నందుండఁజాలక వింధ్యపార్శ్వంబుననున్న సజలంబులగు వనస్థలంబు
లకుఁ బోవుచుండఁగా నేనునాభార్యతోఁగూడ నాముగ్వురుపిల్లలను వీఁపుమీఁదను భుజములమీఁదను
నునిచికొని మోసికొనిపోయి యొక తాళవనంబున నాముగ్వురను నరకములనువలె దిగిచి రౌరవనరకం
బును వెడలివచ్చినవాఁడువలె విశ్రమించి యొక తాళవృక్షముక్రిందశయనించి శవాకృతిగా నిద్రించు
చున్న వారలఁగాచుకొనుచున్న సమయంబున నతిమూఢుండును ప్రియసుతుండునగుచిన్న కుమా
రుండు మేల్కని మిక్కిలిదైన్యముగా నేడ్చుచు నోతండ్రీ! యాఁకలియుదప్పియుమిక్కిలి బాధించు
చున్నవి. కావున రక్తము మాంసమును దెచ్చియిమ్మని యేడ్చుచుఁ గంఠగతప్రాణుఁడగుచు నిశ్చేష్టుఁ
డై పడియుండఁగా వానింజూచి శోక సంతప్తుఁడనైయట్టి యాపదసహించి బ్రదుకుటకంటె చి
చ్చుపెట్టుకొనిచచ్చుటే మేలని నిశ్చయించి చితిపేర్చి యందగ్నినిజేర్చి చటచ్చటారవంబులతో
మెండుగామండుచుండఁగా నందుఁబడినందున నాపరితాపంబుచే నిచ్చటపడఁకుచుంటిని. అంతటజ
యశబ్ద తూర్యనాదంబులచేఁ దెలివొందితి. ఈరీతిగానీశాంబరికునివలననిట్టి మోహంబునొందితి వ
నిరాజశ్రేష్ఠుండైన యాలవణభూపాలుండు పల్కుచుండఁగానంతట శాంబరికుఁడంతర్ధానంబునొందె
ను. పిమ్మట నాసభ్యులత్యాశ్చర్యంబు నొందిరో దేవా! వాఁడు ధనేచ్ఛ లేనందున నిజమైన శాంబరి

సుఖముగా నుండుము. ఈజగంబుసర్వశక్తియుక్తంబు ననంతంబునగు మనంబుయొక్కవిలాసంబే కావున సంసారంబు మనోవిలాస మాత్రంబని బోధించుటకీ కాకాశోక దైవమాయ యేతెంచెనని యెఱుంగుము సుకృతీ.

ఇది శ్రీమార్గ్యవాస్వయ పారసమిత్ర శ్రీవేంకటనారాయణ శాస్త్రిపుత్ర, తత్సదృశ
శ్రీసుందర రామశాస్త్రిపుత్ర, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయవాసిష్ఠ రామాయ
ణ వచనకావ్యంబున శాంబరికోపాఖ్యానముఁబ్రదించినవస
ర్గము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

లవణోపాఖ్యానము.

మున్ను శాంబరికోపాఖ్యానమున స్వల్పకాలంబుననే యనేకవత్సరములు గడిచినట్లు గాను సంసారము చెప్పఁబడియె. దానిని సాధించుటకై మనస్సామర్థ్యము నీయుపాఖ్యానంబునఁ జెప్పఁగల వాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. రామభద్రా! ఏదిమనమునఁ జేయఁబడినదో యదియే చేయఁబడినదనియు నేదిమదిచే విడువఁబడినదో యదియే విడువఁబడినదనియు నెఱుంగఁదగినది. అనఁగా మనఃకృతములే కృతములుగాని శరీరకృతములు కృతములుగావని తాత్పర్యము. ఎవనిమనస్సు సంకల్పాదులు లేనిదియు, చపలత్వము లేనిదియు నగుచున్నదో వానినే యుత్తమపదధ్యానంబు నొందినవానిగా నెఱుంగుము. మందరగిరి నిశ్చలత్వమునొందఁగా క్షీరాబ్ధిచలనము శాంతించినట్లు మనస్సుయొక్క నిశ్చలత్వమువలననే సంసారవైభవంబును శాంతించుచున్నది. మఱియు భోగవిషయములైన యేసంకల్పములుగలవో వానివిలాసములతోఁ గూడిన మనోవృత్తులే సంసారమనెడి విషవృక్షముల కంకురపంక్తులని యెఱుంగుము.

చిత్తవ్యాధిచికిత్స.

ఈ చిత్తమనెడిమహావ్యాధియొక్క చికిత్సవిషయమై సుసాధ్యమైనట్టియు, స్వాధీనమైనట్టియు, సాధుజనులచే నిశ్చయింపఁబడినట్టియు శ్రేష్ఠమైన మహౌషధమును జెప్పెదనాకర్ణింపుము. తన మదికింపైనవస్తువును విడిచిపెట్టి మనోవ్యథలేకుండ నెవఁడుండునో యట్టిబాహ్యవ్యాపారపరిత్యాగిచేతనే మనస్సు జయింపఁబడుచున్నది. అనఁగా నిష్టవస్తుపరిత్యాగంబుచేతనే బాహ్యవ్యాపారంబును నివర్తించునని తాత్పర్యము. ఇట్టిస్వాధీనమైనట్టియు, ముఖ్యముగా హితకరమైనయిష్టవస్తుపరిత్యాగమందిచ్ఛలేని నెవనికిదుష్కరముగా నుండునో యట్టిపురుషకీటకమును గాల్పవలయును. నిరంతరమును సత్పురుషసాంగత్యముచేతను, వేదాంతశాస్త్రాభ్యాసంబుచేతను, వివేకముకల్గుటచేతనే సంసారసంబంధమైన సంతాపమునొందనిమనస్సుచే సంసారసంబంధమైన చింతలచే సంతప్తమైన మనస్సును గాల్చినయినుముచేఁ గాల్చినయినుమునువలె ఛేదించుము. అనఁగా నిదియున్నదనియు నిదిలేదనియు నిట్టిసంతాపములేనట్టియు, నిత్యము సంతోషముగల మనస్సుచే సంసారదుఃఖంబులచేఁ బరితపించుచున్న మనస్సును ఛేదింపవలెననఁగా బోగొట్టవలెనని తాత్పర్యము. తనపౌరుషప్రయత్నంబుచేతనే ముఖ్యముగా సాధింపఁదగినట్టియు, బహుసులభమైనయిష్టవస్తుపరిత్యాగమే మనస్సుయొక్క ప్రశమముగావున నట్టిమనఃప్రశమనమంత్రము వినాగా శుభమైనగతిమఱిలేదు. సంకల్పములు పుట్టకుండ నుండుటయనే శస్త్రంబుచేఁ జిత్తమెప్పుడు ఛేదింపఁబడునదో యప్పుడే సర్వాత్మం

బును, సర్వరూపంబును, శాంతంబును, నగు బ్రహ్మముపొందఁబడుచున్నది. కావున నట్టిపరిపూర్ణ
ముగా బ్రహ్మమున్నదన్నదృష్టియే యిదట్టిదని చెప్పశక్యముగాని మహాపదవియనఁబడుచున్నది. అట్టి
మహాపదవినే చిరకాలము భావించుచున్న చిత్తమును చిద్భక్షితంబనఁగా జడరూపమైన బ్రహ్మము
నెందు లీనమైన దానిని గాఁజేసి చిత్తంబునకన్నను పరంబుగానున్నదనఁగా చిత్తంబునకు
సాక్షిగానున్న చిద్వస్తువేదిగలదో యదియే నీవుకమ్ము. మఱియు సంసారభావనను భ్రాంతిగా
విడిచి సర్వోత్కృష్టమైన బ్రహ్మదృష్టి నాశ్రయించి నిస్సంకల్పమైన చిత్తముగలవాఁడవై చి
త్తోపాధిరహితంబగు నాత్మ నుద్ధరించియుండుము. యమనియమాదిరూపమైన పౌరుషయత్న
విశేషంబు నాశ్రయించి చిత్తంబును చిత్తరాహిత్యమనఁగా సంకల్పాదిరాహిత్యంబు నొందించి
యేమహాసత్త యందు లేదన్న యభావప్రతిపత్తియు నితరమైన భేదప్రతిపత్తియు లేదో అట్టి
మహాసత్తయనే పదవిని బొందుము. అనఁగా నేమహాసత్త యుండఁగా సకలము నున్నదన్న
త్తయున్నదో అట్టిమహాసత్త లేదన్న మాటలేదనియు, దానికన్న నితరమైనవస్తువులేదనియు
ను తాత్పర్యము. ధైర్యమే సకలసంపదలకును గారణమైనది కావున నట్టిధైర్యమువలననే యేమనో
జయంబుచే త్రిలోకవిజయము తృణప్రాయముగానున్నదో, యట్టిమనోజయంబు సులభమగు
చున్నది. హృదయాకాశంబున జ్ఞానస్వరూపమైన యేపరమాత్మవిషయమైన ధ్యానముకలదో
యట్టిధ్యానముచే స్ఫురించుచున్న చిత్స్వరూపమనెడి యేచక్రధారగలదో, సర్వమును భే
దించుటకు హేతువగునట్టి యాచిచ్చక్రధారచే నిశ్శంకముగా మనస్సు సంహరించితివేని మనోవ్య
థలు నిన్ను బాధింపవు. అనఁగా దృశ్యరహితమైన పరమాత్మ నెల్లప్పుడు ధ్యానించుచున్న మన
దృశ్యమును గాంచెడి మనస్సే లేనందుచే మనోవ్యధలు లేకపోవునని తాత్పర్యము. రమ్యమగు వస్తువు
ను రమ్యముగానట్టుగా నీవెప్పుడు భావించెదవో యప్పుడే చిత్తముయొక్క సకలావయవంబులు భే
దింపఁబడినట్టుగా నేనుదలంచెదను. నేనిట్టివాఁడననియు నట్టివాఁడననియు నిదినాదనియు నిది నా
దనియు నిట్టి సమీపదూరవిషయంబులైన యహంమమాభిమానంబు లేవిగలవో అంతమాత్రమే మన
స్సు అనఁగా నహంకారమమకారంబులే మనోవ్యాపారంబులని తాత్పర్యము. అట్టి యహంమ
మాభిమానంబులను భావించకపోవుటయనే కొడవలిచేతనే యామనస్సు ఛేదింపఁబడుచున్నది. శ
రత్కాలంబునందాకాశంబున విడిపోయిన మేఘము వాయువుచే నెట్లు క్షీణింపఁజేయఁబడునో
అట్లుగానే నిస్సంకల్పంబుచేతనే మనస్సు క్షీణింపఁజేయఁబడుచున్నది. కల్పాంతవాయువులు విస
రినప్పటికిని సప్తసముద్రంబులు నేకమైనప్పటికిని, ద్వాదశాదిత్యులుదయించినప్పటికిని, నిర్మ
నస్కునకు క్షతికల్గదు. కావున నెల్లప్పుడును బ్రహ్మభావంబు నొందినవాఁడవై నిస్సంకల్పమాత్ర
ముచేతనే సాధ్యమైనట్టియు, సకలసిద్ధులనొసంగునట్టియు, నసంకల్పమనఁగా నమనస్కత్వమనె
డి యధికసామ్రాజ్యపదమందు సుఖంబుగానుండుము. సంకల్పమనఁగా దృశ్యమును దలంచుటమాత్ర
మే సామర్థ్యముగాఁగల మనస్సనెడి శత్రువుచే నానావిధములైన వస్తువులను గనుపఱచుటమా
త్రముచే నీవు జయింపఁబడెదవు. ఇదియెంతమాత్రము యుక్తంబుగాదు. కావున కారణంబులే
ని సంతోషమాత్రమే సహాయముగాఁ గల్గినట్టియు, నిత్యమును అభ్యుదయమును నొందుచున్న నిస్సంక
ల్పంబనెడి వైభవంబుచే నాశత్రువును జయించి సుఖంబునొందుము. ఆత్మవేత్తలకు సమ్మతంబు
ను, పరమపవిత్రంబు, నతిశీతలంబునగు సమయమునే పరిపూర్ణబ్రహ్మభావము చేరను. అంతక

రణమందు నివర్తింపఁబడిన పరిచ్ఛిన్నవిషయంబగు నహంకారంబుచేతను ఏది మిగిలియున్నదో యట్టిజన్మాదిరహితంబును నిత్యంబును నగునపరిచ్ఛిన్న చిన్మాత్రపదము నీకుఁగల్గుఁగాక యనిపల్కి మరల శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ జానకీవిభూ! ఉష్ణత్వమెట్లగ్ని ధర్మమో యట్లుగానే చంచలత్వము మనోధర్మము గావునఁ జాంచల్యరహితమైన మనస్సు మహీ చెప్పుటకైన గానంబడదు. నిర్మలమైనచిత్స్వరూపమందు చంచలమైన యేస్పందనశక్తి గలదో యదియే మనశ్శక్తి యనియు నదియే జగదాడంబర స్వరూపముగాఁ బ్రకాశించుచున్నదనియు తెలియుఁగుము. చంచలత్వములేని మానసమే గలదో యదియేమృతమైనది. అట్టిమనోలయమే తపశ్శాస్త్రంబులయొక్క సిద్ధాంతంబగు మోక్షంబనఁబడుచున్నది. ఓయి వాసనతోఁగూడిన యవిద్యయొక్క నివృత్తియే మోక్షస్వరూపమని చెప్పఁబడుచుండఁగా మనోనివృత్తియే మోక్షమనియెట్లుగాఁజెప్పఁబడినదనిన మనశ్చాంచల్యమేయవిద్యయు వాసనయుఁగావున మనోనివృత్తియే మోక్షమని చెప్పుటయుక్తమని చెప్పుచున్నారు. మనశ్చాంచల్యమనఁగా వివిధదృశ్యంబులను స్మరించుటయే యవిద్యయని చెప్పఁబడుచున్నది. వాసనయనే నామాంతరముగల యాయవిద్యను సంతతమును దృఢంబగు నాత్మవిచారము చే నశింపఁజేయుము. ఇష్టవస్తుపరిత్యాగవశంబువలననవిద్యయనియు, వాసనయనియుఁజెప్పఁబడిన చిత్తసత్త లీనమైనచో నాపరమసుఖముపొందఁబడుచున్నది.

చిదచిదాత్మక మనస్స్వరూపము.

ఓ శ్రీరామచంద్రా! సత్తనఁగా నబాధకంబును వ్యగ్రరూపంబునగు బ్రహ్మము. అసత్తనఁగా బాధ్యంబగు దృశ్యంబు. ఈసదసత్తులయొక్క మధ్యమమనఁగా సత్తును నసత్తును గలిసియున్నప్పటికి నాసదసదాత్మకవస్తువుగాకుండఁ బ్రత్యేకముగానున్న యేవస్తువుగలదో మఱియును చిత్తమనఁగాఁ జేతన ధర్మముయొక్కయు, జాడ్యమనఁగా జడధర్మముయొక్కయు, మధ్యమనఁగా వ్యాప్తమైన చేతన స్వరూపముగలదగుటవలనను, ప్రతిజడమగుటవలనను, కాల్పనయినపగుంతకే నుభయాత్మకమనఁగాఁ జిజ్జగాత్మకంబైనయే వస్తువుగలదో, అట్టిచిత్తను బ్రహ్మముయొక్కయు నచిత్తనుదృశ్యముయొక్కయు మధ్యమునఁడోలాయితమనఁగా నాచిదచిత్తులనంటియునంటకుండనుయ్యాలలాడుచున్న యాకారముగల యావస్తువేమనంబనఁబడుచున్నది. చిదచిదాకారమైన యీమనంబునకు ప్రకృతోపయోగమును జెప్పెదనాకర్ణింపుము. ఓ శ్రీరామచంద్రా! మనస్సుజడాంశగలదన్న హేతువుచే జాడ్యానుసంధానమనఁగా జడమైనదృశ్యమునుభావించుటవలన బహిర్ముఖమైనదిగాఁ జేయఁబడిన దైబాహ్య చేష్టతోఁగూడుకొని యాబాహ్యవ్యాపారముయొక్క దార్ఢ్యమువలనఁ దానుజడత్వమును బొందుచున్నది. చిత్తమందుజడాంశయున్నందున జడభావన చేనెట్లు జడత్వమునొందుచున్నదో అట్లుగానే చిదంశయున్నందున నెల్లప్పుడును చిత్తుయొక్క భావనచేఁ జిత్తుతో నైక్యము నొందుచున్నదని చెప్పనుద్యమించి వసిష్ఠుండు మరలనిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ఆమనంబునందు చిదంశయున్నందున నిరంతరమును చిదనుసంధానమును జేసినచో దృఢాభ్యాసవశమున నామనంబప్పుడే చిదైకత్వంబునొందుచున్నది. కావున నిట్లుమనంబుజడమైనను అజడమైనను పౌరుషయత్నంబుచే నేపదమందుంచఁబడుచున్నదో యట్టిపదంబునొంది దృఢాభ్యాసవశంబున నావస్తువేయగుచున్నది. కావునఁ బురుషప్రయత్నంబువలన వైరాగ్యయుక్తమైనచిత్తంబుచే రాగాదియుక్తమైనచిత్తంబు నాక్రమించి శోకరహితమైనపదంబునవలబిం

చి నిరాతంకముగా స్థిరుఁడవుకమ్ము. మూఢుఁడైనరాజును నిగ్రహించుటకు ప్రౌఢుఁడైనరాజెట్లు సమర్థుఁడగుచున్నాఁడో అట్లే మూఢమగుమనస్సును ప్రౌఢమనస్సునిగ్రహించుచున్నది. సంసారమనెడి సముద్రంబున మునిఁగినట్టియుఁ, దురాశయనెడి మొసలిచే గ్రహింపఁబడినట్టియుఁ బుత్రకళత్రమిత్రాదులయందైన మమతారూపములగు నావర్తనంబులచే దూరంబుగాఁదీసికొనివెళ్లఁబడుచున్నవారలకు మనస్సేయోడయగుచున్నదికదా. దృఢబంధనమైనమనోరూపమగు పాశంబును మనస్సుచేతనే భేదించి సంసారమువలన నిన్నునీవు తరింపఁజేసికొమ్ము. అట్లుగాకున్న నీయాత్మయన్యులచేఁదరింపఁజేయశక్యమునుగాదు. ఎందువలననంటే ఆత్మయే ఆత్మకుబంధువన్న న్యాయంబుచేఁ తానే తరింపఁజేసికొనకున్న నితరులెవరు తరింపఁజేయుచున్నారు. మనోరూపమైనవాసన యంతస్సునందు వాసనలుగలదగుటచే నేనేయేవాసనలతోఁగూడి యుదయించుచున్నదో ప్రాజ్ఞుఁడైనవాఁడాయావాసనలంబరిత్యజింపవలయును. అందువలన వాసనారూపమైన యవిద్యయు క్షీణించుచున్నది. ఏవాసనలనుద్యజింపవలయు ననిన మొట్టమొదట భోగవాసనను విడిచిపెట్టి పిమ్మట భేదవాసనలను భావాభావవాసనలను పరిత్యజింపుము. ఇట్లుసకలవాసనలనుబరిత్యజించి నిర్వికల్పుఁడవైసుఖంబుగానుండుము. ఏయిష్టవస్తువులున్నవో వానియందాస్థలేకయుండుటయే మనోనాశంబు నవిద్యానాశంబునగు. అట్టియనాస్థయే మోక్షంబు. ఆస్థయేదుఃఖంబును కావుననీయనాస్థపురుషప్రయత్నంబుచేతనే క్షణములోఁ సాధింపఁబడుచున్నది. అవిద్యస్వయముగాలేనిదైనప్పటికి నామమాత్రముచేనాకారముగలయవిద్య యిదేమియన్న విచారములేనందున సిద్ధమగుచున్నది. కావునఁబ్రజ్ఞాహీనులయందే చూడఁబడుచున్నది గానివిచారశీలురైనప్రజ్ఞావంతులయందెట్లుగాఁజూడఁబడుచున్నది? అనివసిష్ఠమహామునిపల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. ఓభగవంతా! యవిద్యావైభవంబువలనఁగల్గినగాఢమగుపురుషునియంధత్వమెట్లునశించుచున్నదోమరలనానతీయుడని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓశ్రీరామచంద్రా! మోహమునుక్షీణింపఁజేయునట్టిపరమాత్మను తెలిసికొందమనెడి యిచ్ఛయెంతవఱకుస్వయముగా నుదయించదో అంతవఱకువిద్యదట్టమైన దుఃఖంబులనెడి ముండ్లచెట్లుగల సంసారమనెడివిస్తారమైనచరియలయందు తనతోఁగూడజీవునిత్రిప్పుచున్నది. తనకుపారమైనపరమాత్మనుజూచెడియీయవిద్యకు స్వాత్మనాశమగుచున్నది. కావునసర్వగతమైనబోధయనఁగా జ్ఞానస్వరూపమైనపరమాత్మ చూడఁబడనిచో నాయీయవిద్యస్వయముగా నేలీనమగుచున్నది. ఈయవిద్యయిచ్ఛామాత్రస్వరూపమైనది కావునయిచ్ఛానాశమే మోక్షమనఁబడుచున్నది. అట్టియిచ్ఛారూపమగునవిద్యయొక్క నాశము సంకల్పములేకుండనుండుటమాత్రముచేతనే సిద్ధమగుచున్నది. వాసనయనేరాత్రియించుకంతైనను క్షీణించఁగాచిన్మాత్రమనే సూర్యునియొక్కప్రకాశయనేకారణంబువలన మనంబనెడియాకాశంబున జగద్భ్రమయనెడికాళిమయనఁగా నైల్యము కృశించుచున్నది. అనియిట్లువసిష్ఠమహామునిపల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓమునీశ్వర! స్వల్పమైనను, అధికమైనను, దృశ్యమేదిగలదో యదియేయవిద్యయనియునట్టియవిద్య పరమాత్మభావనచే క్షీణించుచున్నదనియుఁజెప్పఁబడినది. కావుననాపరమాత్మయెట్టిదోయానతీయవలయుననివేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఆత్మస్వరూపనిరూపణము

ఓశ్రీరామచంద్రా! దృశ్యసంబంధరహితమైనట్టియు, సామాన్యమైనచిన్మాత్రమనఁగాప్రకా

శస్వరూపముచే నంతటను బరిపూర్ణమైనట్టియు నేయుపాధియు లేనందున నిట్టిదని చెప్పశక్యము గానిదే చిత్తత్త్వంబు గలదో యది యే పరమాత్మయు, నదియే పరమేశ్వరుండును, ఈబ్రహ్మం బెంతమాత్రము దృశ్యసంబంధరహితంబును, చిన్మాత్రంబునైనదియే కాదు. మఱియెట్టిదనిన నారోపింపఁబడినవస్తు వాయధిష్ఠానమునకన్న వేఱుకానందున దృశ్యంబుగా ప్రతీయమానమగుచున్న యీసర్వజగంబును బ్రహ్మంబే గాని వేఱుకాదు. అట్లగుటవలన మనంబనే పేరుగల కల్పన వాస్తవంబుగా బ్రహ్మంబుకంటె వేఱైనది యొకానొకటియు లేదు. ఇజ్జగంబునందించుకంతైన పుట్టలేదు. మృతిబొందలేదు. కావున జన్మాదిషడ్భావవికారంబులసత్తయు కించిత్తైనను లేదు. స్వయంప్రకాశస్వరూపమైనట్టియు, నంతటను సమంబుగాఁ బ్రకాశించుచున్నట్టియు, నక్షయమైనట్టియు, చైత్యసంబంధరహితమైనచిన్మాత్ర మొక్కటియే ప్రకాశించుచున్నది. నిత్యంబును, వ్యాప్తంబును, నిర్మలంబును, ప్రకాశస్వరూపంబును, నిరుపద్రవంబును, శాంతంబును, శమముచే సమమైనపరిపూర్ణతగల్గినదియు, నిర్వికారంబైనదియు నగుచిత్స్వరూపమైన యాబ్రహ్మమందు స్ఫురించుచున్న యేజ్ఞానము గలదో యది స్వభావంబుచే తనకభిమతమైనదృశ్యము నుశవు మొండకుండ స్వయముగానే సంకల్పించియనుసరించుచున్నది.

చిత్తుమనంబగుట.

ఇట్లు ఏచిత్తు చైతన్యమునుగల్పించి దానిననుసరించుచున్నదో యాచిత్తే మనముగా సంకల్పించుటయనే హేతువుచే మనస్సనఁబడుచున్నది. ఇట్లు సర్వశక్తులుగల్గినట్టియు మహాత్ముఁడైన యాపరమాత్ముని సాన్నిధ్యంబునుండి విభాగమునుగల్పించెడి మనోరూపమైనశక్తి జలమువలన ప్రవాహంబువలెనుదయించినది. ఇట్టిమనోరూపశక్తి సంకల్పసిద్ధమైనందున వాయువువలనఁ బుట్టినయగ్ని జ్వాల వాయువువలననే నశించినట్లే యేసంకల్పంబువలనఁ బుట్టినదో యాసంకల్పంబువలననే నశించుచున్నది. అట్లైన నేసంకల్పంబువలన బంధముగల్గుచున్నది ? ఏసంకల్పంబువలన మోక్షముగల్గుచున్నది ? అని శంకించుకొని మహాత్ముఁడగు వసిష్ఠమహాముని శ్రీరామచంద్రున కిట్లనియె. నిరంతరము నేనుబ్రహ్మము కానన్న దృఢసంకల్పమువలన మనస్సుబంధింపఁబడుచున్నది. ఈసర్వమును బ్రహ్మమేయన్న నిరంతరదృఢసంకల్పమువలన మనస్సుముక్తమగుచున్నది. ఈరెండుసంకల్పంబులను వివరించెద నాకర్ణింపుము. నేనుకృశుండను, దుఃఖితుండను, బద్ధుండను, హస్తపాదాదియుతుండను అని యిట్లు భావానురూపమైన వ్యవహారంబువలనబద్ధుఁడగుచున్నాఁడు. నేనుదుఃఖితుండను కాను. నాకు దేహము లేదు పరిపూర్ణుండను, అద్వయుండను, పరమాత్ముండను నగు నాకు బంధహేతువే లేనందున బంధమెట్లుకల్గుచున్నది. అని యిట్లు భావానురూపమైన వ్యవహారమువలన ముక్తుఁడగుచున్నాఁడు. మఱియు నేను మాంసంబుగాను, అస్థులునుగాను, దేహాదులకన్న నన్యమైనపరమాత్ముండను. అని యిట్లంతస్సునందు నిశ్చయంబుగలవాఁడు క్షీణించినయవిద్యగలవాఁడై దివ్యజ్ఞానసంపన్నుఁడై ముక్తినొందుచున్నాఁడు. ఈయవిద్యయు ప్రబుద్ధుఁడుగాని పురుషునిచేన నాత్మయందాత్మభావనవలనఁ గల్పింపఁబడినదిగాని ప్రబుద్ధివలన గల్పింపఁబడినది కాదు. మఱియు రాజాజ్ఞాప్రకారము మంత్రులెట్లు మనస్సు దేనిననుసంధానము చేయుచున్నదో దానిని సర్వేంద్రియవృత్తులు క్షణములో సంపాదించుచున్నవి. కావున మిక్కిలి యుత్కృష్టమైన పురుషప్రయత్నంబు నాశ్రయించి యత్నవిశేషంబుచే శ్రేష్ఠమైనశుద్ధితో గూడియోగేచ్ఛాభావనను సమూల

ముగా భేదించి మనంబు నుద్ధరింపుము. ఇది సాధనము. వీఁడు నాపుత్రుఁడు. ఇది నా సంబంధమైన
ది. నేనిట్టివాఁడను. అనియీరీతిగానున్న వాసనయేయింద్రజాలరూపముచే బహువిధములుగా
నృత్యము సేయుచున్నది. ఓవత్స! నీవజ్ఞుఁడవుగాక. జ్ఞానివై యీసంసారభావనను విడిచిపెట్టుము.
అనాత్మయనఁగా తానుగాని యీదేహాదికమునందాత్మభావనచేయనఁగా తానన్నభావనచే నజ్ఞానివ
వై యెందుకు దుఃఖించెదవు. ఏదేహముకొఱకైన సుఖదుఃఖములచే నీవవశుండవై తిరస్కరింపఁబడుచు
న్నావో, మూఁగయు జడమున్నునైన ఆదేహము నీకేమగుచున్నదో చెప్పుము. అనఁగా నీకు నీదేహము
నకు నేమిసంబంధమని తాత్పర్యము. ఓశ్రీరామచంద్రా! యేబ్రహ్మము సత్యమైనదో యాబ్ర
హ్మము నరులచే స్మరింపఁబడదు. ఏదృశ్యమసత్యమైనదో యవిద్యవలననుత్పన్నంబగుటచే నవిద్య
యనే పేరుగలయాదృశ్యమే యెదుట చిత్రముగా స్ఫురించుచున్నది. ఏమియాశ్చర్యము! రామభద్రా
నీకొక్కహితము నుపదేశించెద నాకర్ణింపుము. నిర్మలమైన స్ఫటికము చిత్రమైన రక్తపీతాదివస్తువు
లతోఁగూడినప్పుడాయా రక్తిమాదులుగలదిగానున్నట్లు నీవు కార్యములు సేయునప్పుడు రాగాదుల
చేఁదన్మయత్వము నొందకుము. అనివసిష్ఠమహాముని వల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓమహాత్మా!
పద్మపుతీఁగెలతంతువులచే మహాపర్వతంబులు బంధింపఁబడునట్లుగా నవిద్యమానమనఁగా బొత్తిగాలే
నియవిద్యచే నీప్రపంచము దుఃఖముగలదిగాఁజేయఁబడుచున్నది. ఏమియాశ్చర్యము? తృణము వజ్ర
మును బొందినట్లుగా నీజగత్సృష్టియు నట్టియవిద్యచే దట్టమైనబంధముగలదైనది ఇదియిట్లుండనిమ్ము
ఓమహాత్మ! నామనమునందొకసంశయమున్నది. ఏదనఁగా మహాత్ముండైన యాలవణభూపాలుండి
ట్టియాపద యెందువలననొందెనో యావృత్తాంతంబానతీయఁదని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. అల
వణభూపాలుఁడు మనోభ్రమచేఁ జండాలత్వము నెట్లుపొందెనో యుత్తమమైనయావృత్తాంతంబంతయు
వివరించెద నాకర్ణింపుము. మనఃకృతమైనకర్మములకు మనంబే కర్తయు గావున స్వకృతమైనకర్మఫ
లమును మనంబేయనుభవించుచున్నది. శరీరము కర్తయు గానందున నాకర్మఫలమును శరీరమనుభ
వించదు. ఈయర్థము నెందువలనఁ దెలిసికొనియెదవో దానిని జెప్పెద నాకర్ణింపుము. హరిశ్చం
ద్రకులసంభూతుండైన యాలవణభూపాలుండొకకాలంబున నేకాంతస్థలంబున గూర్చుండి యిట్లు
చింతించెను. నాపితామహుఁడైన హరిశ్చంద్రమహారాజు రాజసూయాధ్వరమును గావించెను. కా
వున నామహాత్ముని కులమునఁ బుట్టిననేను మానసంబుచేనైన నాయాగంబును జేసెదనని చింతించి తనమ
నంబు చేతనే దానిసంభారములన్నియు సమకూర్చుకొని రాజసూయాధ్వరదీక్షను ధరించి ఋత్వి
క్కులను బూజించి మునీంద్రులనర్చించి దేవతామంత్రణము గావించి జ్వలనునిఁ బ్రజ్వలింపఁజేసి సకల
కృత్యములను జక్కగానల్పి యథేచ్ఛముగా మనస్సుచే రాజసూయాధ్వరము సల్పుచున్న యాయజ
మానునికి సంవత్సరాంతమైన పిమ్మట నాయుపవనమందు మనంబుచేతనే దేవర్షిద్విజపూజలొనర్చి తన
సకలధనంబులను బ్రాహ్మణులు మొదలైన సకలభూతంబులకును యథేచ్ఛముగా నొసంగి సర్వస్వ
మును దక్షిణగా సమర్పించి మిగులసంతసింపుచు నిట్లు శ్రద్ధాభక్తులతోఁ గూడి తనమానసంబున రాజ
సూయాధ్వరము గావించి దినాంతమునందాలవణభూపాలుఁడు మేలుకొని బహిర్ముఖుఁడై వ్యవహారప
రుఁడయ్యెను. ఇట్లాలవణుఁడు తనమనంబున రాజసూయాధ్వరమును గావించె. కావున దానిఫలంబా
మతనమనంబున నేపొందెను. కాఁబట్టి యో శ్రీరామచంద్రా! చిత్తనరుండే సుఖదుఃఖంబుల ననుభవిం
చునని యెఱుంగుము. ఇకశాంబరికుని వృత్తాంతమును జెప్పెద నాకర్ణింపుము. మున్నా శాంబరికుఁడా

నరకమువచ్చినప్పుడచ్చట నేనుండి నేను ప్రత్యక్షముగాఁ గాంచితిని. వాఁడచ్చటనుండి చనినపిమ్మట నా రాజా చేతనున నచ్చటి సభ్యుల చేతను మోహనివృత్తికి నిది యేమి యని ప్రయత్నము చేసినను గలిగినవాఁడనై దివ్యదృష్టి చేఁజూచి వారితోఁ జెప్పిన మాట లేమనిన వినుము. రాజసూయాధ్వరమును జేసిన రాజులు నానాదశలతోను పండ్రెండు సంవత్సరంబులతిదుఃఖము ననుభవింతురు. హరిశ్చంద్రా! యుధిష్ఠిరాదులట్లనుభవించిరని యప్పుడు చెప్పితిని కావున నాలవణభూపాలుఁడు పండ్రెండు సంవత్సరంబులు మానసిక దుఃఖము ననుభవించుటకొఱకు దేవేంద్రునివలనఁ బంపఁబడిన దేవదూత శాంబరికుని యాకారమును ధరించి యంబరంబునుండి వచ్చి రాజసూయకర్తయగు నాలవణభూపాలునికి పూర్వోక్తప్రకారంబుగా నాపద నొసంగి సిద్ధసంఘంబులచే వ్యాప్తమైన యాకాశమార్గంబునఁ జనియె. ఓశ్రీరామచంద్రా! యింక జ్ఞానాజ్ఞానభూమికలవివరమును జెప్పెద నాకర్ణింపుము.

జ్ఞానాజ్ఞాన భూమికలవివరము.

అజ్ఞానభూమిక యనఁగా నజ్ఞానావస్థ సప్తపదయనఁగా నేడంతస్థులుగలది. ఈప్రకారముగా నేజ్ఞానావస్థయు నేడంతస్థులుగలది. ఇతరస్థానములకొన్ని యంతస్థులసంఖ్యలుగాఁగలవు. ఈయంతస్థులలో నొకదానికొకటి మూలమైయున్నది. ఈభూమికలు భూమికానుసారమైన ఫలముల నొసంగుచున్నవి.

జ్ఞాన్యజ్ఞాని లక్షణము.

ఓశ్రీరామచంద్రా! ముందుగా జ్ఞానియొక్కయు, నజ్ఞానియొక్కయు, లక్షణమును జెప్పెద నాకర్ణింపుము. దేహాద్యుపాధిరహితమైనట్టియు జ్ఞానముమాత్రమే స్వరూపముగాఁగలవర మనఁగా సర్వోత్కృష్టమైన స్వస్వరూపమందుటయే ముక్తియనఁబడుచున్నది. ఆత్మవ్యతిరిక్తమైన దేహాదికమందు తానుగానుండుటయే స్వరూపవిభ్రంశము అనఁగా స్వరూపమును విడుచుట. ఇదియే బంధమనఁబడుచున్నది. ఈజ్ఞాతాజ్ఞత్వ లక్షణమును వివరించెద వినుము. దృశ్యసంబంధరహితమైన సన్మాత్రస్వరూపముగుయే జ్ఞానస్వరూపముగలదో యదియే స్వస్వరూపము. దీని నెల్లప్పుడును తానుగా ననుసంధానము సేయుచునందువలన చలించకుండ నెవరుందురో వారలకజ్ఞానమువలన సంభవించెడి రాగద్వేషాదులు కలుగఁజాలవు. కావున వారలే జీవన్ముక్తులనఁబడుచున్నారు. చేత్యార్థమనఁగా దృశ్యవస్తువునందు చిత్తుయొక్క మునుఁగుట అనఁగా చిత్తునయందు కల్పింపఁబడిన దృశ్యంబులతోఁగూడి యుండుటవలన నాదృశ్యమే స్ఫురించుచు జ్ఞానపదార్థము స్ఫురించకుండనుండుట యేదిగలదో యట్టిచిన్మజ్జనమే స్వరూపవిభ్రంశము. ఇదియే మహామోహముగాని యింతకన్న నన్యమైన మోహామిదివఱకు గలుగలేదు. ఇంక ముందు కలుగబోదు. ఓశ్రీరామచంద్రా! స్వరూపస్థితి నివివరించెద వినుము.

స్వరూపలక్షణము.

ఒకవస్తువును స్మరించుచున్న మనస్సుమఱియొక వస్తువును స్మరింపఁబోయినప్పుడు మున్ను స్మరించుచున్న వస్తువును విడిచి రెండవవస్తువును బొందకుండ నారెంటిమధ్యను దృశ్యసంబంధరహితమైన జ్ఞానమాత్రస్థితి యేదిగలదో సంకల్పాదికళంకరహితమైన యాస్థితియే స్వరూపస్థితి యనఁబడుచున్నది. అనఁగా దృశ్యానుసంధానరహితమైన మనస్సే స్వరూపమని తాత్పర్యము. శిలాంతస్థితివలె నఖిలసంకల్పములును శాంతించినస్థితి యేదిగలదో, జడత్వంబును, గాఢనిద్రయు లేకుండ కేవలజ్ఞానమాత్రస్వరూపమైన యాస్థితియే స్వరూప మనఁబడుచున్నది. అనఁగా సంకల్పములును, జడత్వమును లేకుండ

మున్న కేవలజ్ఞానమాత్రమే స్వరూపమని తాత్పర్యము. దేహాద్యులు తానన్న యభిమానము వలనఁ బుట్టిన నానాత్మికభేదము చిన్మాత్రస్వరూపుఁడైన తానంతట పరిపూర్ణుఁడై యున్నాఁడన్న భావనచేఁ బోగొట్టఁబడుచుండఁగా వంచలత్వమనఁగా దృశ్యస్ఫురణయు, జడత్వంబును, లేకుండనున్న చిత్తస్వరూపమే స్వరూపమనఁబడుచున్నది. అనఁగా వాఁడు నేను తాననెడి భేదము లేకుండ, దృశ్యస్మరణము లేకుండ, సుషుప్తివంటి జడత్వము లేకుండ, పరిపూర్ణమైయున్న చిత్స్వరూపమే స్వరూపమని తాత్పర్యము. ఆస్థితిస్వరూపమందారోపింపఁబడిన అజ్ఞానభూమికలను జెప్పెద నాకర్ణింపుము.

అజ్ఞానభూమికలు.

ఓ శ్రీరామచంద్రా! బీజజాగ్రత్తయు, జాగ్రత్తయు, మహాజాగ్రత్తయునను జాగ్రద్దశలు మూఁడు. జాగ్రత్స్వప్నంబును, స్వప్నంబును, స్వప్నజాగ్రత్తయునను స్వప్నదశలు మూఁడు. సుషుప్తిదశ యొకటియు నివి సప్తవిధమోహంబులు. ఇవి యొకదానితో నొకటి కలిసి యనేకనామభేదములచే నొప్పుచున్నవి. అందు మొదటి బీజజాగ్రత యొక్క లక్షణమును జెప్పెద వినుము.

బీజజాగ్రత.

ఆత్మస్వరూపమైనట్టియు, శుద్ధమైన చిత్తుయొక్క దృశ్యమైన యుపాధియచే కళంకములేనట్టియు, అంతవలన నే యుట్టిదని చెప్పశక్యము గానట్టియు, ముందు గాఁగల చిత్తము, జీవము, మొదలైన నానాశబ్దార్థములకును స్థానమైన మొట్టమొదటి యే బహిస్స్ఫురణము గలదో అది బీజమనఁగా కారణరూపమైన జాగ్రతయగుటచే బీజజాగ్రత్తయనఁబడుచున్నది. అనఁగా చిత్తుయొక్క బహిస్స్ఫురణమే బీజజాగ్రతయని భావము. ఇదియే జ్ఞప్తికి నూతనావస్థయని కొందఱందురు.

జాగ్రతలక్షణము.

ఇంక జాగ్రతస్థితి నెఱింగించెద వినుము. ఈజాగ్రతయే జ్ఞానస్వరూపమైన పరమాత్మకు నూతనావస్థయనఁబడుచున్నది. పరాత్పరమైన యాత్మవలన నూతనంబుగాఁ బుట్టిన చేతనంబనేఁగా జీవునకు వీఁడు, నేను, ఇది, నాయది, యనెడి ప్రత్యయంబనఁగా నేభేదజ్ఞానము గలదో పూర్వపు వాసనలతోఁ గూడనందున స్వచ్ఛమైనట్టియు, ఇదే ప్రథమముగా నుత్పన్నమైన యాప్రత్యయమే జాగ్రతయనఁబడుచున్నది.

మహాజాగ్రత.

ఇంక మహాజాగ్రత్తలక్షణము జెప్పెద నాకర్ణింపుము. వీఁడు, వాఁడు, నేను, ఇది, నాయది యనెడి ప్రత్యయము జన్మాంతరవాసనావశంబునఁ బుట్టినందున దృఢమైయున్నట్టాయెనా ఆప్రత్యయమే మహాజాగ్రతయనఁబడుచున్నది.

జాగ్రత్స్వప్నము.

ఓ శ్రీరామచంద్రా! ఇంక జాగ్రత్స్వప్నమును జెప్పెద వినుము. వాసనాప్రకర్షయనఁగా నభ్యాసశక్తిచే దృఢమైనను లేక అభ్యాసశక్తి లేనందున దృఢముగాకున్నను, ఏవిధంబైనను మనస్సుచే వస్తువనఁగా భావింపఁబడెడు వస్తువుల తో వ్యక్తతాదాత్మ్యమును బొందినట్లుగా కల్పనలయు

న్న పురుషునిచేఁ బ్రవర్తింపఁజేయఁబడుచున్న యేమనోరథపరంపరగలదో యదిజాగ్రత్స్వప్నమనఁబడుచున్నది.

ఈ మహాజ్ఞాన భూమికలయందుఁ జెప్పఁబడెడి స్వప్నము ప్రసిద్ధమైన స్వప్నమునను సరించియుండుట వలన నా ప్రసిద్ధస్వప్నము యొక్క భేదమును జెప్పెదవినుము. ఒకచంద్రునియందిద్దరుచంద్రులుండియు శుక్తియందు రజతమనియు, మరుమరీచికలయందు నదియనియు నీమొదలయినభేదంబువలననఁగా ద్విచంద్రాది భ్రాంతివిషయమైనజ్ఞానమువలన ననేకప్రకారములుగానున్న భ్రాంతియొక్క యేయభ్యాసముగలదో అనఁగా మాటిమాటికి నేప్రవృత్తిగలదో అట్టియభ్యాసమును జాగ్రదవస్థలవలనఁబొందిన అనఁగా స్వప్నప్రతీతియందు జాగరితసంస్కారజన్యమగుటవలన నట్టిజాగ్రత్సంస్కారమునుబొందిన ప్రసిద్ధమైన స్వప్నావస్థ యనేకవిధములుగానున్నది. అనఁగా ప్రసిద్ధస్వప్నము జాగ్రత్సంస్కారము వలనఁ గల్గుచున్నందున జాగ్రత్తయందుఁబొడమిన యనేకవిధములైన భ్రాంతిపరంపరలతోఁగూడి బహువిధంబులుగానున్నదని తాత్పర్యము.

స్వప్నము.

ఓ శ్రీరామచంద్రా! ఇంక భూమికలయందైన స్వప్నమును జెప్పెదవినుము. ఈపదార్థజాతము నాచే నల్పకాలమునఁ జూడఁబడినదని తెలియుచున్న పురుషునికిని కాలవైపుల్యముయొక్క విమర్శవి … డనున్నదో యాపదార్థజాలము కేవలము పరమార్థముగఁగా నిజమని స్వతస్సిద్ధమయినదని తోఁచుచున్నదో యాదశ స్వప్నమనఁబడుచున్నది.

స్వప్నజాగ్రత.

ఇంక స్వప్నజాగ్రతయొక్క లక్షణమును జెప్పెద నాకర్ణింపుము. చిరకాలము నిజమైనజ్ఞానము లేనందున చిరకాలమున్నట్టియు అజ్ఞానముచే వ్యాప్తమైనందున స్థూలదేహస్మరణము లేనట్టియు జాగ్రద్దశవలె నేచిరకాలమనువృత్తమైన స్వప్నమేదిగలదో యదిస్వప్నజాగ్రత్తయనఁబడుచున్నది ఇదిజాగ్రద్దశయందును స్ఫురించుచున్నది.

సుషుప్తి.

ఇంక సుషుప్తిలక్షణమును జెప్పెదవినుము. ఈ జెప్పఁబడిన షడ్విధావస్థలయొక్క పరిత్యాగముగలుగునప్పుడు … రాగ … సుఖదుఃఖముల ననుభవించుటయందు సమర్థమైనట్టియు జడమగు జీవస్థితి యేదిగలదో యదిసుషుప్తి యనఁబడుచున్నది. అనఁగా బీజజాగ్రతమొదలయిన షడవస్థలకంటె వేరైనట్టియు, జా … యు. రాగద్వేషములకు హేతువైనంతటి సమాధి మొదలగునయవస్థ … వేరైన యవస్థను సుషుప్త్యవస్థయని తాత్పర్యము. ఈ యవస్థయందీజగంబులో … యవిద్యారూపమయిన తమస్సున మునిఁగినదగుచున్నది. ఈ చెప్పఁబడిన సప్తావస్థలే యజ్ఞానభూమికలు, నానావిభవస్వరూపంబులగునివియొక్కొక్కటి నూతెవివిధంబులుగ నుండునని యెఱుంగుము.

జ్ఞానభూమికలు.

ఇంక జ్ఞానభూమికలను జెప్పెద సాకల్యంబుగా నాకర్ణింపుము. నరుండు నీటనెత్తింగ జేని మగల సంసారరూపమైన మోహమను నడిపంకంబున మునగడనియెఱుంగుము. ఈ జ్ఞానభూమికలను వాదులు బహుభేదంబులుగాఁ జెప్పుదురుగాని యిందు సుఖప్రదంబులగుటచే నీసప్తభూమికలే నాకభిమతంబులయినవి. ఈ సప్తభూమికలనెఱుంగుటయే జ్ఞానంబనియు, తెలియఁదగినయాత్మవస్తువును తానుగా తెలియఁజేయుటచేనిదియే ముక్తియనియు, ఆముక్తియీభూమికలయందంతర్గతమయియున్నదనియుఁ జెప్పఁబడియె.

ఇందు మొదటిది శుభేచ్ఛయనియు, రెండవది విచారణయనియు, మూఁడవది తనుమానసయనియు, నాల్గవది సత్త్వాపత్తియనియు, ఐదవది యసంసక్తియనియు, ఆఱవది పదార్థాభావనయనియు, ఏడవది తుర్యగయనియుఁ జెప్పఁబడును. ఏముక్తివలన తిరుగ శోకమునొందరో యాముక్తి యీ భూమికలయందున్నదని చెప్పఁబడుచున్నది. ఇఁక నీ భూమికల నిర్వచనము వినుము.

శుభేచ్ఛాలక్షణము.

మొదటిదైన శుభేచ్ఛ యెట్లుంటివేని, ఎందుకిట్లు మూఢుండనైయుంటిని, ఇటుమీఁదటనైనను సజ్జనులతోఁ గూడి యధ్యాత్మశాస్త్రప్రసిద్ధములయిన న్యాయంబులచే సాధనచతుష్టయపూర్వకముగా నాత్మస్వరూపమును దెలిసికొనియెదననెడి యిచ్ఛయే శుభేచ్ఛ యనఁబడుచున్నది. ఇఁక రెండవదియైన విచారణాలక్షణమును జెప్పెద వినుము.

విచారణ.

సాధుశాస్త్రములయొక్కయు, సజ్జనులయొక్కయు, సంపర్కంబువలన వైరాగ్యవృద్ధితోఁ గూడ సదాచారప్రవృత్తియనఁగా నిరంతరము నాత్మస్వరూపమును ననుసంధానము చేయుచుండుట యేదిగలదో యదియే విచారణ యనఁబడుచున్నది.

తనుమానస.

మూఁడవదైన తనుమానసలక్షణమును జెప్పెద వినుము. పూర్వ పూర్వభూమికాభ్యాసము త్తరోత్తరభూమికా సిద్ధివిషయమందు సాధనమగుచున్నది గావున శుభేచ్ఛావిచారణలచే సిద్ధమయిన నిరంతరాత్మానుసంధానంబువలన విషయంబులయందనాదరణమేదిగలదో అదియే తనుమానస యనఁబడుచున్నది. ఇదియే తనువాసనయనియును జెప్పఁబడుననఁగా నింద్రియార్థంబులయందనురాగములేని చిత్తము తనుత్వంబునొందుచున్నదని తాత్పర్యము.

సత్త్వాపత్తి.

ఇఁక నాల్గవదైన సత్త్వాపత్తిలక్షణము జెప్పెద వినుము. మున్ను జెప్పఁబడిన మూఁడుభూమికలయొక్క చిరాభ్యాసంబువలన విషయంబులయందు వైరాగ్యవశంబున ననఁగా చిత్తము ప్రసరించకుండ నుండుట యేదిగలదో తత్సామర్థ్యంబువలన చిత్తము నిరుపాధికమయి సత్త్వస్వరూపమయి నిశ్చలంబుగ నుండుటయే సత్త్వాపత్తి యనఁబడుచున్నది.

అసంసక్తి.

ఇంక నైదవదియగు నసంసక్తిలక్షణమును జెప్పెదవినుము. ఈనాల్గు దశలయొక్క నిరంతరాభ్యాసముచే హేతువువలన రూఢమగుస్వాత్మానందానుభవరూపమయిన చమత్కారముగల్గుటచే భోగంబులయందాసక్తిరాహిత్యరూపమయిన ఫలమునిచ్చుదశయేదిగలదో యదియే అసంసక్తి యనంబడుచున్నది.

పదార్థాభావన.

ఇంక నాఱవదైన పదార్థాభావన లక్షణమును జెప్పెదవినుము. మున్నుచెప్పంబడిన యయిదుభూమికలయొక్క దృఢాభ్యాసంబువలన స్వాత్మారామత యనంగా స్వస్వరూపసుఖానుభవము గల్గినయట్టి సంతోషమువలన నుండైన యత్యాసక్తిచేబాహ్యాభ్యంతర పదార్థములయొక్క స్ఫురణలేనంతమాత్రముచే తదభ్యాసములయొక్క యత్నవిశేషంబుచే చిరకాలమునకు దేహాదిప్రపంచజ్ఞానము దేనియందుగల్గుచున్నదో యదిపదార్థాభావన యనంబడుచున్నది. అనఁగా నెల్లప్పుడు నాత్మనిష్ఠగల్గుటచేఁ బ్రపంచజ్ఞానము లేకుండ నుండుటయే పదార్థాభావనయని తాత్పర్యము.

తుర్యగ.

ఇంక తుర్యగయనెడి యేడవభూమికను జెప్పెదవినుము. ఈచెప్పిన యాఱువిధభూమికలయొక్క చిరాభ్యాసంబువలన భేదప్రపంచస్ఫూర్తిలేనందున్న చిత్తవిక్షేపములేకుండ స్వస్వరూపముచేతనే యుండుట తుర్యగయనెడి భూమికయనంబడుచున్నది. తుర్యగయనఁగా జాగ్రత్స్వప్నసుషుప్తులనెడి యవస్థాత్రయంబున నతిక్రమించి నాలవదైన స్వరూపమును బొందినదని తాత్పర్యము, ఈతుర్యావస్థ జీవన్ముక్తులయందును తుర్యాతీతపదము విదేహముక్తులయందును వుదయించుచున్నదని యెఱుంగుము.

ఏ మహాత్ములీ సప్తభూమికలను బొందెదరో యాపుణ్యాత్ములే ఆత్మారాములును, మహాత్మపదంబునఁ బ్రకాశించువారలును, అట్టిజీవన్ముక్తులును సుఖదుఃఖదశలయందు సక్తులుగాకుండనుందెదరు. భోజనాదికము దేహయాత్రకు ప్రస్తుతకార్యమగుటచే నాకస్మాద్భోజనాదికమును జేయుదురు, ఒకప్పుడు చేయకుందురు, పార్శ్వస్థులయిన శిష్యాదులచే సమాధివలన మేల్కొలుపబడినవారలయి గాఢనిద్రనుండి మేల్కొలుపఁబడినవారలా నిద్రాసుఖంబును విడువకుండ సంచరించినట్లు సమాధినుండి లేచినప్పటికి నాత్మానుసంధానసుఖమును విడువక యేభోజనాదికృత్యములు సల్పెదరు.

ఈ భూమికాసప్తకము ధీమంతులకే గోచరమగుచున్నది. ఆనెైనప్పటికిని పూర్వజన్మసంస్కారమహిమచే పశుమ్లేచ్ఛాదులయినప్పటికి గర్భేంద్రియామీమపంబలే నీజ్ఞానదశనుబొందినజీవన్ముక్తులయినను విదేహముక్తులయినననుచున్నారు. సంశయములేదు. జ్ఞప్తియనఁగా జ్ఞానము. అది యవిద్యవల్లనయిన గ్రంథియొక్క విచ్ఛేదస్వరూపమయినది. ఎట్లనిన ఆత్మకు ననాత్మయయిన బుద్ధ్యాదులకు నన్యోన్యతాదాత్మ్యారోప స్వరూపమయిన యేయవిద్యాగ్రంథిగలదో దీనినాత్మానాత్మవివేకరూపమయినజ్ఞానముచే నిదియాత్మ యనియు నిదియనాత్మ యనియు విభజించుటయే భేదించుట

ఇట్లు భేదింపఁబడిన యవిద్యాగ్రంథి గలవారలై ముక్తులగుచున్నారు. ఈగ్రంథిచ్ఛేదమను ఎండమావులు మొదలగువానియందు జలబుద్ధ్యాదులు నివర్తించుటయెంతమాత్రమో అంతమాత్రమేయని యెఱుంగుము. అనఁగా నాత్మయే దేహాదులనియు, దేహాదులే యాత్మయనియు, నిట్టి విపరీతజ్ఞానమేదిగలదో దానియొక్క నివృత్తిస్వరూపమయినదని తాత్పర్యము.

ఇట్లు ఘనమైన మోహమును ధరించినవారలే పరమపదంబు నొందినవారలును, స్వరూపలాభపరులును, మున్ను చెప్పఁబడిన యీభూమికలయందున్నవారలు, యేమహాత్ములీభూమికలయందభ్యాసాతిశయంబుచే జీవించుచుందురో జయింపఁబడిన యింద్రియంబులనెడి శత్రువులుగల యామహాత్ములే నమస్కరింపఁదగినవారలు. ఏపదంబున సామ్రాజ్యస్వారాజ్యాది పదంబులుగూడ తృణంబుపలె తుచ్ఛంబులుగాఁ దోఁచుచున్నవో యట్టి సారవయిన పదంబును వారలె పొందఁగలరని యానతిచ్చి మరల శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యీజ్ఞానభూమికలే యోగభూమికలనియు వ్యవహరింపఁబడుచున్నవి. ఎందువల్లనంటె యోగము మనశ్చాంచల్యనివృత్తికి హాయనగుటచే నట్టియోగస్థులు యీభూమికలు కావున నవియోగభూమికలని తాత్పర్యము. ఈ భూమికలచేఁ బొందఁదగిన పరబ్రహ్మమెట్టిదంటివేని తత్స్వరూపమును నిరూపించెద వినుము.

బ్రహ్మస్వరూపము.

ఏవస్తువునందు నీవనుటయు, నేననుటయు, తాననుటయు, పరుఁడనుటయు, నిట్టిభేదకల్పనయొక్కప్పుడైన లేశమయినను లేదో ఉన్నదనియు, లేదనియు, నట్టిభావాభావనిబంధనయు లేదో అట్టిసర్వాత్మకంబును, నిర్వికారంబును, నిర్వాణంబును, చిదాకాశరూపమయిన తనయందె యుండునదియును, శాశ్వతంబును, శివంబును, నిర్దోషంబును, అనారోపితంబును, నామజాత్యాదిరహితంబును, కారణరహితంబును, కారణముగానిదియును, కార్యంబుగానిదియును, మధ్యంబు నంతంబును లేనిదియును, కల్పింపఁబడిన నానారూపాత్మక ప్రపంచమునకన్న విలక్షణంబగుటచే సర్వంబును గానిదియును, సర్వాధిష్ఠానంబగుటచే సర్వంబునైనదియును, మనస్సువాక్కులచే గ్రహింపశక్యముగానిదియును, శూన్యంబగు నాకాశాదికమునకంటె శూన్యతరంబును, తనకన నధికమయిన సుఖము లేనందున విషయసుఖంబులకన్న సుఖతరంబయినదియును, పరమాత్మవస్తువును దెలియజేసెడి ప్రమాణంబులు లేనందున నసంవేద్యంబును, బ్రహ్మానందంబునకన్న నవేక్షింపఁదగిన యానందము లేనందున సకలసంసారరసంబులకు నివర్తింపఁజేయునదియగుటచే సకలమయిన యాశలకు నంతమయినదియును, అన్నిటికి నిత్యానందప్రమాణంబగుటచే నాత్మవేదనంబును, వ్యాప్తంబునునై ప్రకాశించునది బ్రహ్మంబనియెఱుంగుము.

ఓ శ్రీరామచంద్రా! యిట్లు సప్తభూమికాన్వితంబగు నీజ్ఞానంబు నీకొఱకుఁ జెప్పఁబడినది ఇఁక నవిద్యామాహాత్మ్యమును జెప్పెద నాకర్ణింపుము. మున్ను చెప్పినరీతిగా నా లవణభూపాలుండట్లు భ్రాంతుడయిన భ్రమను జూచి రెండవదినంబున నామహారణ్యంబు జాండాలుఁడై పోవుచుండగా నేనెన్నటు మేటిదుఃఖంబు నొందినట్లుంటిని. యామహారణ్యంబు వింధ్యపార్శ్వంబున నుండఁగలదు ఆ దర్పణంబున ప్రతిఫలించినదెందుకు తెలుపఁబడుచున్నది.

కావున నచ్చటికేగి చూచెదనని నిశ్చయించి తిరుగా దిగ్విజయము సాకున మిషచే మంత్రు లతోఁ గూడ వింధ్యపాంతమహారణ్యంబున సూర్యుం డంబరంబున వలెఁ దిరిగి యొకప్రదేశంబునను గ్ర మయిన మహారణ్యంబును బ్రత్యక్షమయిన చింతనవలె పరలోకభూమిని వలెఁ గాంచి యచ్చట నంతట సంచరించుచు నాయావృత్తాంతంబులన్నియు నడుఁగుచు నచ్చటచ్చటఁ గరిఁగవానిని లాఘుచు నచ్చటి వ్యాధపుల్కసాదులఁ గాంచి మిక్కిలి యాశ్చర్యము నొందుచు నాయాస్థలంబులు అచ్చ ట్లటి జనంబులు మున్ను జూచినట్లు గానున్నందున నతిసంభ్రమించుచే మాటిమాటికీ వానిని గాంచుచు నత్యాశ్చర్యము నొందుచు మంత్రులతోఁ గూడ నావనాంతంబున కేగియున్నచోట తానున్నప్పుడు చూచిన స్త్రీపురుషాదులు గల్గియున్నట్టియు, ధూమము నేధూసరవర్ణములయిన గృహాదులుంగల చండాలవాటికను గనుంగొని యచ్చటకన్నీరొలికినట్లుగా నేడ్చుచున్న స్త్రీలమధ్యను డియుండి దుఃఖ మం టఁ జెదిరిపోయిన బంధువులను గూర్చి విచారించుచు నోపుత్రులారా! మీరెందు పోయితిరో యో పుత్రీ! యీ దుర్విధిచే నీవు దూరమయితివి గదా.

అహహా! ఓ రాజపుత్త్ర!! నీ యంతఃపురమందున్న సుందరులందఱిని విడ నాడి నా సుతయందు రతినొందితివి ఇది యనుస్థిరంబు గాదా యౌఁగదా! ఇఁక నే మందు ఓ సుందరాకారా! యని విలపించుచున్న యొక వృద్ధపుల్కసింగాంచి తన దా సీలచే నూరడించి యాలవణుండిట్లడిగెను ఓ పాలతీ! యిందు రాజపుత్త్రుం డెందు కు నివసించెను అతనికి భార్యయగు నీసుత యెవతె అతనిసుతులెవ్వరని తనయత్త నడుగఁగా నదిరాజును జూచి యో రాజపుంగవా! యీ పుల్కసులపల్లె యందున్న నా పుత్త్రియగు పుల్కసపతికి శశిసమాకృతిగల కన్యకగలెను.

దైవయోగంబున నింద్రసమునైన యొక రాజేంద్రుఁ డిచటికేతెంచఁగా నా సుతయతని పతిగా వరించి సకలసౌఖ్యంబులనొందుచు నా సుతను నిరువురు సుతు లను గనియెను. ఇంతట కొంతకాలంబునకు కష్టతరంబైనయనావృష్టిదోషము గల్గ గా నీగ్రామవాసులా కష్టంబున కోర్వజాలక సర్వజనులును ఈగ్రామంబు విడిచి దూరంబుగాఁ జనియు మునిల్లుజొచ్చిరి, కావునవారల కీతిఁ విచారించుచుంటిమని యాపుల్కసిపల్కఁగా నాలవణుఁడప్పల్కులాలించి మిగుల విస్మయంబంది సచి వులం గాంచి చిత్రలిఖిత ప్రతిమవలె నిశ్చేష్టుండై కొంతకాలంబునకుఁ దెలివొంది దానమానాదులచే నాయింతులనోదార్చి మంత్రులు గొల్వఁగా తనపురంబులలోఁ గూడా సకలశోభలచే విభాసమానంబగు తనపట్టణంబును పురజనులచే నమస్క రింపఁబడుచుఁ బ్రవేశించి తెలియఁబడిన యవిద్యావైభవంబు గల యాలవణభూ పాలుఁడు మరలనేరీతిగానైనను భ్రమనొందకయుండునట్లుగా నప్పుడు నాచే బో ధింపఁబడియెను.

కావున నో శ్రీరామచంద్రా! అయవిద్య యిట్లు మహాభ్రమను గల్గఁజేయు చున్నది. సత్తను సత్తను, నాయసత్తను సత్తను అత్యల్పంబుగా నొంచుచున్నది. అనఁగా నున్నది లేట్లుగాను లేనిది యున్నట్లుగాను నిముసములోఁ జేయుచున్నదని తాత్పర్యము.

అని యిట్లు వసిష్ఠమహామునివల్కఁగా శ్రీరామభద్రుం డిట్లనియె. ఓ భగవంత! స్వప్నమందుఁ జూడఁబడినవన్నియు నిజంబుగా నెట్లు చూపట్టెనోయనెడి సంశయము పాయకున్నది కావున నానతియ్యుమని వేడఁగా వసిష్ఠమహాముని యిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! యీ సర్వంబును అవిద్యవలన సంభవించుచున్నది ఇది ముందుఁ జెప్పఁబడెడి గాధివృత్తాంతంబున స్పష్టము గాఁగలదు.

మఱియు కాకతాళీయమనఁగా కాకాగమనమునకును తాళఫలపతనమునకును దైవవశంబున సంబంధము గల్గినట్టుగా చిత్తంబులయొక్క వాసనావశంబున చిత్తంబులయందున్న వ్యవహారంబులన్యోన్యము నేకీభవించుచున్నవి మఱియు నైంద్రజాలికునియొక్క పింఛంబు త్రిప్పుటయనెడి చేష్టచే నాదినంబున నా రాజేంద్రుని యొకలనే యవిద్యయుల్లసిల్లెనో యా యవిద్యయే రెండవదినంబునఁ గూడ కల్గినది, ఆలవణునిచే తత్కాలంబున ననుభవరూపమైన యే భ్రాంతి పొందఁబడెనో యట్టియనుభవమే వింధ్యపుల్కసులచిత్తంబుచేఁ బొందఁబడినది.

మఱియు లవణసంబంధంబగు సంసారప్రయోజనప్రతీతి యేదిగలదో యది వింధ్యపుల్కసులచిత్తంబునను అవింధ్యపుల్కసులయనుభవంబే యా రాజేంద్రుని చిత్తంబునను ఇవ్విధంబుగా రూఢంబయ్యెనని నీవు గ్రహింపవలయును. ఒకనియందుఁ గల్గిన భ్రాంతియే యితరునియందును గల్గుట నిత్యంబు గాదు. భ్రాంతిక వ్యవహారయోగ్యత యెట్లంటివేని ఏ కారణంబుచే సకలపదార్థంబులకును జ్ఞానంబుకంటె వ్యతిరేకంబుగా నితరమైనసత్త లేదో యా కారణంబుచే విషయములైన పదార్థంబులను బొందుటకును జెలివియే శరణంబనే న్యాయంబుచే నా వ్యవహారస్థితికిని జ్ఞానమువలననే సత్త గల్గుచున్నదని తెలియుంగుము.

హితోపదేశము.

శ్రీరామచంద్రా! యింక హితము నుపదేశించెద నాకర్ణింపుము. ద్రష్టృదర్శనదృశ్యంబులలోఁ జూచెడియాత్మయొక్క రూపమెట్టిదనినఁ జూచువాఁడనియుఁ జూపనియు జూడఁబడునదియనియు నీ మొదలైన యుపాధులు లేనట్టియు నన్నిటిని బొందియున్నట్టియు జ్ఞానమాత్రస్వరూపమైన నిర్మలంబగు నేరూపముగలదో యట్టిశుద్ధచైతన్యమే బ్రహ్మంబని తెలియుంగుము. మఱియు మనస్సు ఒకప్రదేశమునుండి మరియొకప్రదేశమునకు కదలునప్పుడు ఏప్రదేశంబు బొందకుండ నామధ్యావస్థయందున్న మనస్సుయొక్క నే రూపము గలదో యనఁగా విషయధర్మమనఁగా దృశ్యధర్మమైన జడత్వంబును చేతనధర్మమైన తెలివియనఁగా వృత్తిజ్ఞానంబును మనోధర్మమైన మననమనఁగా సంకల్పంబును లేకుండనున్నట్టియు జ్ఞానమాత్రస్వ

రూపమైన యారూపమే పరమాత్మస్వరూపముగావున నీవెల్లప్పుడును తన్మయుఁడవుగమ్మా. అనఁగా నదియే స్వరూపమని భావింపుమని తాత్పర్యము.

మఱియును జాగ్రత్స్వప్నసుషుప్తులనెడి యుపాధులు లేనట్టియు సర్వావస్థలయందు సమవృత్తమైనట్టియు, ద్రష్టృదృశ్యోపాధియనఁగా జాడ్యాదియుపాధిరహితమైనట్టియు దృశ్యవ్యతిరిక్తమైనట్టియు నియుక్తమే స్వరూపముగలదో తన్మయుఁడవుగమ్మా. శిలయందున్న హృదయంబువలె సంకల్పవికల్పంబులు లేనట్టియు జడత్వము లేని యేరూపంబుగలదో తన్మయుఁడవుగమ్మా. దృశ్యప్రపంచవాసనచే విడువఁబడనివాఁడవైయు తృప్తమైన పరమాత్మయోగంబుతోఁ గూడినవాఁడవై సంకల్పాదిచిత్తధర్మంబులను దూరంబుగా విడిచి యేరూపముగలవాఁడవగుచున్నావో యారూపుఁడవుగమ్మా.

ఈసంసారమనెడి ఘటీయంత్రమున నీ వింతకును వహించియున్న వాసనయనెడి దృఢతరమైన రజ్జువును బ్రయత్నంబున ఛేదింపుము.

ప్రకరణార్థసంక్షేపము.

అనఁగా సృష్టిక్రమము.

ఓ శ్రీరామచంద్రా! యీయుత్పత్తిప్రకరణంబునఁ బ్రతిపాదింపఁబడిన సృష్ట్యాదులను సంక్షేపముగాఁ జెప్పెద నాకర్ణింపుము. మొట్టమొదట పరమాత్మతత్త్వంబువలన మనంబుపుట్టును. అది కల్పింపఁబడినదగుటచే వాస్తవంబువలన శూన్యంబైనప్పటికి దానివలన శూన్యమైనట్టియు వికల్పజాలముతోఁ గూడినట్టియు స్వకీయమైన యనంతరభేదములతోఁ గూడిన యీజగంబంతయు నాకాశంబుచే నీలత్వంబువలె విస్తరింపఁబడినదగుచు మిక్కిలి సుందరముగా నుల్లసిల్లుచున్నది.

సంకల్పజాలముయొక్క క్షయంబువలన చిత్తంబు లీనంబగుచుండగా సంసారమోహంబును మంచుగళితంబగు సమయంబున శరత్కాలంబు నందాకాశంబువలె నాత్మస్వరూపము స్వచ్ఛంబుగాఁ బ్రకాశించుచున్నది.

ఇదియు సంక్షేపార్థము.

గద్య. ఇది శ్రీమూర్వాన్వయసాగరసమిత్రి వేంకటనారాయణ
శాస్త్రిపుత్త్ర తత్సదృశ శ్రీసుందరరామశాస్త్రిచ్ఛాత్త్ర
సూర్యనారాయణ సోమయాజినామధేయ విర
తంబగు సంసారతరణి వితరణమను వా
ల్మీకియవాసిష్ఠరామాయణవచకా
వ్యంబున ఉత్పత్తిప్రకరణము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము,

స్థితిప్రకరణప్రారంభము.

పూర్వముత్పత్తిప్రకరణంబున నీజగంబు మనోవిలాసమాత్రంబుచే నుత్పన్నంబైనదని యును, యోగంబువలన నామనోవిలాసంబు శాంతించఁగా నాజగంబును శాంతించుచున్నద నియును, చెప్పఁబడియె. ఈస్థితిప్రకరణంబున మనంబువలన నుత్పన్నంబైన జగంబు మనంబునందె యుండుననియు నామనంబు స్వకారణంబగు నాత్మయందె యుండుననియుఁ బ్రతిపాదింపఁబడు చున్నది. ఇందు శుక్రోపాఖ్యానంబును, దామాద్యుపాఖ్యానంబును, భీమాద్యుపాఖ్యానంబును, దాశూరోపాఖ్యానంబు, నుపదేశోపాఖ్యానంబునను పంచోపాఖ్యానంబులుగలవు.

ఇచ్చట మనోమయంబగు దృశ్యంబునకు మనంబుతోఁగూడ నాత్మయందునికి గల్గుటచే దానికాధారంబుగ నాత్మను నిరూపించుటకై యాధేయంబగు దృశ్యంబును జెప్పనుద్దేశించి శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! లోకంబున చిత్రంబొకానొక కర్తచే లత్తుక మొదలయిన కొన్ని రంజకద్రవ్యంబులచే భిత్తిమొదలయిన కఠినవస్తువులయందు రచియింపఁబడుచుండును. ఈ జగచ్చిత్రంబైతే పరమాత్మ నిష్క్రియుండగుటవలనఁ గర్తకానందునచే నకర్తృకంబైనదియు ననఁగా నీజగత్త్రయంబు నొకరిచే రచియింపఁబడినది కాదని తాత్పర్యము. ఆత్మ రెండవ వస్తువులేనిదగుటచే నితరంబులయిన రంజకద్రవ్యంబులు లేనందున నరంగంబైనదియు ననఁగా నీజగచ్చిత్రంబునకితరమయిన రంజకద్రవ్యంబులేవని తాత్పర్యము.

ఆధారంబులనఁగా కఠినమయిన భిత్త్యాదులవంటి యాధారమేమియు లేనందున నజగచ్చిత్రము చిదాకాశమందే యుత్పన్నంబైనదియు, మఱియు చిత్రము తనకన్న నన్యమయిన ద్రష్టగల్గి యుండఁగా నతనిచేఁజూడఁబడుచున్నది. ఈజగచ్చిత్రమయితే ద్రష్టదృశ్యంబులకు [illegible] భేదంబులేనందున నద్రష్టృకంబును అనఁగా నితరమయిన ద్రష్టలేనందున స్వానుభవ స్వరూ[illegible]దని తాత్పర్యము. నిద్రకల్గినప్పుడు స్వప్నము గల్గుట ప్రసిద్ధముగదా జగత్స్వప్నంబట్లుగాకుండ జాగ్రతయందే గల్గుచున్నదిగావున నిది నిద్రలేని స్వప్నమని యెఱుంగుము.

మఱియుఁ జూచెడి దృక్స్వరూపుఁడైనందున సాక్షిరూపమైనట్టియుఁ, బరిపూర్ణమయినట్టియు, భేదరహితమయినట్టియు, నిర్మలమైనట్టి చిదాత్మయందు దర్పణమునందువలె జగంబులు నిరర్థకంబుగాఁ బ్రతిఫలించుచున్నవి. నిరిచ్ఛమను పాతమందు జగంబులు జడంబులగుటచేతను, ఆత్మయు సంగరహితుఁడు దాసీనుఁడు నగుటచేతను, యిచ్ఛలేకయే ప్రతిఫలించుచున్నవని తాత్పర్యము.

మఱియు నో శ్రీరామచంద్రా! యీ విశ్వోత్పన్న కార్యకారణభావము లేనాగా ప్రతిభామాత్రరూపమగుచు బ్రహ్మమందున్నది. ఇది బహురహస్యము నీకొఱకుఁ జెప్పఁబడినది. కావున బ్రహ్మంబేకస్వరూపమైనదనియు, చిదాకాశస్వరూపంబనియు, సర్వాత్మకంబనియు, నఖండితంబనియు, నీప్రకారంబుగాఁ జిత్తచాంచల్య నివృత్తికొఱకుఁ బ్రయత్నంబుచే భావింపుము. ఓ యీ భేదంబు వోఁవఁబడుచుండఁగా నేకత్వభావన యెట్టంటివేని వినుము. గొప్పదైనయొకానొకశిల రేఖోపరేఖలచే వ్యాప్తమైనదగుచు కరితురగ నరాదిరూపంబులచేతను, చిత్రవిచిత్రమైన దేవాలయాదిరూపంబులచేతను దోఁచబడుచున్నందున భేదకల్పనగలిగియున్నప్పటికిని, వాస్తవంబునలన నాశిలయొక్కటిగా నేకమైయున్నట్లు అట్లుగనే బ్రహ్మంబు త్రైలోక్యాకారంబుగా వివర్తించి బహుభేదంబులుగలదిగా స్ఫురించుచున్నప్పటికి నేకమయినదియనే నిశ్చయింపఁదగినది.

మఱియు నీజగత్తు బ్రహ్మమునకన్న నితరమైనరెండవ కారణమునఁగా కార్యారంభకములయిన సమవాయి, అసమవాయి నిమిత్తంబులనే కారణంబులు లేనందున పుట్టనేలేదు. నిశ్చయము అట్లైతె యెట్లు స్ఫురించుచున్నదనిన స్ఫురణరూపమగు బ్రహ్మమయంబైన యీ జగత్తు ప్రతిభామాత్రరూపముగలదయి మరుమరీచికయందునదివలె నధ్యస్తంబయియున్నదని యెఱుంగుము.

శుక్రవృత్తాంతము.

ఓ శ్రీరామచంద్రా! యీవిషయంబు నీపరిదృశ్యమయిన విశ్వము చిత్తయునే వృత్తాంతము వలనఁగల్గినదేనని నీమనిశ్చయింపఁగలవో యట్టిభార్గవ వృత్తాంతముం జెప్పెద నాకర్ణింపుము. పూర్వమందు మందరగిరియందు వివిధపుష్పఫలవృక్షభరితమయినయొకచరియయందు భగవంతుండైన భృగుమహాముని తపమాచరించుచుండెను. అతనిపుత్త్రుండయినట్టియు, పూర్ణచంద్రునివంటి కాంతిగల్గినట్టియు, సూర్యునివంటి తేజస్సుగల్గినట్టియు, బాలుండయిన శుక్రుండామున్నిసన్నిధినుండి యతని సేవించుచుండెను.

త్రిశంకుమహారాజు స్వర్గంబునుండి నిర్గతుండై భూమ్యంతరిక్షంబుల మధ్యయందున్నట్లుగా నాశుక్రుండును బ్రహ్మభావన లేనందున జ్ఞానాజ్ఞానద్వారా వానియొక్క మధ్యనున్నవాఁడైయొకప్పుడు తనతండ్రియగు భృగుమహాముని నిర్వికల్పసమాధియందుండఁగా నతండును రహస్యస్థలమందు సకలశత్రువులను జయించిన మహారాజువలె నిర్విచారచిత్తుండైయుండఁగా నంతట

మందారకుసుమ మాలికలను ధరించినట్టియు, బృందావనిలంబుచేఁ జలించుచున్న ముంగురులు గల్గినట్టియు, బహుసుందరియగు నొక యప్సరసను సభాస్థలంబునఁ జూచెను. అంతమాత్రంబుచే నతని మనంబుల్లాసంబు వలన జలించుచుండఁగా నేత్రంబులుమూసికొని ఆయప్సరసను ధ్యానించుచు నిట్లు మనోరథంబును సాగించఁజేసెను. అనఁగా నిట్లు పైన జెప్పఁబడెడి శుక్రవృత్తాంతము మానసికమ్మెయని తాత్పర్యము.

ఎట్లనిన మానసంబుచే స్వర్గంబునకేగి యాయప్సరసను గనుఁగొని మున్ను నేనంబరంబునఁగాంచిన సుందరీమణియిదియేకదా. నేనిప్పుడీశక్తిలయంబున కరుదెంచితిని. ఈమదనమదమత్తులగు సుందరీమణులీ పురందరుని వనంబును వనలతలువలె సేవింపుచుందురుగదా. ఆస్థానమందీ మహనీయసింహాసనంబున జగత్సృష్టియగుపరమేష్ఠివలెఁగూర్చున్న యీ దేవేంద్రునిఁగాంచి యిప్పుడు నమస్కరించెదనని యాలోచించి మనస్సుచే నమస్కరించఁగా నాశుక్రుండును రెండవభృగుమహామునివలె నాశుక్రుని బ్రత్యుత్థానపూర్వకంబుగాఁబూజించెను.

పిమ్మట నాశుక్రుండు సంతసంబున సర్వసురవర్యులచే నామోదింపఁబడినవాఁడై యనర్గళంబుగా నాస్వర్గంబున సంచరించుచు నందనోద్యానంబున ముందుకాఁజూచిన సుందరీమణిని సుందరీజనబృందమధ్యంబునఁగాంచి సంతసించుచుండఁగా నాసుందరి నాశుక్రుని గాంచి మోహంబుచే పరవశత్వంబు నొందెను. ఇట్లు పరస్పరానురక్తచిత్తులగు నప్సరసశుక్రులిర్వురును స్మరశరపీడితులగుచుని సితశృంగారరసముగలవారలయి పాత్రిశీతకాలమందయిన పద్మినీభాస్కరులశోభనువహించి యుండిరి. అత్తఱి నామునిసత్తముండు తనయందత్యంతానురక్తచిత్తయగునమ్మత్తకాశినిం గాంచి సకలమనోరథసిద్ధియౌచేడియంగూడఁదగిన కాలమునుంగల్పించుటకై రుద్రుండు సంహారంబునువలె గాఢాంధతమస్సును గల్పించఁగా నచ్చటినుండదరులందఱు తమతమమందిరంబులకరిగిరి.

పిమ్మట వర్షాకాలమేఘంబునుమయూరిననె నామౌనిసీమంతినీయామునిసూనుని బొందఁగా నాయిరువురు ననల్పకల్పలతామంజులకుంజంబులయందు విహరింపుచుండిరి. ఇట్లా భార్గవుండా స్వర్గంబున నిచ్చవచ్చినట్లామచ్చకంటితోఁగూడి ముచ్చటమీఱ విచ్చలవిడిగా క్రీడింపుచుండఁగా కృతత్రేతాదిచతుర్యుగంబులు నెనిమిది పర్యాయంబులుదిరిగిన యనంతరంబునఁ బుణ్యక్షయానుసంధానంబునఁగా దివమునంబునఁ బూర్వపుణ్యాముక్షీణించినదన్న స్మరణచే నతివేగంబుగా భూతలంబునకవనితనుభృచ్చైతన్యశూన్యంబైపడిరి. అతనిజీవంబు చంద్రమండలంబునం బ్రవేశించి మంచురూపంబున ధాన్యమందుంబడఁగా వానిసంబంధమయిన యన్నమునుదశార్ణదేశమందున్న యొక బ్రాహ్మణుండుభుజించఁగా నాశుక్రుండు శుక్లరూపముచే నాబ్రాహ్మణపత్ని గర్భంబునఁ బ్రవేశించి వారికి కుమారుఁడైజన్మించి మునిసాంగత్యంబుచేఁదానును మౌనియై మేరుగిరిదరియందున్న పుణ్యారణ్యంబునఁ దపమాచరింపుచునొకమన్వంతరంబు వఱకునుండఁగా నతనికి నాపత్లేదయుఁడు నరాకృతినొకసు తుండుద్భవించఁగా నాసుతునియందయిన మోహాతిశయంబున నతనికి విశేషధనంబును గుణంబులును చిరజీవత్వంబును గల్గఁగాకయని యనిశంబును జింతింపుచు సత్యాశ్రీతుఁడాయెను.

వచనకావ్యము.

ఇట్లు ప్రతాప్రిఘ్నమయిన భోగచింతచే ధర్మచింత మాని చేయఁగా క్షీణాయువుగలయతనిని నాయువును సర్పంబువలె మృత్యువుగ్రసించెను. పిమ్మట నతను భోగైకచింతతోఁగూడిమృతి బొందినసంకల్పన మద్రదేశాధిపతికిన్సుతుఁడైపుట్టి యాదేశాధిపతియయ్యె. అనంతరంబున నిటులనే యుత్తరంబులగుననేక జన్మంబులనొంది గంగాతీరంబుననున్న యొకమునికిత్తనయుఁడయి పుట్టితానును తపశ్శాలియైయుండెను.

ఇట్లా శుక్రునిజీవము మునిరూపనుధరించియుండఁగా భృగుమహామునియొక్క శుక్రము వలనఁ బుట్టిన యాశుక్రశరీరము చిరకాలము వాతాతప వర్షాదులచే జీర్ణించి భూమియందుపడియున్నప్పటికి ఆభృగుమహాముని రాగద్వేషరహితుఁడైనవాఁడునను, మహాతపశ్శాలియైనందునను ఆశ్రమము పుణ్యాశ్రమమైనందునను, అతనిశరీరము మృగపక్ష్యాదులచే భక్షింపఁబడదాయెను.

అప్రకారముగా ననేకదివ్యసంవత్సర సహస్రంబులైన పిమ్మట పరమేశ్వరుఁడైన యాభృగుమహాముని జ్ఞానమయసమాధినొంది బహిర్ముఖుండై తన తనయుఁడైనట్టియు, వినయముచే నుంచఁబడిన ముఖముగల్గినట్టియు, సకలసద్గుణనిధియైనట్టియు, మూర్తీభవించినపుణ్యంబువలెను న్నట్టియు, పిల్లస్వామను తనయుఁడుకుఱ్ఱనుండెడి శుక్రునింజూడఁగ శరీరధారియగు దారిద్ర్యంబువలె నున్నట్టియు, అట్టిఘోరాభాగ్యంబునలేనున్నట్టియు, శల్యావశిష్టమైనట్టియు, ఎండచేనెండినచర్మము గలయొక్క రంధ్రములయందు నివసించియున్నతిత్తిరిపక్షులుగల్గినట్టియు, ఎండినప్రేగులుగల్గినట్టియు, గర్భాగుహయొక్క నీడనుబిశ్రమించుచున్నకప్పలుగల్గినట్టియు, దుఃఖమనెడి గజంబునకుఁగట్టుకొయ్యనట్టియు, అస్థినూతనమయినయతనిశరీరముననఙ్గాదియకాలంబున మృతినొందినవానిగాఁ దలంచి చాలనిగుఱ్తించి దారుణమైన కోపముగలవాఁడై పూర్వోత్తరంబులాలోచించక శపింపఁబూనగా నాకాలంబునఁ గాలుండాకులితమానసుండై బ్రహ్మరూపముఁడైన యా బ్రాహ్మణునికాపంబుమోఘంబగునని తలంచి యచటికిఁవేగంబుగానేగి యతనికోపమునుపశమింపఁజేసెదననిశ్చయించి యాధిభౌతిక శరీరమును దాల్చెను.

షడ్ఋతువులను షణ్ముఖంబులుగను, ద్వాదశమాసములను నేత్రంబులుగను దాల్చిబహుదీర్ఘబాహులుగల సంద్రదంష్ట్రాపాములుగలవాఁడై కవచకుండలంబులను, ఖడ్గపాశంబులను ధరించుకొనియెనుసూర్యప్రకాశభాసమానుండయి భయంకరమయిన బహుకింకరసేనతోఁగూడ బహుకోపియైన యామునిసమీపమునకేతెంచి ప్రళయకాలజలధిగంభీరధ్వనిచే నిట్లనియె.

ఓ బ్రాహ్మణోత్తమా! నీవు మహాతపశ్శాలివి గావున సంతతమాత్రంబుచేత నే పూజ్యుండవుగాని యిట్లుచేయఁజేఁగాము. మమ్ములను నియతిపాలకులనుగా భావింపుము. వదుఁడుపలెనన్ను శపింపఁగోరెదవు. అట్లుశపించుటచే నపరిమితంబగు నీతపంబును వ్యర్థంబుగాఁబోగొట్టుకొనుచున్నావు.

ప్రళయకాలాగ్నిచేతనే దహింపఁబడని నన్ను నీశాపాగ్నిచే నేమిదహింపఁగలవు? నాచేబ్రహ్మాండపంక్తులు గ్రసింపఁబడియె. రుద్రకోట్లు మ్రింగఁబడియె. విష్ణుసమూహంబులు మెసవఁబడియెకదా! ఓ మునీశ్వర! యింక నేమేమిసేయఁజాలమో యాలోచింపుము. నీవు మొదలగువారలు మాకుఁభోజనంబును యేము భోక్తలము. ఇది నియతియేగాని కోరికగాదు సుమా. విశుద్ధమయినజ్ఞానదృష్టిచేఁ జూచినట్లైతే పరమాత్మ నిర్వికారంబగుటచేఁ గర్తృత్వభోక్తృత్వములు సంభవింపనందునఁ గర్తయులేఁడు, భోక్తయునులేఁడు. కళంకుతోఁగూడిన భ్రాంతిదృష్టిచేఁ జూచినట్లైతే కర్త్రాదిభేదంబవిద్యచేఁగల్పింపఁబడెనందున భ్రాంతిమాత్రంబగుటచే నిజ్జగంబున ననేకకర్తలు ననేకభోక్తలునుగలరు.

తరుషండంబులయందుఁ బుష్పంబులువలె నీభువనంబులయందు ప్రాణులును స్వకర్మవశమునసే పుట్టుచుఁగిట్టుచుఁదిరుగుచునుండి బ్రహ్మకల్పాంతమందు మరల బ్రహ్మకుహేతువైన యీశ్వరుని యిచ్ఛచేతనో మరల వచ్చుచుఁబోవుచు నిట్లుండుచున్నారు. కావున నోమహాత్మ నీజ్ఞానదృష్టియెచ్చటనున్నది? నీమహత్త్వంబును ధీరతయు నెచ్చటనున్నవి? ఇట్లు సర్వజనప్రసిద్ధమైనమార్గమున్నప్పటికి నంధునివలె వృథాగా నెందుకు మోహమందెదవు! స్వకర్మపరిపాకవశంబునఁబుట్టినదశను నీమనంబుచే నాలోచింపజాలక సర్వజ్ఞుండవైయ్యు మూర్ఖుఁడువలె వ్యర్థంబుగా నన్నుశపింపఁగోరితివని పల్కి శుక్రునిచిత్తమయసంసారంబును దెల్పుటకై చిత్తమహిమను జెప్పనుద్దేశించి వెండియు కాలుండిట్లనియె.

చిత్తమహిమయనఁగా జీవత్వాదులనొందుట.

ఓ విప్రోత్తమా! చిత్తమేపురుషుండు, చిత్తముచేఁ జేయఁబడినదియే చేయఁబడినది. అట్లైతే పురుషుండేజీవుఁడుగదా. మనస్సునకు జీవత్వమెట్లంటివేని వినుము. మనస్సే జీవించుట యనఁగా ప్రాణములనుధరించుటవలన జీవమని చెప్పఁబడుచున్నది. అమనస్సేనిశ్చయాత్మకమగుటచే బుద్ధియనియు నేననియెడియభిమానముగల్గుటచే నహంకారమనియును జెప్పఁబడుచున్నది. కావున నీవుసమాధినున్న సమయంబున నీపుత్త్రునిమనస్సు శుక్రతనువునువిడిచి స్వర్గమునకేగియచ్చట విశ్వాచియనెడియప్సరసనుగూడి బహుకాలమందానిని సేవించి యనంతరంబున దశార్ణదేశంబున నొకబ్రాహ్మణుఁడును, పిదపకోసలదేశమందు మహారాజును, మహారణ్యంబున మత్స్యఘాతకుండను ధీవరుండును, గంగాతీరంబున హంసయును సూర్యవంశంబునఁ జాంద్రకమహారాజును, సాళ్వదేశంబున సౌరమంత్రోపదేశకుండును, ఒక కల్పపర్యంతంబును శ్రీమంతుండగు విద్యాధరుండును, పిమ్మట క్షీణంతుండగు మునిసుతుండును, సౌవీరదేశంబున మండలేశ్వరుండును, త్రిగర్తదేశంబున శైవోపదేశకుండును, కిరాతదేశంబున వెదురుపొదయును, జాంగలదేశంబున నారికేళియు, తాళవనంబున సర్పంబును, తమాలవనంబున వనకుక్కుటంబును, ఇట్లు

నీవుకుండు వాసనావశంబున విచిత్రంబులును, విషమంబులునైన యితరయోనులయందునుద్భవించి యిప్పుడు గంగాతీరంబున వాసుదేవుండను నామంబునబొక విప్రకుమారుండై పుట్టి జటావల్కలములను దాల్చి సకలేంద్రియభ్రమలను జయించి యెనిమిదివందల సంవత్సరంబులనుండి స్థిరంబుగా తపస్సును జేయుచున్నాఁడు. కావున స్వప్నసదృశంబైన మహాభ్రమను జాడఁగొరదవేని జ్ఞాననేత్రంబును వికసింపంజేసి చూడుమని సమ్యగ్దృష్టినొసఁగినట్టియు, జగదీశ్వరుండునగు కాలుండు సత్కారానాభృగుమహాముని జ్ఞానదృష్టిచే గంగాతీరంబునకేగి ప్రతిభానవశంబున బుద్ధిదర్పణంబునఁ బ్రతిబింబించిన తనతనయుని వృత్తాంతంబంతయుఁజూచి ముహూర్తమాత్రమున మరల మందరగిరిచరియ యందుఁగాలాకారుఁడైన కాలునియెదుటనున్న తనతనువును బ్రవేశించి విస్మయంబంది నిర్వికారదృష్టిచే వీతరాగుఁడై వీతరాగుఁడైన కాలునిగురించి యిట్లనియె.

ఓ భగవంతా! భూతభవ్యేశ! మేము బాలులము ప్రౌఢులము గాము, మీవంటివారలబుద్ధియే స్వచ్ఛముగ త్రికాలజ్ఞానము గలది, అనియిట్లు భృగుమహామునిపలుకఁగా జగదీశ్వరుండైన కాలుండు మందహాసమును జేయుచు సూర్యుండు చంద్రునివలె తనకరంబుచే నామునివరుని కరంబును బట్టుకొని మందరగిరికందరంబునుండియు మందగతిని గంగాతీరంబునకు క్షణమాత్రంబునఁ జని యచ్చట తపమును జేయుచున్నట్టియు, శాంతేంద్రియుండై చలింపని మనస్సామ్యము గలవాఁడై సమాధియందున్న భృగుపుత్త్రునిఁ గాంచి యితఁడు సమాధినుండి బహిర్ముఖుఁడగుఁగాక యని కాలుండు తలంపఁగా నతఁడు సమాధినుండి లేచి యెదుటనున్న కాలభృగువులఁ గాంచి వారలపాదపద్మంబులకు నమస్కరించి పిమ్మట కదంబలతలచే రచియింపఁబడిన యాస్తరణమునుండి లేచి వారలఁగుఱించి ప్రత్యుత్థానాభివాదనంబులు చేసెను. తరువాత నా కాలభృగువులును గంగాతీరమందున్న మునియు పరస్పరమును జేయఁబడిన కుశలప్రశ్నాది సమాచారంబులుగలవారై యొక శిలయందుఁ గూర్చుండిరి. పిమ్మట నాగంగాతీరవాసియైన తపస్విశాంతమయిన యొకవాక్యమును బల్కెను.

ఓ మహాత్ములారా! మీదర్శనమువలన నేనిప్పుడు మహానందంబునొందితిని. శాస్త్రాధ్యయనంబుచేతను, తపస్సుచేతను, సకలార్థజ్ఞానంబుచేతను, విద్యచేతను, క్షీణించినట్టి యే నామనోమోహంబు గలదో యామోహమిప్పుడు మీదర్శనంబువలన నశించెను. మహాత్ములయిన యీమీదృష్టులెట్లానందింపఁజేయుచున్నవో నిర్మలమయిన అమృతవర్షంబులయిన నంతస్సునందట్లానందింపఁజేయఁజాలవు.

ఓ మహాత్ములార! సూర్యచంద్రులంబరంబునువలె మీపాదంబులచే నీప్రదేశంబును బవిత్రము నుజేయుచున్నారు. మీరలెవరని యడుగఁగా జన్మాంతరంబునఁదనతనయుఁడైన యతనిం గాంచి నీవు ప్రాజ్ఞుండవుగాని యప్రాజ్ఞుఁడవుగావు. కావున నీజన్మాంతరంబును జ్ఞాపకముచేసికొమ్మని భృగుమహాముని బోధింపఁగా నతఁడు ధ్యానంబుచే నిమీలితాక్షుండై క్షణమాత్రంబున దనవృత్తాంతంబంతయుఁ దెలిసికొని సంతుష్టాంతరంగుండగుచు నాశ్చర్యంబుచే మందహాసమును జేయుచు నూహాచే మందరంబువలెనంద శక్యముగాని వాక్యమును బల్కెను.

ఏయే వలన విస్తారమయిన యీ జగచ్చక్రము ప్రవర్తించుచున్నదో యట్టి కోశాత్మకంబైన యీ కానాక దృష్టిచిత్తమందు విజృంభించినది. ఏమిచిత్రము? ఇప్పుడు తెలిసికొనఁదగినదంతయు నుదెలియఁబడినది. చూడఁదగిన యద్భుతమంతయుఁ జూడఁబడినది. చిరకాలము భ్రాంతుఁడనఁగా నలసటకొందిన నేనిప్పుడు చిన్మాత్రమునకన్న నన్యమేమియును లేదని తెలిసిసందునఁగిప్పుడు విశ్రాంతినొందితి. కావున నో తండ్రీ? ముందుమందరగిరికందరంబునయున్న నాపూర్వశరీరమును దైవగతివిలాసంబునఁ జూడ వేడుకనొందుచున్నాను. కావున నచ్చటికేగుదము లెమ్ము రమ్ము. ఎందుకును నాకిష్టము లేదు. అని యా బ్రాహ్మణుఁడు పల్కెనని వసిష్ఠమహాముని పల్కి మరల నిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! తత్వజ్ఞులయిన యా మహాత్ములు జగత్సంబంధమయిన గతుల నిట్లు విచారించుచు గంగాతీరంబునుండి క్షణమాత్రంబున మందరగిరికందరంబును బొందిరి. పిమ్మట నా భృగుపుత్త్రుఁడు తనపూర్వపుతనువును జూచి యో తండ్రీ! పూర్వము సుఖకరములయిన భోగంబుల వలననే తనువునీచే మిక్కిలి లాలనమును జేయఁబడినదో యా తనువిప్పుడు యెండిపోయి విశ్రమించుటకు సందేహకరమయిపోయిన సకల శోభలుగలదై గతించిన కల్పనలు కల్పనపడియున్నది. ఆశ యేనిమిత్తంబుగాఁగల సకలదుఃఖమోహంబుల ద్రెంచి మంచుకుశరత్కాలమయిన నిర్మనస్కత్వము వినాగా జంతువులకు శ్రేయస్సు మఱిలేదు. అనఁగా నాకాశమునఁగల్గెడి సకలసుఖములను భోగోత్పత్తిమనోరాహిత్యమే శ్రేయస్కరమయినది గాని యంతకన్న మఱియేదియు శ్రేయస్కరము గాదని తాత్పర్యము.

కావున నెవ్వరట్టి మనోరాహిత్యము బొందుచున్నారో వారలేయుజ్జగంబున సుఖకరంబులయిన భోగంబులయొక్క సీమాంతము నొందినవారును, మహామతులును, శాంతమతులును, గావున నిఖిలసుఃఖదశలను విడనాడి యేపరితాపమును బొందకుండ వనమందున్న యీ నా తనువును దైవవశంబున మనస్సుతో వినాగానున్న దానిగా నఁగా నమస్కత్వమును బొందిన దానిగా నిప్పుడు చూచితినని నిర్మల మనస్కుఁడయి పల్కుచున్న భృగుపుత్త్రుని వాక్యమును కాలుఁడాక్షేపించి యో సాధువర్య! మహారాజు తనపురంబును వలె నీవీ తనువును ప్రవేశించుము. నీవీ తనువునుండి యసురేంద్రులకు గురుత్వమును జేయుచుండవలెయును. మీకు యుగక్షయము గాఁగానే మిక్కిలి మాని వాసమునకరిగెదమని పల్కి వారలు వదలుఁబాలక విలపించుచుండఁగా కాలుఁడంతర్థానమందెను.

పిమ్మట శుక్రుండు గంగాతటద్విజత్వంబును విడిచి దైవనియతివశంబున స్వకీయమైన తనువును ప్రవేశించెను. పిమ్మట భృగుమహాముని తన తనయుని తనువు సజీవమగుచుండగానే మంత్రయుక్తమైన తనకమండలజలంబుచేనాప్యాయనమొనరించి పుణ్యాహవాచన శాంతిక పౌష్టికంబులు స్పష్టంగా నంతట శరీరమందున్న నాడులన్నియు బాగ్గంబులయి ప్రకాశింపఁగా శుక్రుండు ప్రాణవాయువులకు వహించిలేచి తండ్రిపాదాంబుజంబులకు నమస్కరించెను. పిమ్మట పావనుఁడగు నాభృ

శుభార్గవులావనమ్మునని స్సంకల్పచిత్తులయి నిస్తరంగసముద్రంబువలె సుఖంబుగానుండిరి. ఓ శ్రీరామచంద్రా! యీశుక్రోపాఖ్యానము నీకుఁ జెప్పఁబడినది. నీమనంబున దీనిభావించుచు యథేచ్ఛగానుండుము; దీనినెవ్వరుపఠింతురో యెవ్వరువిందురో వారుకాలునియనుగ్రహంబువలన మృత్యుభయములేకుండ చిరకాలసుఖముగానుందురు.

గద్య. ఇది దూర్వాసాన్వయ సారసమిత్ర వేంకటనారాయణ శాస్త్రిపుత్ర.
తత్సద్పుత్ర శ్రీసుందరరామశాస్త్రి చ్ఛాత్ర సూర్యనారాయణ సోమయాజి
నామధేయ విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ
ప్రాసిద్ధిరామాయణ వచనకావ్యంబున స్థితిప్రకరణంబున
శుక్రోపాఖ్యానంబను పదునాల్గవసర్గ
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము,

దామాద్యుపాఖ్యానము.

మున్ను భార్గవోపాఖ్యానంబున సంసారంబు మనోమయంబని చెప్పఁబడియె. ఈ దామాద్యుపాఖ్యానంబున నీచిత్తమయ సంసారంబును వివేకంబుచేఁ జిత్తము శాంతించెనేని శాంతించునని యు, వివేకము పుట్టకున్న నీసంసారంబు వృద్ధిఁబొందుననియును జెప్పనుద్యోగించి యు... చిత్త ప్రసాదంబునకు సామగ్రిని జూపుచు శ్రీవసిష్ఠుండిట్లనియె.

చిత్తప్రసాదసామగ్రి

ఓ శ్రీరామచంద్రా! ఎల్లప్పుడు నాత్మవిచారపరుఁడైనట్టియు, రాగాదిమలినవృత్తులు లేని మనస్సు గల్గినట్టియు, ఎప్పుడు నిస్సంకల్పుఁడైనట్టియు, ఒకప్పుడు ప్రపంచదృష్టి గల్గినను ... దగిన దృశ్యంబును విడుచునట్టియు, గ్రహింపఁదగిన బ్రహ్మంబును గ్రహించునట్టియు, ... యాత్మ నెల్లప్పుడును చూచునట్టియు, చూడఁబడెడి దృశ్యంబును బాధనట్టియు, తెలియ... పరతత్త్వమును దెలిసికొనుటయం దెల్లప్పుడు జాగరూకుఁడై జీవించుచున్నట్టియు, ... ముగలుట వలన మిక్కిలి సమ్మోహమయమయిన సంసారమార్గమందు నున్ననివలె ... నట్టియు, రసహీనంబులనంబడు స్వల్పసుఖంబులకాస్పదంబులగు నైహికసుఖంబులయం... రసయుక్తంబులనఁబడు బహుళసుఖంబులకాస్పదంబులగు పరలోకవిషయ సుఖంబులయం... గల్గెడి సంసారవాసనయు వెడివల వైరాగ్యమనెడి మూషకము చేఁ బత్తులవల మూషకము చేతను వలె ఛేదింపఁబడఁగా నహంకారరూపమైన హృదయగ్రంథి వైరాగ్యవేగముచే శిథిలమగుచుండఁగా నిండగు బీజము వలనఁగలుగు దకమువలె విజ్ఞానమనఁగాఁ బహిరంతస్సుఖావ వేశంబున స్వరూపము నిర్మలమగుచున్నది.

వచనకావ్యము.

మఱియు రాగరహితమైనదును విషయసంగము లేనట్టియు, అందువలననే సుఖదుఃఖాది ద్వంద్వభేదము లేనట్టియు, అందువలననే నిరాలంబమైనదనఁగా నేపట్టు లేనిదగుచు మనస్సు పంజరంబువలనఁ బక్షివలె నజ్ఞానబంధంబువలన విడువఁబడి స్వేచ్ఛగా విశ్రమించుచున్నది. ఏచిత్తమునకు నైక సందేహంబులు లేకయుండుటను సంకల్పములయొక్క విలాసము లేకయుండుటను పరిపూర్ణమైన యాచిత్తము పూర్ణచంద్రునివలెఁ బ్రకాశించుచున్నది. విచారముచే నపరోక్షంబుగా ననుభవింపఁబడిన పరమాత్మతత్త్వము గల్గినట్టియు, అందువలననే పరిపూర్ణస్వభావము గలవానికి బ్రహ్మవిష్ణురుద్రాదులు సృష్ట్యాదివ్యాపారములచే వీరు నిరంతరము నెందుకు పరితపించుచున్నారని విచారింపఁదగిన వారలగుచున్నారు. నేనెవ్వండనెడి స్వాత్మతత్త్వవిషయంబగు విచారంబును, ఇది యెట్లు కలిగెనని జగద్విషయంబగు విచారంబును, ఎంతవఱకు నంతఃకరణ యందుదయించదో అంతవఱకు నీసంసారాడంబరము గాఢతమస్సుతో సమంబుగా నుండును.

విచారస్వరూపము.

ఓ శ్రీరామచంద్రా! యెందువలన నీసంసారాడంబరము శాంతించుచున్నదో అట్టివిచారస్వరూపం బెఱింగించెద నాకర్ణింపుము. ఎవఁడు తన్ను నితరపురుషుని భేదంబుగాఁ జూడక యుండ చూడఁబడెడి సకలజగంబును చైతన్యమాత్రమే గాని యన్యంబు గాదని భేదరహితమై సద్జ్ఞానదృష్టిచే నెవఁడు చూచుచున్నాఁడో అట్టివిచారపరుఁడు పరతత్త్వమును బరోక్షంబుగాఁ జూచుచున్నాఁడు. సర్వాంతర్యామియైన పురుషుఁడనంతమైన సకలశక్తులుగలవాఁడనియు ననంతుఁడనఁగా నపరిచ్ఛిన్నస్వరూపుఁడనియు నట్లగుటచే పరిపూర్ణుఁడగుటవలనఁ దనకన్న నితరవస్తువులే నందున నద్వితీయుఁడనియు, చిన్మాత్రస్వరూపుఁడనియు నంతస్సునందెవఁడు చూచుచున్నాఁడో వాఁడే తత్త్వంబు నెఱింగినవాఁడు మఱియు నహంత్వచేవ్యాప్తమైనవస్తువనఁగా నేనన్నవస్తువు లేదనియు, తనకన్న నన్యమైన దృశ్యము లేదనియు, నిర్వికారమైన బ్రహ్మమొక్కటియే యున్నదనియు నిట్లాత్మానాత్మలయొక్క మధ్యమైనట్టియు, చూచెడి ద్రష్టృత్వోపాధితోటియుఁ జూడఁబడెడి దృశ్యత్వోపాధితోటియును రహితమైన కేవలచిన్మాత్రము నెవరెఱుంగుదురో వారలే తత్త్వము నెఱింగినవారు. దిక్కులయందున్న వస్తువులు ప్రయత్నము లేకుండ నకాత్తుగాఁ జక్షుస్సును బొందదవనఁగాఁ జూడఁబడుచుండఁగా వానియందు మనస్సు రాగరహితమై యెట్లు ప్రసరించుచున్నదో యాతీరిగానే బ్రహ్మవేత్తయైన ధీరుఁడు బుద్ధిపూర్వకము చేయఁదగిన కార్యములయందు రాగము లేకుండనే ప్రవర్తించుచున్నది. చోరుఁడు నిరంతరము సేవింపఁబడుచున్నప్పటికి వీఁడు చోరుఁడని తెలిసికొన్నవానిని బాధింపకుండ మిత్రభావంబుచే నుపకారమే యెట్లుగాఁ జేయుచున్నాఁడో అట్లుగానే తెలిసి యనుభవింపఁబడిన భోగము సంతుష్టిగాఁ జేయుచున్నదిగాని దుఃఖముకొఱకుఁ గాదు. మార్గమునఁ బోయెడివారలచేఁ దలంచుకొనకుండ నకాత్తుప్రాప్తమైనట్టియు, దేవోత్సవాదులచేఁ గల్పింపఁబడిన గ్రామయాత్ర యెట్లుగా నాసక్తిలేకుండఁ జూడఁబడుచున్నదో అట్లుగానే జ్ఞానిచే భోగసంపదయు నిరసనముగానే చూడఁబడుచున్నది. ఏప్రతిబంధకము

లేనందునను స్వేచ్ఛగా సంచరించుచున్నందునను. విస్తారమైన రాజ్యభోగంబులచేతనైన తృప్తిఁబొందని మహారాజు శత్రువులచే నాక్రమింపఁబడి బంధింపఁబడినవాఁడై భోగంబుల ననుభవించుటకవకాశము లేనందున నన్నపానాదులయ్యవి మాత్రంబుచేతనే యెట్లు సంతుష్టుఁడగుచున్నాఁడో అట్లుగానె యెట్టిభోగంబులచేతనైనను తృప్తిఁబొందని మనస్సు ప్రత్యాహారాది యోగాంగంబులచే బాధింపఁబడినదై విస్తారభోగంబుల ననుభవింప శక్యము గానందున నేమాత్రపు స్వల్పభోగము సంభవించినను అంతమాత్రముచేతనే మిక్కిలి సంతోషించుచున్నది.

మనోజయోపాయము.

ఓ శ్రీరామచంద్రా! అట్టి మనస్సును జయించునట్టి యుపాయంబెఱింగించెద నాకర్ణింపుము. దంతంబులచే దంతంబులను, చూర్ణము చేసియైనను హస్తంబులచే హస్తంబులను పీడించియైనను అంగంబులచే నంగంబుల నాక్రమించియైనను, ధైర్యంబుచే జిత్తంబును జయింపవలయును. అనఁగా హఠయోగంబుచే వాయుజయద్వారా ముందుగా చిత్తమును జయింపవలయునని తాత్పర్యము. సంసారసాగరమును దరించుటకు చిత్తజయంబునకన్న నుత్తమగతి మఱిలేదు. చిత్తంబుచే జయింపఁబడరో యిట్టి భూమండలమందును వారలే సుభగులనియు, సాధుచేతనులనియును, పురుషులనియును, పురుషప్రస్తావమందు ముందుగా గణింపఁదగిన వారలనియుఁ జెప్పఁబడుచున్నారు. మఱియు హృదయబిలంబున కుండలాకారంబుగాఁ జుట్టుకొనియున్నట్టియు, విస్తారమైన విషయంబులనెడి విషము గల్గినట్టియు, నేవనియొక్క మనస్సనెడి సర్పంబు ప్రశాంతినొందుచున్నదో యేవిధమైన సంతాపము లేక పూర్ణచంద్రునివలె సంతోషయుక్తమగుచున్నదో అట్టి మహాత్మునికి నేనుగూడ నమస్కరించెదనని పల్కి మరలఁ బల్కుచున్నాఁడు. ఓ శ్రీరామచంద్రా మనోరథంబులే సామ్రాజ్యభోగంబులుగాఁ గల్గినట్టియు, దుష్కృత్యంబులే మదగజంబులుగాఁ గల్గినట్టియు మనోరథంబులే బాణంబులుగాఁ గల యింద్రియంబులనెడి శత్రువులు మర్దనీయులుగదా. అట్లైనను చిత్తదర్పణంబునందు యింద్రియశత్రువులను నిగ్రహించినట్లాయెనా వానికి భోగవాసనలు హేమంతఋతువునందు పద్మినులవలె నణఁగిపోవుచున్నవి. ఎంతవఱకు నద్వితీయమైన పరమాత్మతత్త్వమందు దృఢాభ్యాసంబువలన మనస్సు జయింపఁబడకుండునో అంతవఱకు నిశీథమందు బేతాళంబులవలె హృదయమునందు వాసనలు నృత్యము సేయుచున్నవి. కావున మనస్సు వశీకృతంబైనట్లాయెనా బహువిధంబులుగా నుపచరించుచున్నది. ఎట్లనిన వశమైన మనస్సు భృత్యాదులచే జేయఁదగిన హితకార్యంబుల నాచరించుటచే భృత్యుఁడును, ప్రేరేపించకుండ హితకార్యంబులను తానుగా నాచరించుటచే మంత్రియును, జ్ఞానేంద్రియకర్మేంద్రియంబుల నాక్రమించి తత్కాలోచితకార్యంబుల యందు నియోగించుటచే సామంతుఁడును. విద్యాప్రధానంబుచే గురువును మిక్కిలి లాలించుటచే ప్రియురాలై సలలనయును, ఎల్లప్పుడును పాలించుటచే బాంధవుండగు తండ్రియు, నుత్తమమైన విశ్వాసంబుచే హితుఁడుగా నున్నది మఱియు విచారసిద్ధమైన శాస్త్రీయజ్ఞానంబుచే చక్కగ నాలోచించె

బడినట్టియు, స్వానుభవంబుచే సునిశ్చయంబును బొందింపఁబడినమనస్సునకే తంద్రికవపానికిఁ బ్రవే
శింపనైయును తనరూపమునువిడిచినదైనను అనఁగా మనస్సునకు సంకల్పమే రూపముగావున నట్టిసంక
ల్పాదులనువిడుచుట్టయే స్వరూపమునువిడుచుట్టయని తాత్పర్యము.

అట్టిసంకల్పరాహిత్యమునొందియుత్కృష్టమైన కైవల్యసిద్ధినొసంగుచున్నాఁడు. కావునని
శ్చైవ్యంబుప్రవర్తించుచున్నాఁడో చెప్పుమా! అనఁగా నిస్సంకల్పమైన మనస్సే స్వరూపముకావున
నట్టిసంకల్పరాహిత్యంబుచే నామనస్సు పరమాత్మయందులయమును బొంది తనతోఁగూడినజీవచైత
న్యము నాత్మతోనైక్యమును బొందించుచున్నదని తాత్పర్యము,

మఱియు నుత్తమమైన జ్ఞానప్రకాశముగల్గినట్టియు, సంమువలననే సంశయవిపర్యయంబులు
లేకయుండఁ జలింపఁజేయశక్యముగానట్టియు, సందువలననే నిష్కళంకమైనట్టియు, శుభ్రత్వగల్గిన
ట్టియు, సాధుమైనబోధను బొందింపఁబడినట్టియు, ఉత్కృష్టమైన శమాదిగుణములుగల మనస్సు
నెడి మణిహృదయమందున్నదై ప్రకాశించుచున్నది. విస్తారమైనవాసనలనే పంకముచేఁగళంకము
గల యీమనస్సును మణిని విచారంబువలన గల్గిన విజ్ఞానరూపమైన వివేకంబనెడి జలంబుచేఁగడిగి
చేసి కైవల్యసిద్ధికొఱకు తత్త్వము నాలోకింపుమా. ఉత్కృష్టమైన వివేకమునుబొంది స్వబుద్ధిచే
సత్యస్వరూపు నెఱింగి యింద్రియంబులనెడి శత్రువులను జయించి సంసారసముద్రమును దరించు
మా. ఇది చేసినచేది పరిచ్ఛిన్నాకారవిషయమైన వ్యర్థమైన నిశ్చయంబేదిగలదో దానిని స్వబుద్ధి
చేభ్రాంతిగా నిశ్చిచి పెట్టితదితరమైనట్టియు, సహాంతచే నపరిచ్ఛిన్నమైన యేచైతన్యంబుగలదో దాని
నవలంబించి అనఁగా నేనాత్మస్వరూపుఁడనుగానని నిశ్చయించి యమనస్కుఁడవై యథేచ్ఛము
గా వ్యవహరించుమా. అట్లు వ్యాపారమును జేసినను బద్ధుండవుగా నేరవు.

క థా రం భ ము.

ఓ శ్రీరామచంద్రా! దామ, వ్యాళ, కటులనెడిముగ్గురు రాక్షసులయొక్కయు వివేకహీ
నమైన వ్యవహారము నీకుఁగలుగకపోవుగాక, భీమభాసదృఢులనెడి రాక్షసులయొక్కయు స్థితిచే
నీకువిశోకత్వముగల్గుగాక యని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓభగవం
తా పాపహారకా! దామవ్యాళకటన్యాయమనియు, భీమభాసదృఢస్థితియనియు, నీచేఁబల్కఁబడిన
వాక్యముయొక్కభావమేమో యానతియ్యుమనివేఁడఁగా వసిష్ఠమహాముని యిట్లనియె. దామ
వ్యాళకటున్యాయంబును భీమభాసదృఢస్థితిని కొఱకుఁ జెప్పెదనాకర్ణింపుము.

పూర్వము నీకీటుబనిచ్చయించినవో యట్లాచరింపుము. సకలమైనవారలకు నత్యాశ్చర్యకరం
బును మనోహరంబునునగు పాతాళకుహరంబున మహామాయలనెడి మణులకు మహాసముద్రుండై
న శంబరాసురుండను నాకరాక్షసుండుగలఁడు, ఆది దేవులనఁగా రాక్షసులకు దేవుండైనట్టియు
కఠినంబును ఉద్దామరంబనఁగా భయంకరంబునగు నాకారముగల యాశంబరాసురునకు నింద్రా
దిదేవతులను జయింపఁదగిన మాయాబలముగలశస్త్రగమైన రాక్షససైన్యముగలదు. ఆదిదేశాంతర
గతమై నిద్రించుచుండఁగా దేవతలాచ్ఛిద్రమును గనుఁగొని యాసైన్యమును సంహరించిరి.

పిమ్మట నా శంబరాసురుండు సేనాసంరక్షణముకొఱకు ముండకబ్రువాదులనెడి మంత్రి సామంతులగు రాక్షసులను నిర్మించి సేనానాయకులను చేయఁగా దేవతలా సేనానాయకులనట్లుగా నే సంహరించిరి, అనంతరంబున నా శంబరుండతికోపంబుతో నిర్గమించి స్వర్గంబునకేగఁగా నాయమరులు వాని మాయలకు భయపడి యంతర్ధానమంది మేరుగిరిదరినున్న వనకుంజంబులందు దాఁగియుండఁగా నా రాక్షసుండు మొఱ్ఱలిడుచున్న క్షుద్రదేవతలు గల్గినట్టియు, కన్నీళ్ళచే వ్యాప్తమైన ముఖములు గల స్త్రీలు గల్గినట్టియు, ప్రయాణకాలంబున క్షీణించిన లోకంబువలెనున్న స్వర్గంబును జూచి బాహుబలదర్పితుండై యంతటఁ దిరిగి లోకపాలకుల పురంబులు దహించి తీరని కోపముతో తన పట్టణంబునకు మరల వచ్చెను. ఇట్లు దేవాసురుల వైరము దృఢతరముగా వృద్ధిఁ బొందుచుండఁగా దేవతలు స్వర్గమును విడిచి దిక్కులయందు దాగిరి.

పిమ్మట శంబరుండే యే సేనాధిపతులను గల్పించుచున్నాఁడో దేవతలా యా సేనాధిపతుల నతిప్రయత్నంబుచేఁ దెగటార్చుచుండఁగా నా రాక్షసుండు మిక్కిలి కోపముతోఁ గూడినవాఁడై తెక్కలచేఁ జలించుచున్న పర్వతములవలె మిక్కుటమైన దామవ్యాళకటులనెడి మువ్వురు రక్కసులను సృజించెను. వారలు మాయావశంబునఁ బరమాత్మసన్నిధినుండి బయలుదేరినందున లోకవాసనయు దేహాభిమానంబును లేనివారలై శత్రువులపైకేగుటయు భ్రమమువైకి శత్రువుల రాకయు రణమందు జయాపజయంబులును, మరణజీవితంబులును, పలాయనంబు నీ మొదలయిన మర్మంబుల నెఱుంగఁజాలక యెదుటనున్న శత్రువులం బట్టి కొట్టుటయే కార్యంబని యెంచి యుద్ధపరాయణులై యుండఁగా శంబరుండు చూచి సంతసించి వీరలమధియం దిష్టానిష్టరూపములయిన వాసనలు లేనందున యుద్ధమందు దేవతలచేఁ గొట్టఁబడినప్పటికి పారిపోకుండనుండి వారలను జయింపఁజాలుదురని యుప్పొంగి భయంకరమైనట్టియు, బలసూదనబలంబులం బరిమార్పఁదగిన బలముగల దామాదులను సేనలతోఁ గూడ దేవతాబలంబులపైకిఁ బంపఁగా వారలు తెక్కలుగల పర్వతములవలె భయంకరమైన ధ్వనులతో గిరికందరకాననంబులయందు దేవసేనల వెదుకుచు బయలుదేరఁగాఁ దిరుగుచున్న మేరుమందరాదిగిరీంద్రంబులవలె దేవతలు మేరుగిరికందరవనకుంజంబులను విడిచి బయలుదేరిరి,

పిమ్మట సురాసురలకు లయకాలమువలె భయంకరములయిన యుద్ధము జరుగఁగా దేవతలా దామాదులచేఁ బీడింపఁబడినవారలై ఛేదింపఁబడిన సకలావయవంబులు నాయుధంబులుగలవారై రక్తప్రవాహంబులతోఁ గూడ నదీప్రవాహంబులు పల్లమునకు ప్రవహించినట్లుగా నతివేగంబున పారిపోయిరి. ఆ దామాదులు వారిని వెదకుచు నింధనంబుల నగ్నులవలె వెంటఁదగులుచుండఁగా నా దేవతలు కనఁబడకుండ నచ్చటచ్చటఁ దాఁగియున్న సమయంబున నా దామాదులు వారలఁ గనుఁగొనఁజాలక మరలివచ్చి తమకు ప్రభువైన శంబరాసురునకు నమస్కరించి వానిసన్నిధినున్న సమయంబున దేవతలు కొంతసేపు విచారించి జయోపాయంబు కానక విరించి సన్నిధికరిగి యతని నతిభక్తిచే ధ్యానించుచుండఁగా నాబ్రహ్మదేవుఁ డిష్టనిర్ముఖంబులుగల యా దేవతలకు ప్రత్యక్షమాయెను.

పిమ్మట నాదేవతలాబ్రహ్మకొఱకు సాష్టాంగదండప్రణామంబులు గావించి శంబరాసురుని వృత్తాంతంబంతయు విన్నవింపఁగా నాబ్రహ్మయు క్షణమాత్రమాలోచించి యోసురలారా! యింకవేయిసంవత్సరములయినపిమ్మట యుద్ధమునందా దామాదులను మీరుజయింపఁగలరు. కావున నంతవఱకు నోర్చుకొనుఁడని వారి నోదార్చి మఱియు నిట్లు పల్కెను. ఓసురలారా! మీరలిప్పుడా దామాదులతో యుద్ధముసేయుచు వారలధాటికోర్వలేనట్లుగా పారిపోవుచు మరలయుద్ధముసేయుచు పారిపోవుచు నిట్లనేకమారులు పరాజితులయినట్లు కపటయుద్ధముచెయ్యఁగా నాదామాదులకు మాటిమాటికి యుద్ధమందు జయముగల్గుటవలన దత్క్షణమందునవే వారలహృదయమందహంకార చమత్కారము ప్రతిబింబింపఁగలదు. దానివలన నాదామాదులు మిక్కిలి వ్యామోహాకరమైన వాసనలనుకొంది వలలోఁజిక్కిన పక్షులవలె మీచేజయింపఁబడగలరు. మఱియు నాస్థయేమాత్రముగల్గినది యనంతమైనదుఃఖంబులకాలయమగుచున్నది. అట్టి యాస్థలేనవారే సకలసౌఖ్యములు గల్గుచున్నవి. మఱియు వాసనయనెడి తంతువుచే లోకముకట్టఁబడి ప్రవర్తించుచున్నది. కావున వాసనావృద్ధిచే దుఃఖంబుకొఱకును వాసనాక్షయమే సుఖముకొఱకునగుచున్నది, మఱియుధీరుండైనను, మిక్కిలి ప్రాజ్ఞుండైనను, సత్కులజాతుండైనను, ఎట్టిమహాత్ముఁడైనను, సింహముసంకెళ్లచేఁగట్టఁబడినట్లుగా వాసనచేఁగట్టఁబడుచున్నాఁడని భగవంతుండైన బ్రహ్మదేవుఁడానతిచ్చి యచ్చటనే యంతర్ధానమందెను. దేవతలు నావాక్యంబులువిని తత్క్షణమేచని ప్రళయకాలమేఘధ్వనివంటి దుందుభిధ్వనిని జేయఁగా నాధ్వనినివిని పాతాళమునుండి బయలుదేరి రాక్షసులువచ్చిరి, అసురాసురులకప్పుడు ఘోరమైన యుద్ధముకాలక్షేపార్థమే జరుగుచుండఁగా నప్పుడు దేవతలంతలోపల నాయితులగుచునప్పుడు మరల యుద్ధమునుజేయుచు నానావుపాయంబులచేతను కాలహరణముజేయుచు నారక్కసులకు మిక్కిలి వ్యామోహముగలుగజేయఁగా వారలకహంకారము హెచ్చెను నేను దామాండనని నేను వ్యాళుండనని నేను కటుండననియు నిట్టియాస్థనుబొంది బుద్ధిహీనులై కృపణత్వముబొంది యీనాదేహము స్థిరముగానుండుఁగాక సౌఖ్యంబులకును మిక్కిలి ధనంబుగలుగుఁగాకయని తలంచఁగా ధైర్యముచెడియుద్ధముచేసితిమటులైన మృత్యువొందెదమేమోయనెడి భయంబుచే యుద్ధముజేయలేనివారలై క్షీణబలులై సమిధలు క్షీణించఁగా నగ్నిహవిస్సును దహింపఁజాలనట్లు తమయొనర్చుచుండి యుద్ధమునుజేయుచున్న వానింగూడజయించుటకు శక్యులైరి. ఓశ్రీరామచంద్రా! యికననెప్పునేల మరణభీతిచే మతిచెదిరి పాఱిపోవుటయేగతియని తలంచి యాదామాదులు నశించిరిగావున నీకొఱకిదిలోధాకృతమై చెప్పఁబడినది. అరక్కసులయొక్క బుద్ధిహీనమైన వ్యవహారశీలముచే నైనను నీకుగలుగక పోవుగాక. అవివేకమువలనఁజిత్తమునందమైన భవదుఃఖంబులకొఱకిట్టియాపదను లీలచే గ్రహించుచున్నది, అనివసిష్ఠమహామునిపలుకఁగా శ్రీరామభద్రుండిట్లనియె, ఓమహాత్మా! దామవ్యాళకటుల పరమాత్మసన్నిధినుండి యెట్టులుపుట్టిరో యానతీయ్యమని వేఁడఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె,

దామాద్యుత్పత్తి.

ఓ శ్రీరామచంద్రా! యీదామాదులుమాయచే సంకల్పింపఁబడినవారగుటవలన నెట్లు ప్రతిభామాత్రశరీరులో యట్లంగా స్ఫురణమాత్రస్వరూపులనిభావ్యము, తానునమునట్లుగానే ప్రతిభా

మాత్రరూపులకే కాని చిదాకాశంబునకన్న పైగా నెవరును నేవియును లేదని యెఱుంగుము స్త్రీయనికియు, నాయనికియు, నీదామాదులయనికియుఁ గల్లయేగాని నిజముగాము. పరమాత్మవలనఁ బ్రతిభాసమయంబగు నొకానొకజీవశక్తి శంబరిధ్యానంబునఁ జలింపజేయఁబడినదై దామాదిరూపముచే ననేకవిధంబులుగా నుల్లాసంబునొందెను. కావున స్త్రీపురుషాదులతోఁ గూడిన భేదప్రపంచమంతయు నసత్యమయినది, బోధస్వరూపంబు నఖండంబును, సర్వగతంబును, సర్వంబును, శాంతంబును నస్తమయోదయరహితంబునునగు చిదాకాశమొక్కటియే సత్యమయినది అట్టి సన్మాత్రము యొక్క శక్తి యొక్క యుల్లాసమాత్రము యీజగంబని యెఱుంగుము, మఱియు నీసర్వంబు నెట్లుగా ననుభవింపఁబడుచున్నదో అట్లనుభవానుసారంబుగా నన్నియు నన్నిటియందును గలవు ఏదైన ననుభవింపఁబడనట్లాయెనా అదేదియు నెప్పటికైన నెంతమాత్రమయినను లేదని యెఱుంగుము శాంతంబును సద్రూపంబునునగు వస్తువొక్కటియే ప్రకాశమానమై వ్యాప్తంబై జగద్రూపంబుగా వెలుఁగుచున్నది. కావున శంకను భేదంబును విడిచి సుఖంబుగా నుండుము.

గద్య. ఇది దూర్వాసాన్వయ పారసమిత్ర వేంకటనారాయణ శాస్త్రిపుత్ర
తత్సదృశ శ్రీసుందరరామశాస్త్రి చ్ఛాత్ర సూర్యనారాయణ సోమయాజి
నామధేయ విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ
వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున స్థితిప్రకరణంబున
దామాఖ్యోపాఖ్యానంబను పదిహేనవసర్గ
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచనకావ్యము.

భీమాద్యుపాఖ్యానము.

మున్ను కామాద్యుపాఖ్యానంబునం దవివేకసంభవంబులగు మహాదుఃఖములు నాత్మాభిమానము వలన సంసారంబు వృద్ధినొందునని చెప్పఁబడియె. ఇప్పుడు భీమాద్యుపాఖ్యానంబున దేహగేహాహంకారమమతలు లేకుండుటయే పురుషార్థసాధనంబని చెప్పనుద్యోగించి యుండుమందు హితమును దెల్ప వలెనని శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! ఆత్మయనఁగా తాననుట. ఈ భువనంబులన్నియుఁ బులు గాకుండ నాత్మలోనుండుటం జేసి తాను సర్వాత్మకుండై యుండఁగా దాను దరిద్రుండనన్న దీనభావంబుచే సంతతంబు ధనాదులును, పుత్త్రపౌత్రాదులును, తనకుఁ గల్గఁగాక యున్న యిట్టి సంకల్పంబులు మనంబునం గల్గుటచే సర్వోత్తమంబైన సత్స్వరూపంబగు బ్రహ్మంబు పొందఁబడదు. అనఁగా తానుగాననుసంధానము చేయఁగా బడదని భావము. ఉదారచిత్తుఁడైనయెవ్వండు మహాలోకంబులను తృణంబుగా దలంచుచున్నాఁడో వానిని సకలాపదలు ఎండినతృణంబు వ్యాఘ్రంబులు వలె విడిచిపెట్టుచున్నవి.

మఱియు నాస్వరూపంబున సత్యస్వరూపమైన బ్రహ్మభావనయెల్లప్పుడు స్ఫురించుచున్నవారే బ్రహ్మగర్భుఁడైన యంతసనాపురుషుని లోకపాలకులు బ్రహ్మేంద్రాదులు వలె పాలించుచున్నారు. సులక్షణములయందు దేవనికే సంతోషము గలుగుచున్నదో వేదాంతశాస్త్రము నందనురాగము నశించెఁ గలుగుచున్నదో, సత్యమైన బ్రహ్మంబునందే పనికి వ్యసనమునఁగా నిరంతరాసక్తి గలుగుచున్నవారే నారేఖరుషులు. తక్కినవారు హారహారమాత్రపురుషులగుటచేఁ బశువులనఁబడుచున్నారు. సర్వోత్తమైన యీపదవ్యాస్తవము క్రమముతప్పవదవఁగూడదు. రాహువమృతపానమును జేసినప్పటికిని నామృతపానము నక్రమముగాఁ జేసినందున మృతుఁడాయెను. సద్గుణంబులచేఁ గీర్తిఁ గొందినవానికి వశ్యులు నారాధకులు వశ్యులగుచున్నారు. భయంకరమైన మహాపదలును క్షీణించుచున్నవి. స్వల్పమైన ప్పటికి నక్షయంబగుచున్నది.

మఱియు నుత్కృష్టమైన పౌరుషయత్నంబును మిక్కిలి ప్రయత్నంబును నవలంబించి యోగ్యమైన వ్యాపారము గలవాఁడై త్వరపడకుండ శాస్త్రక్రమంబుగా సంచరించుచున్న పురుషుఁ డేవఁడు సిద్ధిని బొందఁడు? కావున యథాశాస్త్రముగా సంచరించుచున్నవాఁడు సిద్ధులవిషయమై త్వరపడఁగూడదు. ఏమనిన చిరకాలము పరిపక్వమైన సిద్ధి బాగుగఁ బోషింపఁబడిన ఫలముగ లెడగుచు నుత్కృష్టమైనదగుచున్నది. భయ, శోక, యాస, గర్వంబులును కౌటిల్యంబును, లేకుండ యథాశాస్త్రంబుగా వ్యవహరింపవలయునుగాని చెడిపోఁగూడదు. అర్థసంపదయనర్థము కొఱకే యగుచున్నది. భోగసంపద భవరోగము నొసంగుచున్నది. సకలసంపదలు నాపద నొందుచున్నవి. కావున నన్నిటియందును ననాదరముగా నుండుటయే జయప్రదమగుచున్నది. అఖిలసుఖప్రదంబులగు సంసారసౌఖ్యలేశంబులయందాశ లేకుండ సదాచారంబుచే మనోహరమైన చరిత్రము గలవాఁడై యేకాంతస్థలమందు ధ్యానాసక్తుఁడై యున్న వానికిఁ గీర్తియు, నాయువును, గుణంబులును, సంపదలును, వసంతకాలంబున, పుష్పలతలు వలె సత్ఫలంబుల కొఱకే వికసించుచున్నవి.

సంసారసాగరంబును దరించుటకొఱకు సజ్జనసేవ దక్క తక్కిన తపంబులును, శాస్త్రంబులును, తీర్థయాత్రలును, నుపయోగింపవు. కామ క్రోధ లోభ మోహాదులు ప్రతిదినము నెవనికి క్షీణించుచున్నవో శాస్త్రక్రమముగా స్వకీయకర్మంబుల నెవఁడు సల్పుచుండునో అతఁడే సజ్జనుండు. అహంశబ్దార్థము నిజముగాఁ దెలిసికొనఁబడకపోయినట్టయెనా చిదాకాశమందు కళంకము వలెనుండును. అట్టి అహంశబ్దార్థమే యదార్థముగాఁ దెలిసికొనఁబడినట్లైన జీవబ్రహ్మంబులొక్కటిగావునఁ జిదాకాశమే యగుచున్నది. అనఁగా నేననునది యహంశబ్దార్థము దేహబుద్ధ్యాదులని తెలిసికొని దేహమే నేనని బుద్ధ్యాదులే నేనని భావించినవాఁడు బ్రహ్మమందుఁ గళంకంబువలెనుండును.

అట్టి యహంశబ్దార్థము ప్రత్యగాత్మస్వరూపమైన పరబ్రహ్మముగాఁ దెలిసికొని అట్టి పరబ్రహ్మమే నేననియు దేహాదులు నేనుగాననియు భావించినవాఁడు బ్రహ్మంబున నైక్యంబు నొందుచున్నాఁడని తాత్పర్యము.

ఓ శ్రీరామచంద్రా! యోగ్యవంతులకు చిజ్జ్యోత్స్న యనఁగా జ్ఞానమనెడి వెన్నెల యహంకారమనెడి మేఘముచేఁ గప్పఁబడుచున్నదో నదివఱకు కైవల్యమనెడి కలువలు గలభూమిక వికసించదు. అనఁగా నేజ్ఞానముచే సకలవ్యవహారములను జేయుచున్నారో యాజ్ఞానము దేహాదులు నేననెడి యహంకారముతోఁ గూడినంతవఱకు కైవల్యమనఁగా బ్రహ్మైక్యము సిద్ధించదనియు, నిట్టి భేదవ్యవహారము లేకుండ కేవల పరబ్రహ్మంబుతోఁ గూడినటులైనఁ గైవల్యము సిద్ధించుచున్నదని తాత్పర్యము.

మఱియు వక్ష్యమాణమైన జన్మంబులనెడి వృక్షంబులకహంకారమే యంకురమనియు నదినాదియనైన మమత్వాదిభావంబులా వృక్షములయొక్క దుఃఖరూప ఫలంబులుగల శాఖలనియు, వసిష్ఠ మహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియెను.

ఓ మహాత్మా! యహంకారమెట్టి యాకారము గలది? ఆకారము గలదియైనను, ఆకారము లేనిదియైనను, అహంకారమెట్లుగా విడువఁబడుచున్నది. అది విడువఁబడిన పిమ్మట నేమియగుచున్నదో యానతీయుఁడని వసిష్ఠ మహామునిని శ్రీరామభద్రుండు వేఁడఁగా నాముని యిట్లనియె.

త్రివిధాహంకార స్వరూపము.

ఓ శ్రీరామచంద్రా! త్రిజగంబులయందు నహంకారము త్రివిధంబులుగా నున్నది. అందు రెండహంకారములు శ్రేష్ఠమైనవి. మూఁడవ యహంకారము విడువఁదగినది. మొదటి యహంకారమెట్టిదనఁగాఁ బరిదృశ్యమానమైన యీ విశ్వమంతయు నేననియు నచ్యుతుండైన పరమాత్మ నేననియు నాకన్న నన్యమైన దేదియును లేదనియు నిట్లు భావింపఁదగిన తెలివి యేది గలదో అదియే మిక్కిలి శ్రేష్ఠమైన ప్రథమాహంకారమనఁబడుచున్నది. ఇది మోక్షము కొఱకే యగుచున్నదిగా నిబంధమునకుఁ గాదు. ఇది జీవన్ముక్తునియందే యుండును గాని యితరజీవులయందుండదు.

ఇఁక రెండవ యహంకారమును జెప్పెద నాకర్ణింపుము. పరిదృశ్యమానమైన యీ సర్వమునకన్నను వ్యతిరిక్తమైనట్టియు, శిరోరుహాగ్రముయొక్క నూఱవ భాగమువలె సూక్ష్మాతిసూక్ష్మతరమైన పరమాత్మ స్వరూపుఁడ నేనని భావింపఁదగిన తెలివి యేదిగలదో అది రెండవ యహంకారమనంబడుచున్నది. ఇదియు మోక్షము కొఱకే యగుచున్నది. కావున జీవన్ముక్తునియందే యుండును. ఇంక తృతీయాహంకారమును వినుము. పాణిపాదాదులుగల శరీరము మాత్రమే నేనని భావింపదగిన తెలివియేదిగలదో అది మూఁడవ యహంకారమనఁబడుచున్నది. ఇది లౌకికమైనదియు, తుచ్ఛమైనదియునై సంసారమనెడి మహావృక్షంబునకు మూలమైనదిగాన దీనిని విడువవలయును. దీనితోఁ గూడిన వాఁడు జ్ఞానశూన్యమైన దశను బొంది యధోలోకంబునుండి యధోలోకమునే పొందుచున్నాఁడు. ఇది స్వభావముచే విడువఁబడకుండినట్టాయెనా యట్టిజంతువు తక్కిన రెండహంకారంబులను జెంది ముక్తదశను బొందుచున్నాఁడు.

కావున మొదటి రెండహంకారంబుల నంగీకరించి దుఃఖప్రదంబగుటచే విడువందగిన మూఁడవ యహంకారమును బురుషుఁ డెంతెంత విడుచుచున్నాఁడో యంతంత యుత్కృష్టదశను బొందుచున్నాఁడు. మొదటి రెండహంకారంబులను భావించుచున్నవాఁ డుత్కృష్టంబును బొందుచున్నాఁడు. కాని వీనిని గూడ విడిచి సర్వాహంకార వర్జితుండై యెవ్వఁ డుండునో యా మహాత్ముఁ డత్యున్నత పదంబు నొందఁగలఁడు. అనఁగాఁ దాను పరాత్ముఁడ నన్న భావము దృఢమైన పిమ్మట మరలనట్టి భావన యక్కఱలేదని భావము.

ఈ చెప్పఁబడిన దురహంకార వర్జితంబైన యేశరీర స్థితి గలదో యదియే యోగసాధనంబగుటవలన శ్రేయస్కరంబైనదియు, మహాపుణ్యసంపత్తికి హేతువైనదియు, పరమపదంబునిదియే గాని యింతకన్న నన్యమైనది మఱిలేదనియు పల్కి వెండియు శ్రీవసిష్ఠుం డిట్లనియె.
